RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా విజన్
Epaper.Telanganapatrika.in

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
నిజం మా విజన్
18వ వసంతంలోకి

EDITOR :BOORLA VENKATESHAM KARIMNAGAR VOLUME:18 ISSUE:80 SUNDAY ,AUGUST 30,2026 PAGES:12 COST: 2 /-

ఎడిటర్ : బూర్ల వెంకటేశం కరీంనగర్ సంపుటి :18 సంచిక :80 సోమవారం, ఆగష్టు 30, 2026, పేజీలు -12 వెల :2/-

CIRCULATED BY : ADILABAD, ASIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULAMBA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOOBNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRCILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## స్మార్ట్‌ఫోన్ యుగంలో పిల్లల భవిష్యత్తు ప్రమాదంలో ఉందా?



### WHO సంచలన హెచ్చరిక

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** ఈ ముప్పును గుర్తించిన కొన్ని దేశాలు ఇప్పటికే సోషల్ మీడియాపై కఠినమైన ఆంక్షలు విధిస్తున్నాయి. ఆస్ట్రేలియా 16 ఏళ్ల లోపు పిల్లలు సోషల్ మీడియా అకౌంట్లు తెరవకుండా ప్రపంచంలోనే మొదటిసారిగా నిషేధం విధించింది. ఫ్రాన్స్15 ఏళ్ల లోపు పిల్లలకు సోషల్ మీడియాను దూరండిజిటల్ ప్రపంచం పిల్లల ఎదుగుదలను మార్చేస్తోంది. సోషల్ మీడియా, ఆన్‌లైన్ గేమింగ్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్.. ఇలా అన్నీ కలిసి మిగతా2లో

## వరదల్లో కొట్టుకొచ్చిన బ్యాంక్ లాకర్





### ఓపెన్ చేసి చూడగా.. లోపల..!

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** నేపాల్ లో ఘోర విపత్తు వేళ బాధితులను ఆదుకునేందుకు ప్రభుత్వం విరాళాలు సేకరిస్తున్న సమయంలో ఓ విచిత్ర ఘటన చోటుచేసుకుంది. వరదల్లో ఓ బ్యాంకు లాకర్ కొట్టుకొచ్చింది. లాకర్ ను గుర్తించిన కొందరు స్థానికులు ఇళ్లకు తీసుకెళ్లి పగలగొట్టారు. ఆ తర్వాత ఏమైందంటే..?నేపాల్‌లో ఆకస్మిక వరదలు సృష్టించిన 2లో

## ఓటర్ల తొలగింపుపై సీఈసీకి సీఎం రేవంత్ రెడ్డి లేఖ

- గడువు 4 వారాలు పొడిగించాలని విజ్ఞప్తి
- తెలంగాణలో 92.86 లక్షల ఓట్లు పోయాయన్న రేవంత్ రెడ్డి
- అర్హులైన వారు ఓటు కోల్పోకుండా సమగ్ర పరిశీలన జరపాలని విన్నపం
- ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు భద్రతను కల్పించాలన్న సీఎం

**తెలంగాణ పత్రిక:** తెలంగాణలో చేపట్టిన ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ ప్రక్రియపై కేంద్ర ఎన్నికల కమిషనర్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లేఖ రాశారు. ఈ సవరణ ప్రక్రియలో భాగంగా ఏకంగా 92.86 మిగతా2లో






## గోల్ఫ్ టూరిజం హబ్‌గా తెలంగాణ

- జవహర్‌నగర్‌లో 130 ఎకరాల్లో గోల్ఫ్ కోర్సు
- సోమశిలలో మరో ప్రపంచస్థాయి కోర్సు
- పీపీపీ విధానంలో అభివృద్ధి
- పర్యాటక ప్రచారానికి కపిల్‌దేవ్ సేవలు వినియోగించుకుంటాం
- పర్యాటకశాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు

**తెలంగాణ పత్రిక హైదరాబాద్:** తెలంగాణను ప్రపంచస్థాయి గోల్ఫ్ టూరిజం కేంద్రంగా తీర్చిదిద్దేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపడుతోందని పర్యాటక, సాంస్కృతిక, పురావస్తు శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు తెలిపారు. 2లో..



## సీజనల్ వ్యాధులను తేలికగా తీసుకోవద్దు

**హైదరాబాద్, ఆగస్టు 29:** సీజనల్ వ్యాధులపై మంత్రి దామోదర్ రాజనర్సింహ ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. శనివారం రాష్ట్ర సచివాలయంలో జరిగిన ఈ సమావేశంలో రాష్ట్రంలో సీజన్ వ్యాధుల పరిస్థితిపై ఆరోగ్య శాఖ అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. 2లో..



## ప్రోటోకాల్ తెలియకుండా ఆఫీసర్ ఎట్లయినవ్'

### అధికారులకు దానం నాగేందర్ స్ట్రాంగ్ వార్నింగ్..!

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ అధికారుల తీరుపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. తనకు సరైన ప్రోటోకాల్ ఇవ్వలేదని ఫైర్ అయ్యారు. తాను కార్యక్రమానికి ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ అధికారుల తీరుపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం ఆగ్రహం వ్యక్తం చేశారు. 12లో..

## అవి మామూలు చాక్లెట్లు కావు గంజాయి మత్తు గోళీలు




### షామీర్‌పేట్‌లో పాన్ షాప్ కేటుగాడి అరెస్ట్

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** గంజాయి వ్యాపారంపై పోలీసులు ఎంత ఉక్కుపాదం మోపుతున్నా, కేటుగాళ్లు వినూత్న దారుల్లో విక్రయాలు సాగిస్తూనే ఉన్నారు. భాగ్యనగరంలో రంగురంగుల ప్యాకేజింగ్‌తో ఆకర్షిస్తూ గంజాయి చాక్లెట్లు విక్రయిస్తున్న వ్యవహారాన్ని చూసి అధికారులు సైతం విస్తుపోయారు. మేడ్చల్ జిల్లా, షామీర్‌పేట్ పోలీస్ స్టేషన్ పరిధిలోని తూంకుంట చంద్రారెడ్డి కాలనీలో సాగుతున్న ఈ అక్రమ 12లో..

## అక్టోబర్ చివరికి రీసర్వే పూర్తి చేయాలి

భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలి
అధికారులకు మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ఆదేశం



2



## హైదరాబాద్ అర్ధరాత్రి నుంచి తెల్లవారుజాము వరకు కూడా ఆర్టీసీ బస్సులు..

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** హైదరాబాద్‌లోని ఆర్టీసీ ప్రయాణికులకు శుభవార్త. ఇక నుంచి రాత్రిపూట కూడా బస్సు సర్వీసులు అందుబాటులో ఉండనున్నాయి. రూట్, టైమింగ్స్ వివరాల ను టీజీఎస్‌ఆర్టీసీ ప్రకటించింది. నైట్ షిఫ్టులకు వెళ్లేవారికి ఊరట కలిగింది. సెప్టెంబర్ 1వ తేదీ నుంచి ఈ బస్సులను ప్రారంభించనున్నట్లు ఆర్టీసీ ప్రకటించింది. హైదరాబాద్ ప్రజలకు టీజీఎస్ ఆర్టీసీ శుభవార్త అందించింది. సెప్టెంబర్ 1వ తేదీ నుంచి ఆర్ధరాత్రి కూడా బస్సులను తిప్పను ంద. అర్ధరాత్రి నుంచి తెల్లవారుజాము వరకు కూడా ఆర్టీసీ బస్సులను తిప్పాలని నిర్ణయం తీసు కుంది. వివిధ రద్దీ రూట్లలో వీటిని అందుబా టులోకి తీసుకురానుంది. నైట్ షిఫ్టుల్లో 12లో..

## మళ్లీ పెరిగిన CNG ధరలు



**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** ఢిల్లీ-ఎన్‌సీఆర్ వాహనదారులకు మరోసారి షాక్ తగిలింది. ఇంద్రప్రస్థ గ్యాస్ లిమిటెడ్ సీఎన్‌జీ ధరలను కిలోకు 3.89 పెంచింది. శనివారం ఉదయం 6 గంటల నుంచి కొత్త ధరలు అమల్లోకి వచ్చాయి. అంతర్జాతీయ మార్కెట్‌లో ఎల్‌ఎన్‌జీ ధరలు పెరగడం, 2లో..

## బంగాళాఖాతంలో మరో అల్పపీడనం..

- మరో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందన్న వాతావరణ శాఖ
- సెప్టెంబర్ 2 వరకు వర్షాల తీవ్రత కొనసాగే అవకాశం ఉందని వెల్లడి
- లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరిక



**తెలంగాణ పత్రిక:** బంగాళాఖాతంలో మరో అల్పపీడనం ఏర్పడే అవకాశము ందని, దీని ప్రభావంతో తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాల్లో రాబోయే కొద్దిరోజుల్లో వర్షాలు మళ్లీ 12లో..




## కొండా సురేఖ మాజీ ఓఎస్డీ సుమంత్‌ను రేవంత్ రెడ్డే కాపాడుతున్నారు

హరికృష్ణపై కొండా సురేఖ మాజీ ఓఎస్డీ సుమంత్ రాడ్లతో దాడి చేశారన్న ప్రవీణ్ కుమార్

సుమంత్ పై జీరో ఎఫ్ఐఆర్ నమోదు చేయడం వెనుక రేవంత్ హస్తం ఉందని ఆరోపణ

## ఏరులై పారిన మద్యం..!



### నాలుగు నెలల్లో రికార్డు స్థాయి అమ్మకాలు.. నిమిషానికి లీటర్లు తాగారంటే..!

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** తెలంగాణలో మద్యం అమ్మకాలు కొత్త రికార్డులు సృష్టిస్తున్నాయి. కేవలం నాలుగు నెలల్లో (ఏప్రిల్-జులై) 28.4 కోట్ల లీటర్ల మద్యం, 91.5 కోట్ల బాటిళ్లు విక్రయమయ్యాయి. దీని ద్వారా రాష్ట్ర ఖజానాకు 14,668 కోట్ల ఆదాయం సమకూరింది. నిమిషానికి సుమారు 1,600 లీటర్ల మద్యం తాగినట్లు గణాంకాలు తెలుపుతున్నాయి. బీర్ల వాటా గణనీయంగా ఉండగా, సామాజిక ప్రభావంపై చర్చ నడుస్తోంది. హైదరాబాద్: 12లో..

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా నిజం



# ఓటర్ల తొలగింపుపై సీఈసీకి సీఎం రేవంత్ రెడ్డి లేఖ

ఈ సవరణ ప్రక్రియలో భాగంగా ఏకంగా 92.86 లక్షల ఓట్ల తొలగింపుకు సంబంధించిన నోటీసులు, పరిశీల నలు వెలువడటంపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేశా రు. అర్హులైన పౌరులెవరూ ఓటు హక్కు కోల్పోకు ండా చూసే ందుకు సమగ్ర పరిశీలన అత్యవసరమని కేంద్ర ఎన్నికల సంఘం దృష్టికి తీసుకెళ్లారు. ప్రస్తుతం నిర్ణయించిన గడు వులోగా నోటీసులకు స్పందించడం, అభ్యంతరాలు నమో దు చేయడం, అవసరమైన ఆధార పత్రాలను సమర్పిం చడం సాధారణ పౌరులకు సవాలుగా మారిందని సీఎం పేర్కొన్నారు. ముఖ్యంగా ఉపాధి కోసం తాత్కాలికంగా ఇతర ప్రాంతాలకు వెళ్లిన వలస కూలీలు, రోజువారీ కూలీలు తమ ఓటు హక్కును నిరూపించుకు నేందుకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారని వివరిం చారు. ఈ నేపథ్యంలో ఓటర్ల నుంచి క్లెయిమ్‌లు, అభ్యంత రాలు స్వీకరించే సమయాన్ని మరో నాలుగు వారాల పాటు పొడిగించాలని లేఖలో స్పష్టంగా కోరారు. దీంతో పాటు, అత్యధికంగా ఓటర్ల సంఖ్య ఉన్న హైదరాబాద్, మేడ్చల్-మల్కాజ్‌గిరి, రంగారెడ్డి జిల్లాల్లో పరిశీలన ప్రక్రియ వేగంగా, పారదర్శకంగా సాగేందుకు అదనపు ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్లను తక్షణమే నియమించా లని సూచిం చారు. గ్రామసభలు, పురపాలక వార్డుల్లో ఓటర్ల జాబితా ను బిగ్గరగా చదివి వినిపించాలని, పట్టణ ప్రాంతాల్లో హెల్ప్‌డెస్క్‌లు ఏర్పాటు చేసి ఎస్ఐఆర్ ప్రక్రియను వికేంద్రీకరించడం ద్వారా ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు భద్రత కల్పించాలని విజ్ఞప్తి చేశారు.

# గోల్ఫ్ టూరిజం హబ్‌గా తెలంగాణ

ధర్మఘంట ఆగస్టు29 హైదరాబాద్: తెలంగాణను ప్రపంచస్థాయి గోల్ఫ్ టూరిజం కేంద్రంగా తీర్చిదిద్దం దుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపడుతో ందని పర్యాటక, సాంస్కృతిక, పురావస్తు శాఖ మంత్రి జూప ల్లి కృష్ణారావు తెలిపారు. ఇందులో భాగంగా షామీ ర్‌పేట సమీపంలోని జవహర్‌నగర్‌లో 130 ఎకరాల్లో గోల్ఫ్ కోర్సు ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. ప్రప ంచవ్యాప్తంగా గోల్ఫ్ క్రీడాకారులను ఆకర్షించేలా అంత ర్జాతీయ ప్రమాణాలతో మౌలిక వసతులు అభివృద్ధి చేస్తామన్నారు.

**సోమశిలలో మరో ప్రపంచస్థాయి కోర్సు**

కృష్ణానది తీరంలో, నల్లమల అడవులు, అమ్రాబాద్ టైగర్ రిజర్వ్ పర్యాటక క్లస్టర్ సోమశిలలో మరో ప్రపంచస్థాయి గోల్ఫ్ కోర్సు ఏర్పాటు చేయనున్నట్లు మంత్రి తెలిపారు. సోమశిలను ప్రత్యేక గోల్ఫ్ టూరి జం గమ్యస్థానంగా అభివృద్ధి చేయడంతో తెలంగా ణను గోల్ఫ్ టూరిజం హబ్‌గా మరింత బలోపేతం చేయవచ్చన్నారు. గోల్ఫ్ టూరిజం మౌలిక వసతుల అభివృద్ధిలో పబ్లిక్-ప్రైవేట్ పార్ట్‌నర్‌షిప్ (పీపీపీ) విధానాన్ని అనుసరించనున్నట్లు తెలిపారు. తెలంగాణ గోల్కొండ మాస్టర్స్ 12వ ఎడిషన్ సందర్భంగా శనివారం గోల్కొండలోని హైదరాబాద్ గోల్ఫ్ క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మంత్రి మాట్లాడారు. డీపీ వరల్డ్ ప్రొఫెషనల్ గోల్ఫ్ టూర్ ఆఫ్ ఇండియా (డీపీ వరల్డ్ పీజీటీఐ), హైదరాబాద్ గోల్ఫ్ అసోసియేషన్ సంయుక్తంగా నిర్వహిస్తున్న ఈ టోర్నీకి ఈవెంట్ పార్ట్‌నర్‌గా తెలంగాణ టూరిజం వ్యవహరిస్తోంది. తెలంగాణ గోల్కొండ మాస్టర్స్ కేవల ం క్రీడా పోటీ మాత్రమే కాదని.. అంతర్జాతీయ గోల్ఫ్‌ను తెలంగాణ పర్యాటక, వారసత్వ సంపదతో అను సంధానించే వేదిక అని జూపల్లి అన్నారు. గోల్కొండ కోట సమీపంలోని గోల్ఫ్ కోర్సులో ఈ టోర్నీ నిర్వహించడం రాష్ట్ర చరిత్ర, వారసత్వాన్ని ప్రపంచా నికి పరిచయం చేసే అవకాశం దక్కిందన్నారు. హైదరాబాద్ నగరానికే తెలంగాణ పర్యాటకం పరిమి తం కాదని.. రాష్ట్రంలోని సరస్సులు, అడవులు, గోదా వరి, కృష్ణా నదులు, రాజభవనాలు, కోటలు పర్యాట కులను ఆకర్షిస్తున్నాయని చెప్పారు.

**కపిల్‌దేవ్ సేవలు వినియోగించుకుంటాం**

తెలంగాణలో పర్యాటకం, క్రీడల ప్రచారం కోసం కపిల్‌దేవ్ సేవలను వినియోగించుకోవాలని ప్రభు త్వం భావిస్తోందని జూపల్లి తెలిపారు. ఆయన అనుభ వం, అంతర్జాతీయ గుర్తింపును రాష్ట్ర పర్యాటక, క్రీడా రంగాల ప్రచారానికి ఉపయోగించుకుంటామని చె ప్పారు. టోర్నీ నిర్వహణకు సహకరిస్తున్న డీపీ వరల్డ్ పీజీటీఐ, హైదరాబాద్ గోల్ఫ్ అసోసియేషన్, ఇతర భాగస్వాములకు కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణను ప్రపంచస్థాయి గోల్ఫ్ టూరిజం గమ్యస్థానంగా అభివృ ద్ధి చేసేందుకు ప్రపంచస్థాయి సౌకర్యాల కల్పన కొనసాగిస్తామని చెప్పారు.

**తెలంగాణ టూరిజం సహకారం అభినందనీయం**

డీపీ వరల్డ్ పీజీటీఐ అధ్యక్షుడు కపిల్‌దేవ్ తెలంగాణ టూరిజం అందిస్తున్న సహకారాన్ని అభినందించారు. ఈ టోర్నీ ద్వారా తెలంగాణ, హైదరాబాద్‌ను ప్రముఖ గోల్ఫ్ టూరిజం గమ్యస్థానాలుగా ప్రచారం చేయవచ్చన్నారు. హైదరాబాద్ గోల్ఫ్ అసోసియేషన్ అందిస్తున్న వేదికకు కృతజ్ఞతలు తెలిపారు.

**ప్రపంచానికి హైదరాబాద్ గోల్ఫ్ క్లబ్ పరిచయం**

హైదరాబాద్ గోల్ఫ్ అసోసియేషన్ కెప్టెన్ జస్విందర్ సింగ్ బిర్గి మాట్లాడుతూ.. 12వ తెలంగాణ గోల్కొండ మాస్టర్స్‌కు ఆతిథ్యమివ్వడం ఆనందంగా ఉందన్నారు. ప్రముఖ గోల్ఫర్ల ఆటను హెచ్‌జీఏ సభ్యులు వీక్షించే అవకాశం లభిస్తుందని తెలిపారు. లైవ్ టెలికాస్ట్ ద్వారా హైదరాబాద్ గోల్ఫ్ క్లబ్ ప్రపంచ ప్రేక్షకులకు పరిచయం అవుతుందన్నారు.

**132 మంది గోల్ఫర్లు.. రూ.కోటి ప్రైజ్‌మనీ**

సెప్టెంబరు 1 నుంచి 4 వరకు జరిగే టోర్నీలో 132 మంది గోల్ఫ్ క్రీడాకారులు పాల్గొననున్నారు. రూ.కోటి ప్రైజ్‌మనీ కోసం పోటీపడనున్నారు. భారత్‌తో పాటు విదేశాలకు చెందిన ప్రముఖ గోల్ఫర్లు పాల్గొంటున్నారు. టోర్నీకి అధికారిక ప్రపంచ గోల్ఫ్ ర్యాంకింగ్ పాయింట్లు లభించనున్నాయి. కార్యక్రమంలో డీపీ వరల్డ్ పీజీటీఐ సీఈఓ అమన్‌దీప్ జోల్, చెక్ రిపబ్లిక్‌కు చెందిన అంతర్జాతీయ గోల్ఫర్ స్టెపాన్ డానెక్ తదితరులు పాల్గొన్నారు.

# అక్టోబర్ చివరికి రీసర్వే పూర్తి చేయాలి

డిసెంబర్‌లో రెండో విడత రీసర్వే చేపట్టేందుకు ఇప్పటి నుంచే సిద్ధం కావాలని సూచించారు. శనివారం సూర్యాపేట సమీకృత జిల్లా అధికారుల కార్యాలయ భవన సముదా యంలోని సమావేశ మందిరంలో ఉమ్మడి నల్గొండ జిల్లా రెవెన్యూ, రిజిస్ట్రేషన్, సర్వే, గృహ నిర్మాణ శాఖలపై నిర్వహిం చిన సమీక్ష సమావేశంలో మంత్రి మాట్లాడారు. దశాబ్దాలుగా గ్రామీణ ప్రజలు ఎదుర్కొంటున్న భూ సమస్యలకు పరిష్కారం చూపేందుకు ప్రభుత్వం భూ భారతి చట్టాన్ని ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తోందన్నారు. అధికారులు చిత్తశుద్ధితో పనిచేసి ప్రజలకు మేలు జరిగేలా చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలని సూచించారు. మొదటి విడతలో రీసర్వే చేపట్టిన 70 గ్రామాల్లో సర్వేను పారదర్శకంగా నిర్వహించి గ్రామ సరిహద్దులను ఖచ్చితంగా నిర్ధారించాలని మంత్రి ఆదేశించారు. ప్రతి గ్రామాన్ని ఒక యూనిట్‌గా తీసుకుని నిర్ణయించిన గడువు కంటే ముందుగానే సర్వే పూర్తి చేయాలని సూచించారు. కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు క్షేత్రస్థాయిలో సర్వేను ప్రత్యక్షంగా పర్యవేక్షించాలని, సమస్య లు తలెత్తితే వెంటనే పరిష్కరించాలని చెప్పారు. సర్వే నిర్వహిం చిన రోజే భూ రికార్డులను ఆన్‌లైన్‌లో అప్‌డేట్ చేయాలని ఆదేశించారు. రీసర్వే పూర్తయితే రెవెన్యూ రికార్డుల సమగ్ర ప్రక్షాళన జరిగి 90 శాతానికి పైగా భూ సమస్యలు పరిష్కార మయ్యే అవకాశం ఉందని మంత్రి పేర్కొన్నారు. ప్రజలు తమ భూ సమస్యల పరిష్కారం కోసం పదేపదే కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి లేకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. రెవెన్యూ, అటవీ భూములకు సంబంధించిన సమస్యలను చట్టానికి లోబడి శాశ్వతంగా పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలని తెలిపారు. రీసర్వేకు అవసరమైన చోట పక్క మండలాల నుంచి సర్వేయర్లను సర్దుబాటు చేసుకోవాలని సూచించారు. విధులకు హాజరుకాని లైసెన్స్‌డ్ సర్వేయర్లపై అవసరమైన చర్యలు తీసుకుని, లైసెన్స్ రద్దు చేసే అంశాన్ని పరిశీలించాలని ఆదేశించారు. ఇందిరమ్మ ఇళ్ల పథకంపై సమీక్షిస్తూ తొలి విడతలో మంజూరైన ఇళ్లకు సంబంధించిన ఎల్-1, ఎల్-2, ఎల్-3 సమస్యలను పరిష్కరించాలని మంత్రి ఆదేశించారు. ముఖ్యంగా 15 రోజుల్లో ఎల్-3 సమస్యలు లేకుండా చూడాలని జిల్లా కలెక్ట ర్లను ఆదేశించారు. రెండో విడత ఇళ్ల మంజూరు సమయ ంలోనే ఇలాంటి సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవా లని సూచించారు. మంజూరు ఉత్తర్వుల ఆధారంగా ఒక బిల్లు వచ్చిన తరువాత తదుపరి బిల్లులు నిలిచిపోయిన సందర్భాలను పరిశీలించి బాధ్యులపై చర్యలు తీసుకుం టామని హెచ్చరించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి పేదల కు అన్ని పన్నులు, రవాణా చార్జీలు కలుపుకొని రూ.230కే సిమెంట్ బస్తా అందించేలా సిమెంట్ కంపెనీలతో నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. గత ప్రభుత్వం చేపట్టిన డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లలో వివిధ దశల్లో అసంపూర్తిగా ఉన్న ఇళ్లను గుర్తించి 15 రోజుల్లో పరిష్కార చర్యలు చేపట్టాలని ఆదేశిం చారు. తొలి విడతలో అసంపూర్తిగా ఉన్న ఇందిరమ్మ ఇళ్లను దసరాలోపు పూర్తి చేయాలని సూచించారు. నల్గొండ పట్టణ ంలో ఇందిరమ్మ టవర్స్ కింద 500 ఇళ్ల నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

**ప్రజలను ఇబ్బంది పెట్టొద్దు**

తహసీల్దార్లు, సబ్ రిజిస్ట్రార్ల పనితీరులో స్పష్టమైన మార్పు కనిపించాలని, ప్రజలను అనవసరంగా ఇబ్బందులకు గురిచేయొద్దని మంత్రి సూచించారు. భూ సమస్యల దరఖాస్తులను పెండింగ్‌లో ఉంచడంపై అధికారులను అప్రమత్తం చేశారు. సమావేశంలో రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ భూ భారతి, ఇందిరమ్మ ఇళ్ల పథకాలను ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తోందన్నారు. తొలి విడతలో మిగిలిపోయిన ఇందిరమ్మ ఇళ్లు, అసంపూర్తిగా ఉన్న డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను దసరాలోపు పూర్తి చేసి లబ్ధిదారులకు అందించాలని కోరారు. భువనగిరి ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి భూ భారతి ద్వారా పేదల నిజమైన భూ సమస్యలను పరిష్కరించాలని కోరారు. ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు, ఎమ్మెల్సీలు శంకర్‌నాయక్, నెల్లికంటి సత్యం, నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జైవీర్‌రెడ్డి తదితరులు తమ నియోజకవర్గాల సమస్యలను మంత్రుల దృష్టికి తీసుకువచ్చారు. సమావేశంలో రెవెన్యూ సీసీఎల్ఏ కార్యదర్శి లోకేష్‌కుమార్, ల్యాండ్ సర్వే సెటిల్మెంట్ కమిషనర్ రాజీవ్‌గాంధీ హనుమంతు, గృహ నిర్మాణ శాఖ ఎండీ గౌతమ్ శాఖల వారీగా వివరాలు వెల్లడించారు. నల్గొండ జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్, సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవర్, యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి తమ జిల్లాల్లో చేపట్టిన చర్యలను వివరించారు. సమీక్ష సమావేశానికి ఉమ్మడి నల్గొండ జిల్లాకు చెందిన అదనపు కలెక్టర్లు, ఆర్డీవోలు, సబ్ రిజిస్ట్రార్లు, సర్వే ల్యాండ్ రికార్డ్స్ ఏడీలు, తహసీల్దార్లు, ప్రజాప్రతినిధులు తదితరులు హాజరయ్యారు.

# స్మార్ట్‌ఫోన్ యుగంలో పిల్లల భవిష్యత్తు ప్రమాదంలో ఉందా?

ఈ ముప్పును గుర్తించిన కొన్ని దేశాలు ఇప్పటికే సోషల్ మీడియాపై కఠినమైన ఆంక్షలు విధిస్తున్నాయి. ఆస్ట్రేలియా 16 ఏళ్ల లోపు పిల్లలు సోషల్ మీడియా అకౌంట్లు తెరవకుండా ప్రపంచంలోనే మొదటిసారిగా నిషేధం విధించింది. ఫ్రాన్స్15 ఏళ్ల లోపు పిల్లలకు సోషల్ మీడియాను దూరండిజిటల్ ప్రపంచం పిల్లల ఎదుగుదలను మార్చేస్తోంది. సోషల్ మీడియా, ఆన్‌లైన్ గేమింగ్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్.. ఇలా అన్నీ కలిసి నేటి తరం పిల్లల జీవితాలను రీప్రోగ్రామ్ చేస్తున్నాయి. దీనివల్ల లాభాల కంటే నష్టాలే ఎక్కువగా ఉన్నాయంటూ ప్రపంచ ఆరోగ్య సంస్థ చీఫ్ టెడ్రోస్ అధనామ్ ఘెబ్రేయేసస్, ఫ్రాన్స్ ప్రెసిడెంట్ ఇమ్మాన్యుయేల్ మాక్రాన్ సంయుక్తంగా ఒక సంచలన కథనంలో హెచ్చరించారు. నేటి డిజిటల్ వాతావరణం కేవలం పిల్లల సమయాన్ని మాత్రమే కాదు, వారి ఆరోగ్యాన్ని, ఆలోచనా విధానాన్ని కూడా శాసిస్తోంది. ఈ విషయంలో ప్రపంచ దేశాలు వెంటనే మేల్కొనకపోతే భవిష్యత్తు తరం తీవ్రమైన సంక్షోభంలో పడుతుందని వారు స్పష్టం చేశారు. అతిగా డిజిటల్ స్క్రీన్లకు అతుక్కుపోవడం వల్ల పిల్లల్లో సమస్యలు తీవ్రమవుతున్నాయని నివేదిక వెల్లడించిందిమానసిక సమస్యలు: అతిగా సోషల్ మీడియా వాడకం వల్ల పిల్లల్లో ఆందోళన, కుంగుబాటు, నిద్రలేమి, ఒంటరితనం పెరుగుతున్నాయి. తీవ్రమైన కేసుల్లో ఇది ఆత్మహత్యల దాకా దారితీస్తోంది. ఈ ముప్పును గుర్తించిన కొన్ని దేశాలు ఇప్పటికే సోషల్ మీడియాపై కఠినమైన ఆంక్షలు విధిస్తున్నాయి. ఆస్ట్రేలియా 16 ఏళ్ల లోపు పిల్లలు సోషల్ మీడియా అకౌంట్లు తెరవకుండా ప్రపంచంలోనే మొదటిసారిగా నిషేధం విధించింది. ఫ్రాన్స్15 ఏళ్ల లోపు పిల్లలకు సోషల్ మీడియాను దూరం చేసేలా చట్టాలు తెస్తోంది. యూకే, కెనడా, ఇండోనేషియా 16 ఏళ్ల లోపు పిల్లలకు సోషల్ మీడియా సేవలపై ఆంక్షలు విధించే దిశగా అడుగులు వేస్తున్నాయి. కేవలం సాంకేతికతను తిట్టడం వల్ల ఉపయోగం లేదు. లాభాలను వాడుకుంటూనే నష్టాలను అరికట్టేలా గట్టి చర్యలు చేపట్టాలని ఔనూ సూచించింది. సోషల్ మీడియా సంస్థలు పిల్లల డేటాను వాణిజ్య ప్రకటనల కోసం వాడుకోకుండా ప్రభుత్వాలు నియంత్రించాలి. జనరేటివ్ ‌ఌ× టూల్స్ పిల్లల సామాజిక సంబంధాలు, సానుభూతి పై ఎలాంటి ప్రభావం చూపుతాయో ఇంకా స్పష్టత లేదు. అందుకే దీనిపై ముందే జాగ్రత్త పడాలి. డిజిటల్ స్క్రీన్ల కంటే పిల్లలకు నిజ జీవిత స్నేహాలు, శారీరక వ్యాయామం, కుటుంబంతో గడిపే సమయం చాలా ముఖ్యం. మన పిల్లలు కంపెనీల లాభాల కోసం వాడే ప్రయోగశాల వస్తువులు కాదు. వారి భవిష్యత్తును కాపాడుకోవడానికి తల్లిదండ్రులు, పాఠశాలలు, ప్రభుత్వాలు కలిసికట్టుగా పోరాడాలి" అని ఔనూ పిలుపునిచ్చింది.

## సీజనల్ వ్యాధులను తేలికగా తీసుకోవద్దు

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. డెంగ్యూ, మలేరియా, చికన్‌గున్యా కేసులు తగ్గుముఖం పట్టాయన్నారు. గతేడాదితో పోలిస్తే డయేరియా, డిసెంట్రీ కేసులు కూడా తక్కువగా నమోదు అయినట్లు తెలిపారు. టైఫాయిడ్ కేసులు స్వల్పంగా పెరిగాయన్నారు. కేసులు పెరుగుతున్న జిల్లాలపై ప్రత్యేకంగా దృష్టి సారించాలని మంత్రి ఆదేశించారు. ఫీవర్ సర్వేలను మరింత సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. ప్రతి జ్వరం కేసును పర్యవేక్షించి.. అవసరమైన పరీక్షలు, చికిత్స అందించాలని మంత్రి తెలిపారు. ప్రభుత్వ హాస్పిటళ్లలో మందులు, టెస్టింగ్ కిట్లు అందుబాటులో ఉంచాలన్నారు. ఐఎల్ఐ, స్వైన్‌ఫ్లూ కేసులపై అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. ప్రభుత్వ, ప్రైవేటు ఆస్పత్రుల్లో ఐఎల్ఐ కేసులపై రోజువారీగా పర్యవేక్షించాలని రాజనర్సింహ తెలిపారు. అయితే, ప్రస్తుతం రాష్ట్రంలో సీజనల్ ఇన్‌ఫ్లూయెంజా పూర్తిగా నియంత్రణలోనే ఉందని మంత్రికి అధికారులు వివరించారు. దోమల నివారణ చర్యలను మరింత ముమ్మరం చేయాలని దామోదర రాజనర్సింహ ఆదేశాలు జారీ చేశారు. ప్రతి శుక్రవారం 'డ్రై డే' కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలు చేయాలన్నారు. నిల్వ నీటి తొలగింపు, లార్వా నిర్మూలన, ఫాగింగ్ కొనసాగించాలని సూచించారు. గ్రామాలు, పట్టణాలు, పాఠశాలలు, హాస్టళ్లపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ప్రజారోగ్య పరిరక్షణే ప్రభుత్వ అత్యున్నత ప్రాధాన్యమని స్పష్టం చేశారు. వ్యాధులు వచ్చిన తర్వాత చికిత్స కంటే.. ముందస్తు నివారణే లక్ష్యమన్నారు. ప్రతి జిల్లాలో ర్యాపిడ్ రెస్పాన్స్ టీమ్‌లు అప్రమత్తంగా పనిచేయాలని సూచించారు. సీజనల్ వ్యాధుల కేసులను ఏమాత్రం తేలికగా తీసుకోవద్దని మంత్రి దామోదర రాజనర్సింహ ఆదేశాలు జారీ చేశారు.

## కొండా సురేఖ మాజీ ఓఎస్డీ సుమంత్‌ను రేవంత్ రెడ్డే కాపాడుతున్నారు

మంత్రి కొండా సురేఖ మాజీ ఓఎస్డీ సుమంత్‌ను అరెస్ట్ కాకుండా స్వయంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాపాడుతున్నారని బీఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ సంచలన ఆరోపణలు చేశారు. తెలంగాణ భవన్‌లో ఈరోజు నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన ఈ మేరకు ఆరోపించారు. జూలై 30వ తేదీన జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్, చెక్‌పోస్ట్ సమీపంలోని ఒక డెన్‌లో కొండా సురేఖ మాజీ ఓఎస్డీ సుమంత్ తన అనుచరులతో కలిసి బాధితుడు హరికృష్ణపై రాడ్లతో దారుణంగా దాడి చేశారని ప్రవీణ్ కుమార్ తెలిపారు. జూలై 31న బాధితుడు ఫిర్యాదు చేస్తే, దాదాపు 20 రోజుల పాటు కేసు నమోదు కాకుండా అడ్డుకుని ఆగస్టు 20న మేడిపల్లి పోలీస్ స్టేషన్‌లో జీరో ఎఫ్ఐఆర్ నమోదు చేయడం వెనుక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హస్తం ఉందన్నారు. జూబ్లీహిల్స్‌లో దాడి జరిగితే సైబరాబాద్ పరిధిలోని మేడిపల్లిలో కేసు నమోదు కావడం సస్పెన్స్ థ్రిల్లర్ సినిమాను తలపిస్తోందని వ్యాఖ్యానించారు. కొండా సురేఖ కుమార్తె కొండా సుస్మిత వివాదాస్పద వ్యాఖ్యలు చేసేంత వరకు సుమంత్‌పై కేసు నమోదు కాకుండా తొక్కిపెట్టారని, కేసు నమోదైనా ఇప్పటి వరకు సుమంత్‌ను ఎందుకు అరెస్ట్ చేయలేదని నిలదీశారు. పైగా కేవలం మూడు వారాల క్రితమే బాధ్యతలు స్వీకరించిన జూబ్లీహిల్స్ సీఐ ముత్తు యాదవ్‌ను ఈ వ్యవహారంలో బలిపశువును చేస్తూ అకారణంగా సస్పెండ్ చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

## వరదల్లో కొట్టుకొచ్చిన బ్యాంక్ లాకర్..

నేపాల్ లో ఘోర విపత్తు వేళ బాధితులను ఆదుకునేందుకు ప్రభుత్వం విరాళాలు సేకరిస్తున్న సమయంలో ఓ విచిత్ర ఘటన చోటుచేసుకుంది. వరదల్లో ఓ బ్యాంకు లాకర్ కొట్టుకొచ్చింది. లాకర్ ను గుర్తించిన కొందరు స్థానికులు ఇళ్లకు తీసుకెళ్లి పగలగొట్టారు. ఆ తర్వాత ఏమైందంటే.. ?నేపాల్‌లో ఆకస్మిక వరదలు సృష్టించిన బీభత్సం భారీ ప్రాణ, ఆస్తి నష్టాన్ని మిగిల్చింది. ఊళ్లకు ఊళ్లు నామరూపాల్లేకుండా కొట్టుకుపోవడంతో మృతుల సంఖ్య మరింత పెరగొచ్చనే అంచనాలు వ్యక్తమవుతున్నాయి. ఘోర విపత్తు వేళ బాధితులను ఆదుకునేందుకు ప్రభుత్వం విరాళాలు సేకరిస్తున్న సమయంలో ఓ విచిత్ర ఘటన చోటుచేసుకుంది. వరదల్లో ఓ బ్యాంకు లాకర్ కొట్టుకొచ్చింది. బ్యాంకులో నగదు, విలువైన డాక్యుమెంట్లు భద్రపరిచే పెద్ద ఇనప్పెట్టె (సేఫ్) కొన్ని కిలోమీటర్ల దూరం కొట్టుకుపోయింది. రసువా జిల్లాలో భోటే కోశి నదీ ఉప్పొంగి సంభవించిన వరదల్లో ఓ బ్యాంకు లాకర్ కొట్టుకువచ్చింది. అది ధాడింగ్ జిల్లాలోని నదీ తీరంలో కనిపించింది. లాకర్ ను గుర్తించిన కొందరు స్థానికులు ఇంటికి తీసుకెళ్లి పగలగొట్టారు. అందులో ఉన్న నగదును దోచుకెళ్లిపోయారు. ఘటనాస్థలానికి చేరుకున్న పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. ప్రాథమికంగా ఆరోపణలు ఎదుర్కొన్న 29 మందిని అదుపులోకి తీసుకున్నారు. వారి దగ్గర నుంచి 92,68,505 నేపాలీ రూపాయలు అంటే భారత కరెన్సీలో రూ. 57 లక్షలను స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. ఈ ఘటనలో మరికొందరు అనుమానితులు ఉన్నారా అనే కోణంలో విచారణ జరుపుతున్నారు. మరో షాకింగ్ ఘటనలో, మానవత్వానికే మచ్చ తెచ్చే విధంగా ప్రవర్తించిన ఇద్దరిని పోలీసులు అరెస్ట్ చేసారు. నారాయణి నదిలో వరద ప్రవాహానికి ఓ మహిళ కొట్టుకొచ్చింది. ఆమె జుట్టు పట్టుకుని నదీ తీరానికి ఈడ్చుకొచ్చారు ఇద్దరు వ్యక్తులు. బాధితురాలి మృతదేహం నుంచి బంగారు చెవిపోగులు దొంగిలించారు. ఈ అమానవీయ ఘటనకు సంబంధించి ఇద్దరిని పోలీసులు అరెస్టు చేశారు. వరద నీటిలో కొట్టుకుపోయిన ఓ మహిళ మృతదేహం నుంచి బంగారు చెవిపోగుల్లా కనిపిస్తున్న వాటిని ఆ వ్యక్తులు తొలగిస్తున్నట్లు చూపించే వీడియో వైరల్ కావడంతో ఈ అరెస్టులు జరిగాయి.

## మళ్లీ పెరిగిన CNG ధరలు..!

ఢిల్లీ-ఎన్‌సీఆర్ వాహనదారులకు మరోసారి షాక్ తగిలింది. ఇంద్రప్రస్థ గ్యాస్ లిమిటెడ్ సీఎన్‌జీ ధరలను కిలోకు 3.89 పెంచింది. శనివారం ఉదయం 6 గంటల నుంచి కొత్త ధరలు అమల్లోకి వచ్చాయి. అంతర్జాతీయ మార్కెట్‌లో ఎల్ఎన్‌జీ ధరలు పెరగడం, పశ్చిమాసియా ఉద్రిక్తతలతో ఇన్‌పుట్ ఖర్చులు అధికం కావడంతో ఢిల్లీ, ఎన్‌సీఆర్ ప్రాంతాల్లో సీఎన్‌జీ వినియోగదారులకు మరోసారి షాక్ తగిలింది. ఇంద్రప్రస్థ గ్యాస్ లిమిటెడ్ (ఐజీఎల్) సీఎన్‌జీ ధరలను కిలోకు రూ.3.89 పెంచింది. శనివారం ఉదయం 6 గంటల నుంచి కొత్త ధరలు అమల్లోకి వచ్చాయి. అంతర్జాతీయ మార్కెట్‌లో ఎల్ఎన్‌జీ ధరలు పెరగడం, ఇన్‌పుట్ గ్యాస్ ఖర్చులు అధికం కావడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఐజీఎల్ వెల్లడించింది

# వెయ్యి రోజులలో చేసిన పని తీరును ఎండ గడదాం





-సెప్టెంబర్ 2 నుండి బిఆర్ఎస్ నిరసన కార్యక్రమాలు

-అధికారం లేకున్నా ప్రజలలో బిఆర్ఎస్ సైన్యం

గంభీరావుపేట తెలంగాణ పత్రిక ఆగస్టు 29

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో శనివారం మండల అధ్యక్షుడు పాపాగారి వెంకట స్వామి గౌడ్ అధ్యక్షతన ఏర్పాటు చేసుకున్న మండల స్థాయి పార్టీ నేతల సమావేశానికి ముఖ్య అథితులుగా నాఫ్స్కాబ్ చైర్మన్ కొండూరు రవీందర్ రావు, జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య హాజరైనారు బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు కాంగ్రెస్ ప్రభుత్వ 1000 రోజుల పాలన పై సెప్టెంబర్ 2 వ తేదీ నుండి చెపట్టానున్న పలు నిరసన కార్యక్రమాలపై కొండూరు రవీందర్ రావు తోట ఆగయ్య కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు నాప్స్ కాబ్ చైర్మన్ శ్రీ కొండూరు రవీందర్ రావు మాట్లాడుతూ తెలంగాణలో విస్తారంగా కరువు పరిస్థితులు ఉన్నప్పటికీ, తమ ప్రాంతంలో కొద్దిపాటి వర్షాలు పడటంతో కొంత మేర సాగు ప్రారంభమైంది ఎరువుల కోసం ప్రవేశపెట్టిన కొత్త డిజిటల్ యాప్లు తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నాయి సరైన సమయానికి ఎరువులు అందక రైతులు గోసపడుతున్నారు కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా నీటిని సక్రమంగా వినియోగించి చెరువులను నింపడంలో ప్రస్తుత ప్రభుత్వం విఫలమైంది రైతుల పొలాలకు నీళ్లు ఇస్తే, ఎరువులు, బోనస్, ధాన్యం కొనుగోలు బాధ్యతలు పడతాయనే ఉద్దేశంతోనే ప్రభుత్వం నీటి విడుదలపై నిర్లక్ష్యం చూపుతోందని ఆరోపించారు గతంలో ఇచ్చిన 100 రోజుల హామీలు 1000 రోజులైనా పూర్తి కాలేదని, దీనిపై ప్రజాక్షేత్రంలో నిరసన తెలపాలని పిలుపునిచ్చారు కేటీఆర్ పిలుపు మేరకు 2వ తేదీ నుండి 7వ తేదీ వరకు ప్రతిరోజు ఒక్కో రంగానికి సంబంధించి నిరసన కార్యక్రమాలు చేపట్టాలి 2వ తేదీన జరిగే ప్రధాన నిరసన కార్యక్రమంలో కేటీఆర్ పాల్గొంటారు రైతులు, మహిళలు, విద్యార్థులు అన్ని వర్గాల ప్రజలను పెద్ద ఎత్తున ఈ నిరసనల్లో భాగస్వాములను చేయాలని పిలుపునిచ్చారు తోట ఆగయ్య మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పై ప్రజల్లో అసహ్యం వ్యతిరేకత పెరిగిపోయాయి ఇతరులను తిట్టి అవమానపరిచి అధికారంలోకి వచ్చిన రేవంత్ రెడ్డికి ఇప్పుడు ప్రజల నుంచి అవే తిట్టు ఎదురవుతున్నాయి బంతిని ఎంత వేగంగా కొడితే అంతే వేగంగా వెనక్కి వస్తుందని సూత్రం ఇక్కడ వర్తిస్తుంది కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 1000 రోజులు కావస్తున్న ఇచ్చిన హామీలను నెరవేర్చలేదు అందుకే వీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నాయకత్వంలో సెప్టెంబర్ 1వ తేదీ నుంచి 7వ తేదీ వరకు నిరసన కార్యక్రమాలు చేపట్టడానికి షెడ్యూల్ ఖరారైంది మొదటగా 100 రోజులలో తర్వాత సంవత్సరంలో ఇచ్చిన హామీలను నెరవేస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పి మాట తప్పారు కెసిఆర్ కాంగ్రెస్ ప్రభుత్వానికి ఏడాది సమయం ఇవ్వాలని కోరిన ఎలాంటి మార్పు రాలేదు ఉచిత బస్సు ప్రయాణం తప్ప మహిళకి ఇస్తామన్న 2500 తో సహా ఇతర గ్యారెంటీలను అమలు చేయలేదు కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ తో పాటు తులం బంగారం రైతుబంధు 15000 చేస్తామని విద్యార్థులకు స్కూటీలు చదువుకునే పిల్లలకు ప్రోత్సాహకాలు ఏవి నెరవేర్చలేదు రెండు లక్షల ఉద్యోగుల ఆమెని పక్కన పెట్టి పాత నోటిఫికేషన్ల ద్వారా ఇచ్చిందే కొత్తగా ఇచ్చామని చెప్పుకుంటున్నారు తెలంగాణ రాకముందు ఆడబిడ్డ ప్రసాదం కోసం తల్లిదండ్రు అప్పులపాలై భయపడేవారు కానీ కెసిఆర్ వచ్చిన తర్వాత ఒక తండ్రి లాగా కేసీఆర్ కిట్టు అమ్మ ఒడి వాహనం ద్వారా ప్రసవాలు ఆడపిల్ల పుడితే 13000 మగ పిల్లవాడు పుడితే 12000 న్యూట్రిషన్ ఇట్లు ఇచ్చి ఆదుకున్నారు రేవంత్ రెడ్డి కెసిఆర్ ఆనవాళ్లను చెరిపివేయాలని చూస్తున్న చిన్నపిల్లల నుండి ముసలి వారి వరకు కెసిఆర్ పేరు ప్రజల గుండెల్లో నిలిచిపోయింది రేవంత్ రెడ్డి కాదు కదా ఆయన తరాలు వచ్చినా ఆయన పేరును చరపలేరు కాంగ్రెస్ నాయకులు ప్రజలను మోసం చేస్తూ డ్రామాలాడుతున్నారు ఇచ్చిన హామీలను అమలు చేసే వరకు బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు యువకులు కేటీఆర్ నాయకత్వంలో కలసి వచ్చి పోరాడాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరయ్యారు

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా తెలుగు భాషా దినోత్సవ వేడుకలు

గంభీరావుపేట తెలంగాణ పత్రిక ఆగస్టు 29

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ పీజీ కళాశాలలో ప్రిన్సిపాల్ వి విజయలక్ష్మి అధ్యక్షతన తెలుగు భాషా దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించారు తెలుగు కవి వ్యవహారిక భాషోద్యమ పితామహుడుగా "గిడుగు వెంకట రామ్మూర్తి పంతులు"163 జయంతిని పురస్కరించుకుని ఈ రోజు కళాశాల లో తెలుగు భాషా దినోత్సవాన్ని జరిపారు ప్రిన్సిపల్ మాట్లాడుతూ రామ్మూర్తి తెలుగు భాషను ప్రోత్సహించడానికి ఆయన తన జీవితాంతం అవిశ్రాంతంగా కృషి చేశారు.తెలుగు భాష గొప్పతనాన్ని, చరిత్రను, మరియు సంస్కృతి గురించి తెలుసుకోవడానికి, భాష యొక్క అందాన్ని అభినందించడానికి, ప్రజలు తెలుగు మాట్లాడటానికి, భాషను అన్ని రూపాల్లో ప్రోత్సహించడానికి తెలుగు మాట్లాడే సమాజానికి భాష పరిరక్షణ, ప్రచారం పట్ల వారి నిబద్ధతను పునరుద్ఘాటించడానికి గిడుగు



వెంకట రామ్మూర్తి ఇతర తెలుగు రచయితల సేవలను గుర్తుచేసుకోవడానికి కూడా ఇది ఒక రోజన్నారు. దేశంలో 22 అధికారిక గుర్తింపు కలిగిన భాషల్లో ఒకటిగా వెలుగొందుతున్న తెలుగు భాషకు మూలం ద్రావిడ భాష. ఆంధ్రప్రదేశ్ అధికారిక భాష చట్టం ద్వారా 1966 లో తెలుగు ను రాష్ట్ర అధికారిక భాషగా ప్రభుత్వం ప్రకటించింది. తెలుగు రాష్ట్రాలతో పాటు కేంద్ర పాలిత ప్రాంతమైన యానాం లోను తెలుగును అధికారిక భాషగా గుర్తించారు. ఇక 2008 లో కన్నడ తో పాటు తెలుగును ప్రాచీన భాషగా గుర్తించారు. హిందీ , బెంగాలీ భాషల తర్వాత దేశంలో అత్యధికులు మాట్లాడుకునే భాష తెలుగు. తెలుగు రాష్ట్రాలతో పాటు ఇతర రాష్ట్రాల్లోనూ.. ఇతర దేశాల్లోనూ పెద్ద సంఖ్యలో తెలుగు మాట్లాడేవారు ఉన్నారు.తెలుగు భాష కనుమరుగైపోకుండా చూడాల్సిన బాధ్యత ప్రతి తెలుగువాడిపై ఉందన్నారు. ఈ కార్యక్రమాన్ని తెలుగు విభాగం దీపిక, భార్గవి ఆధ్వర్యంలో నిర్వహించగా అధ్యాపక బృందం అభినందించారు ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. ప్రభాకర్ ఎన్ఎస్ఎస్ పిఓ పాక ధర్మపురి ఐక్యూ ఏసీ కోఆర్డినేటర్ డాక్టర్ వై ఆంజనేయులు, టాస్క్ కోఆర్డినేటర్ డాక్టర్ శ్రావణ్, డాక్టర్ .కె వి.భిక్షమయ్య,ఎ.మనోహర్, బి.శ్రీనివాస్, మహేష్,కృష్ణ ప్రసాద్, శంకర్, అఖల్య, తదితర అధ్యాపక అధ్యాపకేతర బృందం విద్యార్థులు పాల్గొన్నారు

# సీఎం సహాయ నిధి చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్

సారంగాపూర్, ఆగస్టు 29 (తెలంగాణ పత్రిక):

సారంగాపూర్ మండలానికి చెందిన 23 మంది లబ్ధిదారులకు సీఎం సహాయ నిధి ద్వారా మంజూరైన 9 లక్షల 28 వేల రూపాయల విలువ గల చెక్కులను రైతు వేదికలో జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ పంపిణి చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాటాడుతు సర్ ప్రక్రియపై అవగాహన కార్యక్రమంలో పాల్గొని అధికారులకు ప్రజా ప్రతినిధులకు బీఎల్ఓ లకు దిశా నిర్దేశం చేశారు. నూతన ఓటర్ల నమోదు ఫారం 6 ఓటర్ లిస్ట్ సవరణ ఫారం 8 అభ్యంతరాలకు ఫారం 7 ద్వారా ఇవ్వాలని స్తానిక ప్రజల్లో అవగాహన కల్పిస్తూ ప్రచారం చేయాలని సూచించారు. జగిత్యాల నియోజకవర్గంలో 81వేల



ఓట్లు సారంగాపూర్ మండలంలో 4 వేల పైగా ఓట్లు మ్యాపింగ్ నమోదు కాలేదని గుర్తు చేశారు. ఓటు జాబితలో ఓటు లేనిచో సంబంధిత ధ్రువ పత్రాన్ని బీఎల్ఓ లకు అందజేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ వహీద్ ఎంపిడిఓ నీరజ పాక్స్ చైర్మెన్ ఏలేటి నరసింహరెడ్డి స్తానిక సర్పంచ్




చేకూట అరుణశేఖర్ సర్పంచుల ఫోరం అధ్యక్షుడు సొల్లు సురేందర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మనోహర్ రెడ్డి సర్పంచులు కొలపాక రాధరాజు బాస మహేష్ రుషేంద్ర శంకర్రెడ్డి మ్యాకల శేఖర్ రాజేందర్ రెడ్డి కోల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఆదివాసీల ఐక్యత నినాదం

-రాజ్యాంగ హక్కుల కోసం మరో ఉద్యమానికి సిద్ధం

ఆళ్లపల్లి ఆగస్టు 29(తెలంగాణ పత్రిక)

మండలంలోని మార్కోడ్ గ్రామంలో రెక్కల రామక్క ప్రాంగణంలో శనివారం ఆదివాసీ రాజ్యాంగ హక్కుల పరిరక్షణ సమన్వయ సమితి ఆధ్వర్యంలో మండల స్థాయి భారీ సమావేశం జరిగింది. జేఏసి నాయకులు పాయం రమేష్,కొమరం వెంకటకృష్ణ అధ్యక్షత వహించారు.సమావేశానికి మాజీ ఎమ్మెల్యే డా. చందా లింగయ్య దొర ముఖ్య అతిథిగా హాజరయ్యారు.జాతీయ ఆదివాసీ గిరిజన అభ్యుదయ సంఘం జిల్లా అధ్యక్షులు గొగ్గల ఆర్కే దొర,ప్రధాన కార్యదర్శి కొమరం శ్రీను పాల్గొన్నారు.ఆదివాసీలకు



రక్షణగా ఉన్న 1/70 భూ బదలాయింపు చట్టాన్ని, 5వ షెడ్యూల్ ను రద్దు చేయాలని 1672 మంది గిరిజనేతరులు సుప్రీంకోర్టులో పిటిషన్ వేయడం వెనుక ప్రభుత్వాల కుట్ర ఉందని మండిపడ్డారు.గతంలో అసెంబ్లీలో విఫలమై ఇప్పుడు కోర్టుల ద్వారా ఆదివాసీ భూములను, సర్పంచ్, ఎమ్మెల్యే రిజర్వేషన్లను లాగేసుకునే ప్రయత్నం



జరుగుతోందని ఆరోపించారు.అలాగే జీవోఎంఎస్ నెంబర్.3 ను కాపాడుకోవడంలో ప్రభుత్వం, ఆదివాసీ సంఘాలు విఫలమయ్యాయని, అందుకే సుప్రీంకోర్టులో వ్యతిరేక తీర్పు వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు.రాజ్యాంగ హక్కుల కోసం అన్ని ఆదివాసీ సంఘాలు,ఉద్యోగులు,సర్పంచులు ఏకమై దేశవ్యాప్త ఉద్యమం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో మండలంలోని సర్పంచులు,వివిధ సంఘాల నాయకులు,మహిళలు,యువకులు భారీగా పాల్గొన్నారు.

# దమ్మపేటలో ఉచిత పశువైద్య శిబిరం

-పశువులకు ఉచితంగా మందుల పంపిణీ



తెలంగాణ పత్రిక దమ్మపేట, ఆగస్టు 29

దమ్మపేట గ్రామంలో పశువైద్య మరియు పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో శనివారం ఉచిత పశువైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరంలో గ్రామంలోని పశువులకు వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన మందులను ఉచితంగా అందజేశారు. శిబిరంలో 30 గేదెలు, 10 ఆవులు, 20 మేకలు, గొర్రెల రైతులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. పశువుల ఆరోగ్యం, వ్యాధుల నివారణ, పశుపోషణలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పశువుల యజమానులకు వైద్య సిబ్బంది అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో దమ్మపేట సర్పంచ్ పగడాల రమాదేవి, గ్రామ పెద్దలు చిన్నంశెట్టి యుగంధర్, చిన్నంశెట్టి చెట్టిబాబు, చిన్నంశెట్టి సత్యనారాయణ,తాళ్ల. వెంకటేశ్వర రావు రైతులు పాల్గొన్నారు. శిబిరాన్ని దమ్మపేట పశువైద్యాధికారి డాక్టర్ యు. తేజారాణి, నాగుపల్లి పశు వైద్యాధికారి డాక్టర్ వై. శ్యాంబాబు ఆధ్వర్యంలో పశువైద్య సిబ్బంది ఎం. వరప్రసాద్ , ఎస్.కె. షరీఫ్ పాషా, ఎం. సుధీర్ నిర్వహించారు. ఈ సందర్భంగా పశువులకు సకాలంలో వైద్యం అందించడం ద్వారా పశు పోషకులు ఆర్థికంగా నష్టపోకుండా కాపాడవచ్చని వైద్య సిబ్బంది తెలిపారు.



# నేటి నుండి రాష్ట్ర స్థాయి గణిత విజ్ఞాన మేళా

-మూడు రోజుల పాటు కొనసాగనున్న విజ్ఞాన మేళా



ముధోల్:30ఆగస్టు(తెలంగాణ పత్రిక)

శిశు మందిర్ పాఠశాల విద్యార్థుల్లో గణిత, విజ్ఞాన శాస్త్రాలపై ఆసక్తిని పెంపొందించడంతో పాటు భారతీయ సంస్కృతి, సంప్రదాయాలపై అవగాహన కల్పించే లక్ష్యంతో రాష్ట్ర స్థాయి గణిత విజ్ఞాన సంస్కృతి మేళాను నిర్మల్ జిల్లా ముధోల్లో నిర్వహించనున్నారు.ఈ నెల 30,31, వచ్చే నెల 1 తేదీల్లో మూడు రోజుల పాటు జరిగే ఈ మేళాకు రాష్ట్రంలోని వివిధ జిల్లాల శిశుమందిర్ పాఠశాలల విద్యార్థులు, ఉపాధ్యాయులు హాజరుకానున్నట్లు ఆదిలాబాద్ విభాగ్ కార్యదర్శి సరికొండ దామోదర్, విభాగ్ శైక్షణిక్ ప్రముఖ్ కళిమహంతి వేణుమాధవ్ లు శనివారం తెలిపారు.మేళాలో విద్యా ర్థులు గణిత, విజ్ఞాన శాస్త్రాలకు సంబంధించిన వివిధ నమూనాలు, ప్రదర్శనల ద్వారా తమ ప్రతిభను చాటనున్నారు. ఆదివారం స్థానిక ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్, నిర్మల్ జిల్లా సబ్ కలెక్టర్ అజ్మీర సంకేత్ ముఖ్య అతిథులుగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. సెప్టెంబర్ 1 ముగింపు రోజున ముధోల్ వ్యవ సాయ పరిశోధనా కేంద్రం శాస్త్రవేత్త, అధిపతి డా. ఆకుల దినేష్ విద్యార్థు లకు ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించనున్నారు. మూడు రోజు ల పాటు జరిగే ఈ రాష్ట్ర స్థాయి మేళాలో విద్యార్థులు, తల్లిదండ్రు లు, ఉపాధ్యాయులు హాజరై విజ యవంతం చేయాలని నిర్వాహకు లు కోరారు.

# సర్ పై గ్రామసభ

తానూర్:29ఆగస్టు(తెలంగాణ పత్రిక)



మండల కేంద్రంలో గ్రామపంచాయతీ కార్యాలయంలో ప్రత్యేక సమగ్ర ఓటర్ జాబితా సవరణ (సర్) పై గ్రామసభ నిర్వహించారు. బీఎల్వోలు, ఓటర్ల జాబితాలో ని పేర్లు చదివి వినిపించారు. ఓటర్ల పేర్లు మార్పులు, చేర్పులు, తొలగింపు ప్రక్రియ పై ఓటర్లకు అవగాహన కల్పించినట్లు సర్పంచ్ సుగంధ మాధవ్ రావ్ పాటిల్, తెలిపారు. తప్పులుంటే సరి చేసుకోవాలని గ్రామస్తులకు సూచించారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఫారుక్, కార్యదర్శి షఫీ, వార్డు సభ్యులు, జీపిఓలు, బీఎల్వోలు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా నిజని



# మల్లూరు నృసింహస్వామి ఆలయంలో భక్తుల రద్దీ



మంగపేట,ఆగస్టు,29(తెలంగాణ పత్రిక)

మల్లూరు, ఆగస్టు 29: శనివారం సందర్భంగా ములుగు జిల్లా మల్లూరు శ్రీ హేమాచల లక్ష్మీ నృసింహస్వామి వారి క్షేత్రానికి భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. తెల్లవారుజాము నుంచే పరిసర ప్రాంతాలతో పాటు వివిధ గ్రామాల నుంచి భక్తులు ఆలయానికి చేరుకుని స్వామివారిని దర్శించుకున్నారు.ఆలయ ప్రాంగణం భక్తులతో కిక్కిరిసిపోయింది. స్వామివారి దర్శనం కోసం భక్తులు బారులు తీరడంతో ఆలయ పరిసరాల్లో సందడి నెలకొంది. కుటుంబ సమేతంగా వచ్చిన భక్తులు ప్రత్యేక పూజలు, మొక్కులు చెల్లించుకుని స్వామివారి ఆశీస్సులు పొందారు. శనివారం కావడంతో సాధారణ రోజులతో పోలిస్తే భక్తుల రద్దీ గణనీయంగా పెరిగింది. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ సిబ్బంది ఏర్పాట్లను పర్యవేక్షిస్తూ దర్శన ప్రక్రియను కొనసాగించారు. స్వామివారి దర్శనంతో భక్తులు ఆధ్యాత్మిక ఆనందాన్ని పొందారు.

# పాము కాటుతోరైతు మృతి

తానూర్:29ఆగస్టు(తెలంగాణ పత్రిక)



పొలం పనులకు వెళ్లిన రైతును పాము కటేయడంతో చికిత్స పొందుతూ మృతి చెందిన ఘటన తానూర్ మండలంలోని తొండల గ్రామానికి చెందిన దానేకర్ సాయిబు(45) గురువారం తాన వ్యవసాయ పొలంలో సోయపంటకు స్ప్రే చేస్తుండగా పాముకాటేసింది దీంతో ఒక్కసారిగా అస్వస్థతకు గురయ్యాడు గమనించిన కుటుంబ సభ్యులు స్థానికులు వెంటనే ఆయనను ధర్మాబాద్ ఆస్పత్రికి తరలించి చికిత్స అందించి, మెరుగైన వైద్యం కోసం నిజామాబాద్ ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందాడు.మృతుడికి,భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు.సమాచారం అందుకున్న పోలీసులు భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వెల్లడించారు.

## బాధిత కుటుంబాలను పరామర్శించిన చల్లా



ఆత్మకూర్, ఆగస్టు 29 (తెలంగాణ పత్రిక):

ఆత్మకూర్ మండలంలోని నీరుకుళ్ల, హౌస్ బుజుర్గ్ గ్రామాల్లో ఇటీవల మృతిచెందిన వారి కుటుంబాలను పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి శనివారం పరామర్శించారు. నీరుకుళ్లకు చెందిన బీఆర్ఎస్ ఉద్యమ నాయకుడు మానగాని రాజు (పెప్సీ) చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం హౌస్ బుజుర్గ్ గ్రామంలో మృతిచెందిన సయ్యద్ సుభాని, షేక్ నిజాం కుటుంబ సభ్యులను పరామర్శించి వారి కుటుంబాలకు అండగా ఉంటామని తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యువజన నాయకులు పాల్గొన్నారు.

# ఉద్యమకారుడి కుటుంబాన్ని పరామర్శ ,ఆర్థిక సాయం నాగుర్ల

ఆత్మకూర్: ఆగస్టు 29, (తెలంగాణ పత్రిక):



తెలంగాణ ఉద్యమకారుడు, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు మానగాని రాజు ఇటీవల మృతిచెందడంతో తెలంగాణ రాష్ట్ర రైతు రుణ విమోచన కమిషన్ మాజీ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వరరావు శనివారం నీరుకుళ్లలోని ఆయన కుటుంబాన్ని పరామర్శించి సానుభూతి తెలిపారు. ఉద్యమకారుల కుటుంబాలకు ఎల్లప్పుడూ అండగా ఉంటానని నాగుర్ల అన్నారు. కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం జిల్లా ప్రధాన కార్యదర్శి ఇరుసడ్ల సదానందం, మండల అధ్యక్షుడు ఎండీ బాబుమియా, బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు వంగేటి వేణు, పసుల లక్ష్మీనారాయణ, దొంక దువ్వ రాజన్న, మాజీ సర్పంచ్ చిట్టే రవి, భాషబోయిన సాగర్, కిన్నెర రాజేందర్, ఉడుత శశికుమార్, భాస్కర్, వీరేశం తదితరులు పాల్గొన్నారు.

# నీట్-పీజీ 2026 పరీక్ష నిర్వహణకు పటిష్ట ఏర్పాట్లు చేయాలి

-జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష
-మూడు పరీక్షా కేంద్రాల్లో ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్
-ఉదయం 7:30 నుంచి 8:45 గంటల వరకు మాత్రమే అభ్యర్థులకు పరీక్షా కేంద్రాల్లోకి అనుమతి
-విద్యుత్, వైద్యం, పోలీస్ బందోబస్తు ఏర్పాట్లపై అధికారులకు ఆదేశాలు
-పరీక్ష పర్యవేక్షణకు రెండు ఫ్లయింగ్ స్క్వాడ్లు ఏర్పాటు
-సీసీటీవీ నిఘా, మొబైల్ జామర్లతో పటిష్ట భద్రతా చర్యలు

పెద్దపల్లి, మంథని, ఆగస్టు 29 (తెలంగాణ పత్రిక):

నేడు జిల్లాలో నిర్వహించనున్న నీట్-పీజీ 2026 పరీక్షను ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లను పకడ్బందీగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అధికారులను ఆదేశించారు. శనివారం డీసీపీ రామ్ రెడ్డితో కలిసి పెద్దపల్లి మండలంలోని పెద్దకల్వలలోని మదర్ థెరిస్సా ఇంజనీరింగ్ కళాశాల, పెద్దపల్లి లోని బందారికుంట సమీపంలోని ట్రినిటీ ఇంజనీరింగ్ కళాశాల, రామగిరి మండలం సెంటినరీ కాలనీలోని జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాలలో పరీక్షా ఏర్పాట్లను కలెక్టర్ కోయ శ్రీహర్ష పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ, నీట్-పీజీ 2026 పరీక్ష ఆగస్టు 30న ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12:30 గంటల వరకు జరుగుతుందని తెలిపారు. అభ్యర్థులను ఉదయం 7:30 గంటల నుంచి 8:45



గంటల వరకు మాత్రమే పరీక్షా హాల్లోకి అనుమతిస్తామని చెప్పారు. అభ్యర్థులు తప్పనిసరిగా ఒరిజినల్ ఫోటో గుర్తింపు కార్డుతో పాటు ఒరిజినల్ పర్మినెంట్/ప్రొవిజనల్ ఎంబీబీఎస్ క్వాలిఫికేషన్ సర్టిఫికెట్, దాని స్వీయ ధ్రువీకరించిన జిరాక్స్ కాపీని వెంట తెచ్చుకోవాలని సూచించారు. అడ్మిట్ కార్డును నిర్దేశిత విధంగా ఒకే ఏ4 పేపర్పై కలర్లో బ్యాక్-టు-బ్యాక్ ప్రింట్ చేసుకోవాలని తెలిపారు. పరీక్షా కేంద్రాల్లో విద్యుత్ సరఫరాలో ఎలాంటి అంతరాయం లేకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని టీజీఎన్పీడీసీఎల్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. పరీక్షా కేంద్రాల్లో హెల్త్ అసిస్టెంట్లను ఏర్పాటు చేసి అవసరమైన వైద్య సదుపాయాలను అందుబాటులో ఉంచాలని డీఎంహెచ్ఓకు సూచించారు. పరీక్షా కేంద్రాల వద్ద పటిష్టమైన పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా చూడాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. పరీక్షా కేంద్రాల్లో సీసీటీవీ నిఘా, మొబైల్ జామర్లు ఏర్పాటు చేయడంతో పాటు ప్రతి అభ్యర్థికి హెచ్ హెచ్ ఎం డి , మాన్యువల్ బాడీ ఫ్రిస్కింగ్ నిర్వహించాలని కలెక్టర్ తెలిపారు. రిజిస్ట్రేషన్ సమయంలో ఆధార్ ధృవీకరణ, ఫోటో, లెఫ్ట్ థంబ్ ఇంప్రెషన్, ఫేస్ కంపారిజన్, బార్కోడ్ స్కానింగ్ వంటి నిర్దేశిత ప్రక్రియలను కచ్చితంగా అమలు చేయాలని సూచించారు. ఎలక్ట్రానిక్ వస్తువులు, గడియారాలు, ఆభరణాలు, షూస్ పరీక్షా కేంద్రాల్లోకి అనుమతించరాదని స్పష్టం చేశారు. పరీక్షా పర్యవేక్షణ కోసం జిల్లాలో రెండు ఫ్లయింగ్ స్క్వాడ్లను ఏర్పాటు చేసినట్ల తెలిపారు. ప్రశ్నపత్రం ఐదు టైమ్-బౌండ్ సెక్షన్లుగా ఉండి, ఒక్కో సెక్షన్కు 42 నిమిషాల సమయం ఉంటుందని పేర్కొన్నారు. అభ్యర్థులకు వాటర్ బాటిల్ అందిస్తామని, రఫ్ షీట్, పెన్ అందించబడవని తెలిపారు. పరీక్ష ప్రారంభానికి ముందు రిజిస్ట్రేషన్ పూర్తైన అనంతరం అభ్యర్థులకు బయో బ్రేక్లకు అనుమతి ఉండదని తెలిపారు. సంబంధిత అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేస్తూ పరీక్షను విజయవంతంగా నిర్వహించాలని సూచించారు. పరీక్షా కేంద్రాల్లో అమలు చేయాల్సిన అన్ని నిబంధనలను అధికారులు, పరీక్షా సిబ్బంది కచ్చితంగా పాటించాలని ఆదేశించారు. అభ్యర్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అవసరమైన మౌలిక సదుపాయాలను సిద్ధంగా ఉంచాలని, పరీక్షా నిర్వహణలో ఎలాంటి లోపాలకు తావులేకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి ఆర్డీవో గంగయ్య,తహసిల్దార్ రాజయ్య, సుల్తానాబాద్ తహసిల్దార్ బషీరుద్దీన్, రామగిరి తహసిల్దార్ సుమన్, పరీక్షా కేంద్రాల నిర్వాహకులు, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# నిరాధార ఆరోపణలను తీవ్రంగా ఖండిస్తున్నాం

-మదర్ థెరిస్సా పొదుపు సమితిపై ఆరోపణలు సరికాదు
-వాస్తవాలు మా వద్ద ఉన్నాయి
-మీడియా సమావేశంలో సమితి నిర్వాహకుల స్పష్టీకరణ

మంథని, ఆగస్టు 29 (తెలంగాణ పత్రిక):

మదర్ థెరిస్సా పొదుపు సమితిపై నామని హరికృష్ణ చేసిన నిరాధార ఆరోపణలను తీవ్రంగా ఖండిస్తున్నామని సమితి లోడీ సంస్థ మంథని డివిజన్, కోఆర్డినేటర్ మేకల మల్లేశం తెలిపారు. శనివారం మంథని డివిజన్ మీడియా ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మహిళలకు ఆర్థికంగా చేయూత అందించాలనే ఉద్దేశంతో 2001 నవంబర్ 1న సమితిని ప్రారంభించామని, అప్పటి నుంచి సంస్థ దినదినాభివృద్ధి చెందుతూ ముందుకు సాగుతోందని తెలిపారు. సమితిపై ఎలాంటి ఆధారాలు లేకుండా



ఆరోపణలు చేస్తూ పత్రికల ద్వారా ప్రచారం చేయడం తమను తీవ్రంగా ఆవేదనకు గురిచేస్తోందన్నారు. సమితికి సంబంధించిన లెక్కలు, వాస్తవాలను మీడియా ముందు అందుబాటులో ఉంచామని పేర్కొన్నారు. సమితి అధ్యక్షురాలు మాదేశి పద్మ మాట్లాడుతూ.. 2001లో ప్రారంభమైన సమితి 26 సంవత్సరాలుగా కొనసాగుతోందని తెలిపారు. సంస్థకు సంబంధించిన అన్ని లెక్కలు, వివరాలు తమ వద్ద ఉన్నాయని, వాటిని మీడియా ముందు ప్రవేశపెట్టామని చెప్పారు. నిరాధార ఆరోపణలతో సంస్థ ప్రతిష్ఠను దెబ్బతీయడం సరికాదన్నారు. సమితి కోశాధికారి నామని సుగుణ మాట్లాడుతూ సమితి అభివృద్ధి చెందుతుండటాన్ని ఓర్వలేకనే నామని హరికృష్ణ తమపై నిరాధార ఆరోపణలు చేస్తున్నారని ఆరోపించారు. రూపాయి నుంచి ప్రారంభమైన సమితి నేడు ఎంతో అభివృద్ధి చెందిందని తెలిపారు. నోబెల్ బహుమతి గ్రహీత మదర్ తెరిసా ఆశయాలను, మహిళల మనోభావాలను దెబ్బతీసేలా వ్యాఖ్యలు చేయడం బాధాకరమన్నారు. సమితిపై తప్పుడు ఆరోపణలు చేసిన వారిపై సంబంధిత శాఖ అధికారులు సమగ్రంగా పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని సమితి సభ్యులు కోరారు. సంస్థ వాస్తవాలను ప్రజలకు తెలియజేయడానికే ఈ విలేకరుల సమావేశం నిర్వహించినట్లు వారు తెలిపారు. ఈ సమావేశంలో సమితి డైరెక్టర్లు ఎలగందుల సరిత, పుల్లె లక్ష్మి, పుల్లె రాజేశ్వరి, తాత యాదమ్మ, ముప్పిడి మల్లేశ్వరి, ఎర్ర రాజేశ్వరి, మైదం శారద, తదితరులు పాల్గొన్నారు.

# కొండగట్టు దేవస్థానంలో ఆయనదే రాజ్యం

-ఈవో నుంచి అర్చకుడి వరకు.. అంతా తన చెప్పుచేతల్లోనే...!
-బదిలీలు.. సస్పెన్షన్లు.. పోస్టింగులు.. అన్నింటిపైనా తనదే పెత్తనమంటూ హుకుం..!
-నాపై ఎన్ని వార్తలు వచ్చినా.. పైరవీతో మేనేజ్ చేస్తా అంటూ ధీమా..?

కొండగట్టు,ఆగస్టు 29 (తెలంగాణ పత్రిక బ్యూరో)

కొండగట్టు శ్రీ ఆంజనేయస్వామి ఆలయంలో ఓ ఉప ప్రధాన అర్చకుడి ఆధిపత్య ధోరణిపై తీవ్ర ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఆలయ పరిపాలనలో అధికారుల కంటే తన మాటకే ప్రాధాన్యం ఉంటుందని,తనకు అనుకూలంగా లేని వారిని బదిలీ చేయించగలనని, అవసరమైతే సస్పెండ్ చేయించగలనని సదరు ఉప ప్రధాన అర్చకుడు అర్చకులు,ఉద్యోగులను భయభ్రాంతులకు గురిచేస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. గతంలో తనకు మెమోలు జారీ చేసిన అధికారులను సైతం తన పైరవీతో బదిలీ చేయించానని, తనపై వచ్చిన అభియోగాలను కూడా తనకు అనుకూలంగా వ్యవహరించిన అధికారుల ద్వారా తొలగించుకున్నానని ఆయన చెప్పుకుంటున్నట్లు ఆరోపణలు ఉన్నాయి.

**క్రమశిక్షణ చెప్పిన సూపరింటెండెంట్నే బదిలీ...?**

ఆలయంలో ఉద్యోగులు క్రమశిక్షణగా విధులు నిర్వహించాలని,విధుల్లో నిర్లక్ష్యం చేయవద్దంటూ సదరు ఉప ప్రధాన అర్చకుడికి సూచించిన ఓ టెంపుల్ సూపరింటెండెంట్ విషయంలోనూ ఇదే తరహా వ్యవహారం చోటుచేసుకుందని ఆరోపణలు వినిపిస్తున్నాయి.తన విధుల విషయంలో క్రమ




శిక్షణ పాటించాలని సూపరింటెండెంట్ సూచించడాన్ని సదరు అర్చకుడు జీర్ణించుకోలేకపోయారని, అనంతరం తనకున్న పరిచయాలు, పైరవీ ఉపయోగించి ఆ సూపరింటెండెంట్ను బదిలీ చేయించారనే ఆరోపణలు ఆలయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి.ఇది నిజమైతే ఆలయ పరిపాలనలో అధికారుల ఆదేశాలు, క్రమశిక్షణ కంటే వ్యక్తిగత ప్రభావానికే ప్రాధాన్యం ఇస్తున్నారనే విమర్శలకు బలం చేకూరుతుందని పలువురు పేర్కొంటున్నారు. ఇటీవల జరిగిన అర్చకుల నియామక పరీక్షను ప్రస్తావిస్తూ,ఎవరికి ఎన్ని మార్కులు వచ్చినా తాను చెప్పిన వారికే ఉద్యోగాలు వచ్చేలా చేశానని చెప్పినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి.తనకు త్వరలో ప్రధాన అర్చకుడిగా ప్రమోషన్ వస్తే తన అధికారాలు మరింత పెరుగుతాయని,అప్పుడు తన మాట వినని వారిపై చర్యలు తప్పవని హెచ్చరిస్తున్నారనే ఆరోపణలు కూడా ఉన్నాయి.ఆలయంలో ఉద్యోగుల పోస్టింగులు, విధుల కేటాయింపుల్లో కూడా తనదే తుది నిర్ణయమన్న రీతిలో వ్యవహరిస్తున్నారనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఇక కమిషనర్కు సంబంధించిన బంధువులతో దురుసుగా వ్యవహరించిన ఘటనలో కూడా సదరు ఉప ప్రధాన అర్చకుడిపై చర్యలు తీసుకోవాలని ఉన్నతాధికారుల నుంచి ఆదేశాలు వచ్చినప్పటికీ,ఆ వ్యవహారం కూడా చాకచక్యంగా తప్పించుకున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.

**వార్తలు వస్తే ఏమవుతుంది..?**

పత్రికల్లో ఎన్ని వార్తలు వచ్చినా అవి ఈరోజు న్యూస్,రేపటి వేస్ట్ పేపర్ అంటూ తాను అన్నింటినీ మేనేజ్ చేసుకోగలనని చెబుతున్నారనే ఆరోపణలు ఆలయ వర్గాల్లో మరింత కలకలం రేపుతున్నాయి. తనకు అనుకూలంగా వ్యవహరించని అధికారులు,సిబ్బందిపై చర్యలు తీసుకునేలా చేయగలనన్న ధీమాతో వ్యవహరిస్తున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

**సమగ్ర విచారణకు డిమాండ్.**

ఈ ఆరోపణలన్నింటిపై దేవాదాయ శాఖ ఉన్నతాధికారులు సమగ్ర విచారణ చేపట్టి వాస్తవాలను నిగ్గుతేల్చాలని,ముఖ్యంగా ఉద్యోగుల బదిలీలు, పోస్టింగులు,అర్చకుల నియామకాలు,విధుల కేటాయింపుల్లో ఎవరి ప్రమేయం ఎంతవరకు ఉందో తేల్చాలని అర్చకులు,సిబ్బంది కోరుతున్నట్లు సమాచారం. ఆలయ పరిపాలనలో వ్యక్తిగత పెత్తనానికి అడ్డుకట్ట వేసి,అధికారుల ఆదేశాలు,క్రమశిక్షణకు ప్రాధాన్యం కల్పించాలని వారు కోరుతున్నట్లు తెలుస్తోంది.

# ఆర్టీఏ కార్యాలయాల్లో ఇంకెంత కాలం ఈ దోపిడీ

-ఆన్‌లైన్ సేవలున్నా అదనపు వసూళ్లు ఎందుకు?
-వినియోగదారుల హక్కుల కార్యకర్త.
-రాష్ట్రపతి అవార్డు గ్రహీత పరికిపండ్ల వేణు

ఆత్మకూర్, ఆగస్టు 29 (తెలంగాణ పత్రిక):



ఆర్టీఏ కార్యాలయాల్లో ప్రభుత్వ సేవలు పొందేందుకు నిర్ణీత రుసుముతో పాటు అదనంగా డబ్బులు చెల్లించాల్సిన పరిస్థితి ఇంకెంత కాలం కొనసాగుతుందని వినియోగదారుల హక్కుల కార్యకర్త, రాష్ట్రపతి అవార్డు గ్రహీత పరికిపండ్ల వేణు ప్రశ్నించారు. డ్రైవింగ్ లైసెన్స్, ఆర్‌సీ బుక్ రెన్యువల్, చిరునామా మార్పు తదితర సేవలను ప్రజలు కార్యాలయాలకు వెళ్లకుండానే ఆన్‌లైన్‌లో పొందేందుకు కేంద్ర ప్రభుత్వం సారథి పోర్టల్, ఎం-పరివాహన్ వంటి సౌకర్యాలను అందుబాటులోకి తీసుకొచ్చినా, క్షేత్రస్థాయిలో పరిస్థితి అందుకు భిన్నంగా ఉందని ఆయన ఆరోపించారు. తన ఆర్‌సీ బుక్ రెన్యువల్ కోసం ఎం-పరివాహన్ యాప్‌లో పరిశీలించగా వాహనానికి సంబంధించిన వివరాలు కనిపించలేదని వేణు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం 2025 ఏప్రిల్‌లో సారథి పోర్టల్‌లో చేరినప్పటికీ, వాహనదారుల వివరాలు పూర్తిస్థాయిలో పోర్టల్‌లో నమోదు, అప్‌డేట్ చేయకపోవడం వల్లే ఈ సమస్య ఏర్పడిందని ఆయన పేర్కొన్నారు. వివరాలు ఆన్‌లైన్‌లో కనిపించకపోవడంతో విధిలేని పరిస్థితుల్లో ఆర్టీఏ కార్యాలయం వద్ద ఉన్న ఏజెంట్లను సంప్రదించాల్సి వచ్చిందన్నారు. పోర్టల్‌లో వివరాలు కనిపించడం లేదని, కార్యాలయ సమయం ముగిసిన తర్వాత సిబ్బందిని సంప్రదించి మాన్యువల్‌గా వివరాలను నమోదు చేయించాల్సి ఉంటుందని, ఇందుకు అదనంగా రూ.400 ఖర్చవుతుందని ఏజెంట్లు తెలిపారని ఆయన చెప్పారు. ఆర్‌సీ రెన్యువల్ గడువు ముగియడంతో జరిమానా పడే పరిస్థితి ఉండటంతో తప్పనిసరి పరిస్థితుల్లో ఆ మొత్తాన్ని చెల్లించి పని చేయించుకోవాల్సి వచ్చిందని తెలిపారు. ఇలాంటి సమస్యల కారణంగా ప్రతిరోజూ ఎంతోమంది వాహనదారులు డ్రైవింగ్ లైసెన్స్, ఆర్‌సీ రెన్యువల్, చిరునామా మార్పు తదితర పనులకు అదనపు మొత్తాలు చెల్లించాల్సి వస్తోందని వేణు ఆవేదన వ్యక్తం చేశారు. ఆన్‌లైన్ సేవలను సులభతరం చేయాల్సిన వ్యవస్థలోనే ప్రజలు ఏజెంట్లను ఆశ్రయించి అదనపు ఖర్చులు భరించాల్సిన పరిస్థితి ఏర్పడటం ఆందోళనకరమన్నారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి రవాణా శాఖ అధికారులపై పర్యవేక్షణ పెంచాలని, సారథి పోర్టల్‌లో వాహనదారుల వివరాలను పూర్తిస్థాయిలో నమోదు చేసి ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఆన్‌లైన్ సేవలు సక్రమంగా పనిచేసేలా చర్యలు తీసుకుని, అదనపు చెల్లింపుల భారం నుంచి వాహనదారులను రక్షించాలని కోరారు. ప్రజలకు ప్రభుత్వ సేవలు సులభంగా, పారదర్శకంగా, నిర్ణీత రుసుముతో అందేలా చర్యలు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# పేదల సొంతింటి కల సాకారం

-ఇందిరమ్మ ఇళ్లు ఆత్మగౌరవానికి ప్రతీక:
ఎమ్మెల్యే కవ్వంపల్లి

ఇల్లంతకుంట, ఆగస్టు 29 తెలంగాణ పత్రిక





సొంతింటి కల సాకారమైన వేళ పేద కుటుంబాల కళ్లల్లో కనిపించే ఆనందం మాటల్లో చెప్పలేనిదని మానకొండూర్ ఎమ్మెల్యే, డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. మండల కేంద్రంలో ప్రభుత్వం కట్టించిన ఇందిరమ్మ ఇళ్లను పూర్తి చేసుకున్న 40 మంది లబ్ధిదారుల గృహప్రవేశ కార్యక్రమాల్లో శనివారం ఆయన పాల్గొన్నారు. పేదలకు సొంత ఇల్లు కల్పించి వారికి భద్రత, ఆత్మగౌరవం కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని, ఇది కేవలం ఇల్లు కాదు.. పేదవాడికి భరోసా అని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి నియోజకవర్గానికి 3,500 ఇళ్లు మంజూరు చేసిందని, అర్హులందరికీ దశలవారీగా ఇళ్లు ఇస్తామని చెప్పారు. అనంతరం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ చేసి, అంగన్ వాడీ భవనాన్ని, వల్లంపట్ల గ్రామంలో నూతన మహిళా సంఘం భవనాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమాల్లో ఎంపీడీవో శశికళ, తహసీల్దార్ సురేష్, హౌసింగ్ డీఈ సాజిద్, సర్పంచులు మామిడి రాజు, నేరెళ్ల విజయ్ గౌడ్, పాక్స్ చైర్మన్ వెంకటరమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నంగునూరులో పూజల హరికృష్ణ జన్మదిన వేడుకలు

నంగునూరు, ఆగస్టు 28(తెలంగాణ పత్రిక):




కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సిద్ధిపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి పూజల హరికృష్ణ జన్మదిన వేడుకలను నంగునూరు మండల కేంద్రంలో నిర్వహించారు. కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేసి, బాణాసంచా పేల్చారు. పూజల హరికృష్ణకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజల సమస్యల పరిష్కారానికి పూజల హరికృష్ణ నిరంతరం కృషి చేస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ఆయన చేస్తున్న సేవలను కొనియాడారు. ప్రజల ఆశీస్సులతో భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని కోరుకున్నారు. ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు సంతోషంగా జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ వైస్ చైర్మన్ సాదుల పవన్ కుమార్, రాపోల్ రాజహుదూర్ రెడ్డి, ఎండీ ఇమ్రాన్, కర్ణకంటి రవీంద్రచారి, సర్పంచులు రాధాకృష్ణ, మైపాల్ రెడ్డి, రంగు అశోక్, రంగారెడ్డి, రాజేశ్వర్, శ్రీనివాస్ రెడ్డి, జీవన్ నాయక్, ప్రభాకర్, సామ్ రెడ్డి, సంతోష్ రెడ్డి, రవీందర్ రెడ్డి, కరుణాకర్ రెడ్డి, కాటన్ కనకయ్య, చిన్న అజ్మత్, వెంకటేష్, రమేష్ తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# 22ఏ నిషేధిత జాబితా నుంచి రైతుల భూములను తొలగించాలి



-సిద్దిపేట ఆర్డీఓ కార్యాలయం ఎదుట 31న బీజేపీ మహా ధర్నా
-నంగునూరు నుంచి పెద్ద సంఖ్యలో రైతులు తరలిరావాలి

నంగునూరు, ఆగస్టు 29(తెలంగాణ పత్రిక):

రైతుల పట్టా భూములను 22ఏ నిషేధిత జాబితాలో చేర్చడాన్ని నిరసిస్తూ భారతీయ జనతా పార్టీ సిద్దిపేట జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 31న సోమవారం ఉదయం 10 గంటలకు సిద్దిపేట ఆర్డీఓ కార్యాలయం ఎదుట మహా ధర్నా నిర్వహించనున్నట్లు నాయకులు తెలిపారు. బీజేపీ అధ్యక్షుడు చౌడు చెర్ల వెంకట్రాంరెడ్డి అధ్యక్షతన శనివారం సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో బీజేపీ మండల ఇంఛార్జి గుండ్ల జనార్ధన్, జిల్లా ఉపాధ్యక్షుడు తొడుపునూరి వెంకటేశం, జిల్లా కార్యదర్శి వాసరి యాదమల్లు, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు వల్లపురెడ్డి రజనీకర్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు పరకాల తిరుపతిరెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి బండి సతీశ్, కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు భూపాల్ రెడ్డి, సతీశ్ గౌడ్, రజనీకర్ రెడ్డి, శ్రీకాంత్ గౌడ్, వస్తాదుల యాదగిరి తదితరులు పాల్గొన్నారు. అనంతరం విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ.. రైతుల పట్టా భూములను 22ఏ నిషేధిత జాబితాలో చేర్చడం వల్ల అనేక మంది రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని అన్నారు. రైతుల సమస్యను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. బీజేపీ సిద్ధిపేట జిల్లా ఆధ్వర్యంలో నిర్వహించనున్న మహా ధర్నాకు బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రామ చంద్రరావు ముఖ్య అతిథిగా హాజరు అవుతారని తెలిపారు. మెదక్ పార్లమెంట్ సభ్యుడు మాధవనేని రఘునందన్ రావు, నిజామాబాద్ పార్లమెంట్ సభ్యుడు ధర్మపురి అరవింద్ పాల్గొని రైతుల సమస్యలపై ప్రభుత్వ వైఖరిని ప్రశ్నించనున్నట్లు పేర్కొన్నారు.

**రైతులు పెద్ద సంఖ్యలో తరలి రావాలి**

22ఏ నిషేధిత జాబితా కారణంగా నష్టపోతున్న రైతులు, నంగునూరు మండలంలోని రైతులు, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో ధర్నాకు తరలిరావాలని పిలుపునిచ్చారు. 22ఏ జాబితాలో నష్టపోయిన ప్రతి రైతు తరఫున భారతీయ జనతా పార్టీ పోరాటం చేస్తుందని స్పష్టం చేశారు. రైతుల భూములకు సంబంధించిన సమస్యను పరిష్కరించే వరకు బీజేపీ పోరాటం కొనసాగిస్తుందని తెలిపారు. రైతుల హక్కులను కాపాడేందుకు పార్టీ ఆధ్వర్యంలో అవసరమైన కార్యాచరణ చేపడతామని అన్నారు.

# ఘనంగా జాతీయ క్రీడా దినోత్సవం



తెలంగాణ పత్రిక, శంకరపట్నం :ఆగష్టు 29

ప్రముఖ హాకీ క్రీడాకారుడు మేజర్ ధ్యాన్ చంద్ పుట్టినరోజు పురస్కరించుకొని శనివారం జాతీయ క్రీడా దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా శంకరపట్నం మండలంలోని తాడికల్ ఉన్నత పాఠశాలలో వ్యాయామ ఉపాధ్యాయుడు ఆడెపు శ్రీనివాస్ ఆధ్వర్యంలో మేజర్ ధ్యాన్ చంద్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సీనియర్ ఉపాధ్యాయులు మాట్లుడుతూ నేటి తరం విద్యార్థులు ధ్యాన్ చంద్ ను ఆదర్శంగా తీసుకుని అంతర్జాతీయ స్థాయి క్రీడల్లో రాణించాలన్నారు. మండల విద్యాధికారి లక్ష్మీనారాయణ గారు మండలంలోని విద్యార్థులకు, యువతకు, క్రీడాభిమానులకు క్రీడా సంఘాలకు జాతీయ క్రీడా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# రైతులు వివరాలు తప్పనిసరి నమోదు చేసుకోవాలి

-మండల వ్యవసాయ అధికారి రచన

ముధోల్:29ఆగస్టు(తెలంగాణ పత్రిక)



రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఏడు సన్నరకాలకు బోనస్ పొందాలంటే డీలర్ల వద్ద విత్తనాలు కొనుగోలు చేసిన రైతులు తప్పనిసరిగా ఆన్ లైన్ లో వివరాలను నమోదు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి రచన శనివారం ఒక ప్రకట నలో పేర్కొన్నారు. ప్రభుత్వం తెలం గాణ సోనా( ఆర్ఎన్ ఆర్15048), సాంబమసూరి (బీపీటీ 5204), కేఎన్ఎం1638, హెచ్ఎంటీ సోనా, జైశ్రీరాం, డబ్ల్యూజీఎల్ 44, కేఎన్ఎం 7715 రకాల విత్తనాలను నమోదు చేసుకున్న రైతు లకు మాత్రమే రూ.500 బోనస్ వర్తిస్తుందన్నారు. పై వరి సన్నాలు కాకుండా ఇంటి వడ్లు, వేరే కంపెనీ నుంచి తీసుకున్న రైతులు ఏఈవో ల కు డిక్లరేషన్ ఫారాన్ని ఇవ్వాల్సి ఉంటుందన్నారు.రైతులు నమోదు ప్రక్రియను ఆలస్యం చేయకుండా సెప్టెంబర్ 09లోపు చేసుకోవాలన్నా రు.రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.

# నూతన 241 వ డివిజన్ అధ్యక్షుడికి ఘన సన్మానం



తెలంగాణ పత్రికా న్యూస్ ప్రతినిధి శేర్లింగంపల్లి నియోజకవర్గం ఆగస్టు 29.

మక్త మహబూబ్‌పేట్ 241వ డివిజన్‌కు నూతన అధ్యక్షుడిగా జాజి రావు శ్రీనివాస్ నియమితులైన సందర్భంగా మసీద్‌బండ బీజేపీ కార్యాలయంలో ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, ఎమ్మెల్యే అభ్యర్థి మారబోయిన రవికుమార్ యాదవ్ నూతన డివిజన్ అధ్యక్షుడు జాజి రావు శ్రీనివాస్ ని శాలువాతో సన్మానించి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రవికుమార్ యాదవ్ మాట్లాడుతూ, 241వ డివిజన్‌లో పార్టీని మరింత బలోపేతం చేస్తూ, కార్యకర్తలను సమన్వయం చేసుకుని ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడాలని నూతన అధ్యక్షుడిని కోరారు. పార్టీ అభివృద్ధికి అంకితభావంతో పనిచేసి, డివిజన్‌లో బీజేపీని మరింత బలోపేతం చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ కౌన్సిల్ మెంబర్ గుండె గణేష్ ముదిరాజ్ , రాజేష్ గౌడ్ , శివారెడ్డి , కుమారస్వామి , కొంచె బాబు , రామకృష్ణ , రాము నవీన్ , శ్రీధర్ , తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ వెయ్యి రోజుల వైఫల్యాలపై పోరుబాటకు పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చిన చల్మెడ

-సెప్టెంబర్ 2 నుంచి వారం రోజుల నిరసనలు
-వేములవాడలో బీఆర్ఎస్ శ్రేణుల సమావేశం



వేములవాడ, ఆగస్టు,29, తెలంగాణ పత్రిక.
వేములవాడ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ నాయకులతో ఇంచార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు పట్టణంలోని ఆయన నివాసంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వ వెయ్యి రోజుల వైఫల్యాలపై పోరుబాటకు సిద్ధం కావాలని పార్టీ శ్రేణులకు ఆయన పిలుపునిచ్చారు. సెప్టెంబర్ 2 నుండి వారం రోజుల పాటు కాంగ్రెస్ మోసపూరిత వైఖరిపై బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు చేపట్టనున్నట్లు వెల్లడించారు. ప్రభుత్వం ఇచ్చిన 420 హామీల మోసంతో పాటు పాలనా వైఫల్యాలను వినూత్న రీతిలో ప్రజల్లోకి తీసుకువెళ్లాలని సూచించారు. వెయ్యి రోజులైనా నెరవేరని హామీలపై ప్రజలను చైతన్యవంతం చేయడమే కాకుండా, కాంగ్రెస్ వైఫల్యాలు, అవినీతిని ఎండగట్టాలని మండలాల పార్టీ నాయకులను కోరారు.

## వేములవాడ రాజన్న ఆలయ అభివృద్ధికి విరాళం అందజేత




వేములవాడ, ఆగస్టు,29, తెలంగాణ పత్రిక.
రాజన్న సిరిసిల్ల జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థాన అభివృద్ధి, ఆలయ విస్తరణ పనుల కోసం భక్తులు తమ వంతు సహకారాన్ని అందిస్తున్నారు. కొత్తపల్లి (హవేలీ) గ్రామానికి చెందిన దూస రిషికేష్ (తండ్రి: మహేందర్) స్వామివారి అభివృద్ధి పనుల నిమిత్తం ?2,5000 నగదును విరాళంగా అందజేశారు. స్థానిక ప్రోటోకాల్ కార్యాలయంలో ఆలయ పర్యవేక్షకులు శ్రీనివాస్ శర్మకు ఈ మొత్తాన్ని స్వయంగా అందజేసి రసీదు పొందారు.ఈ వివరాలను ఆలయ పిఆర్ఓ పెరిక శ్రీనివాస్ ఒక ప్రకటనలో వెల్లడించారు. స్వామివారి ఆలయ అభివృద్ధికి భక్తులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి విరాళాలు అందజేయడం పట్ల ఆలయ అధికారులు హర్షం వ్యక్తం చేశారు.

## బోనస్ వరి రకాలకు సెప్టెంబర్ 10లోపు నమోదు చేసుకోవాలి ఏవో భాస్కర్

ఓదెల ఆగస్టు .29 తెలంగాణ పత్రిక
బోనస్ ప్రకటించిన ఏ7రకాల సన్న రకం వరి విత్తనాలకు సెప్టెంబర్ 10 వరకు ఆఖరి గడువు బోనస్ ప్రకటించిన ఏడు రకాల సన్న వరి రకాలను ఆన్లైన్ లో నమోదు చేసుకోవాలి అని మండల వ్యవసాయ అధికారి భాస్కర్ పేర్కొన్నారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వం బోనస్ ప్రకటించిన 7 రకాల సన్న వరి విత్తనాలు తీసుకున్న రైతుల సంబంధిత విత్తనాలు కొనుగోలు చేసిన




విత్తన దుకాణాల్లో వివరాలు నమోదు చేసుకోవాలి రైతు సోదరులు పట్టా పాస్ పుస్తకం, ఆధార్ కార్డ్, విత్తన కొనుగోలు చేసిన రశీదు, తీసుకొని సంబంధిత విత్తన దుకాణం లో సంప్రదించాలి అని అన్నారు. కౌలు రైతులు కూడా తమ వివరాలు నమోదు చేసుకోవాలి, అలా చేస్తే కౌలు రైతులకు బోనస్ నేరుగా కౌలు రైతు అకౌంట్ లో జమ అవుతుంది. రైతులు విత్తన దుకాణాల్లో కాకుండా ప్లాంట్ , రైతు దగ్గర విత్తనం తీసుకొని విత్తుకున్న రైతులు గ్రామ సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారులను సంప్రదించాలి. చివరి గడువు తేదీ సెప్టెంబర్ 10. లోపు రైతులందరూ ఆన్లైన్ వివరాలు నమోదు చేసుకోవాలి అన్నారు. నమోదు చేసుకొని రైతులకు బోనస్ వర్తించదు అని తెలిపారు.

# విద్యతోపాటు యువత క్రీడారంగల్లో రాణించాలి

...క్రీడలకు ఆకాశమే హద్దు



రాయికల్ మండల ఆగష్టు29 (తెలంగాణ పత్రిక ):
విద్యతో పాటు క్రీడా రంగాల్లో విద్యార్థులు, యువత రాణించాలని లయన్స్ క్లబ్ అధ్యక్షులు వాసం ప్రసాద్ అన్నారు.శనివారం జాతీయ క్రీడా దినోత్సవం, తెలుగు భాష దినోత్సవం సందర్భంగా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో వ్యాయామ ఉపాధ్యాయులను,తెలుగు పండితులను సాలువ మెమొంటోతో ఘనంగా సన్మానించారు.అనంతరం రాయికల్ బాయ్స్ హై స్కూల్ లో బాస్కెట్ బాల్ స్టేట్ పూర్వ క్రీడాకారులు వాసం ప్రసాద్,దాసరి గంగాధర్,బందెల శ్రీనివాస్,తాటిపాముల శ్యామ్,కుర్మ సుదర్శన్ రెడ్డి, దేవేందర్ల సహకారంతో 15 వేల రూపాయలతో బాస్కెట్ బాల్ కోర్టు లో రింగ్స్,కలర్లు, బాస్కెట్ బాల్ ను అందించి కోర్టును ప్రారంభించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ యువత,విద్యార్థులకు చదువుతోపాటు వారిలో దాగి ఉన్న క్రీడా నైపుణ్యాలను వెలికి తీసేందుకు గ్రామీణ క్రీడలు ఎంతో దోహద పడతాయన్నారు.గ్రామీణ క్రీడాకారులను గుర్తించి క్రీడలపై అవగాహన కల్పించి ఉన్నత స్థాయికి ఎదిగేలా ప్రోత్సహించడం లో వ్యాయామ ఉపాధ్యాయుల పాత్ర కీలకమన్నారు.క్రీడాకారులను తయారు చేసి జిల్లా,రాష్ట్రస్థాయిలో రాణించేలా తీర్చిదిద్ది రాయికల్ మండలానికి పేరు తేవాలన్నారు.క్రీడలతో మానసిక ఉల్లాసంతో పాటు ఒత్తిడి నుండి దూరం చేసి ఆరోగ్యంగా ఉంటారని సూచించారు.ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ప్రధాన కార్యదర్శి కనపర్తి శ్రీనివాస్,కోశాధికారి సుధవేణి మురళి,క్లబ్ సభ్యులు బత్తిని భూమయ్య,మ్యకల రమేష్, మచ్చశేఖర్,దాసరి గంగాధర్,కుర్మ సుదర్శన్ రెడ్డి,ఆడెపు రాంప్రసాద్,బాలే నిఖిల్, సాంబారు శ్రీనివాస్,పులి రమేష్,సామల్ల సత్యనారాయణ, వ్యాయామ,తెలుగు పండిత ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# భద్రాచలంలో గోదావరి పుష్కర ఘాట్ల నిర్మాణాలు







-గోదావరి పరివాహక ప్రాంతంలో ప్రారంభమైన పుష్కర పనులు.
-భూమిపూజా కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ అంకిత్,ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావ్.
-అభివృద్ధి శాఖ పర్యవేక్షణలో రు. 46.65 కోట్లు నిధులతో ముదుదశల్లో ఘాట్ నిర్మాణాలు.

భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక ఆగష్టు 29
భద్రాచలంలో వచ్చే ఏడాది జరగనున్న గోదావరి పుష్కరాలు - 2027 కోసం ఏర్పాట్లలో భాగంగా ఘాట్ల నిర్మాణాలు శనివారం ప్రారంభమైనాయి. గోదావరి నది ఆయకట్టు పరివాహక ప్రాంతంలో ప్రారంభించిన ఈ పుష్కర పనుల కోసం నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమాలలో భద్రాద్రి జిల్లా కలెక్టర్ అంకిత్,భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావ్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.ఈ క్రమంలో వేద పండితులు జిల్లా కలెక్టర్,భద్రాచలం ఎమ్మెల్యేతో పూజలు నిర్వహించారు.అనంతరం జే.సీ.బీ సహాయంతో మట్టిని తీసి పుష్కర పనులను అంగ రంగ వైభవంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ గోదావరి పుష్కరాలు 2027 కు మూడు విడతలుగా పనులను శ్రీకారం చుట్టామని తెలిపారు. అందులో భాగంగా తొలి విడుత పనులు రు. 46.65 కోట్లు రాష్ట్ర ప్రభుత్వం నిధులను కేటాయించిందని పేర్కొన్నారు. రెండో విడత పనులు రు. 1.75 కోట్లు,మూడో విడత పనులు రు. 60 లక్షలు మొత్తం రు.49కోట్లతో ఈ పుష్కర ఘాట్ పనులు కొనసాగుతాయని తెలిపారు. వచ్చే ఈడాది మార్చ్ నెల లోపు ఈ పనులన్నీ పూర్తి కానున్నాయని వెల్లడించారు. మొదట భద్రాచలంలో పుష్కర ఘాట్ పనులు, అనంతరం దుమ్ముగూడెం మండలంలో పర్ణశాల, బూర్గంపాడు మండలంలో మోతే పట్టి నగర్ ప్రాంతాలలో ఘాట్ పనులు కొనసాగుతాయన్నారు.చివరగా ములుగు జిల్లాలోని చిన్నరావిగూడెం, రామానుజావరం, రామచంద్రా పురం ప్రాంతాలలో పుష్కర ఘాట్ పనులు జరగనున్నాయని తెలిపారు. అనంతరం భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు మాట్లాడుతూ తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల సరిహద్దుల్లో వచ్చే ఏడాది 2027 జూన్, జూలై నెలలో నిర్వహించే గోదావరి పుష్కరాల భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా పనులు నిర్వహించాలని అధికారులకు సూచించారు. సరిహద్దు ప్రాంతాలైన వాజేడు, వెంకటాపురం ప్రాంతాలలో ఈ పుష్కర ఘాట్ పనులు కొనసాగుతాయని పేర్కొన్నారు. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయం అభివృద్ధి మరమ్మత్తు పనులు రు. 351 కోట్లతో కొనసాగుతున్నాయని అన్నారు. ప్రతిరోజు జరుగుతున్న దేవాలయ మరమ్మత్తు పనులపై జిల్లా కలెక్టర్ అంకిత్, అధికారులు సమీక్షిస్తూ పనులు వేగవంతంగా చేపడుతునట్లు తెలిపారు. అదేవిధంగా గోదావరి పుష్కర పనులు సకాలంలో పూర్తిచేసేలా వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పని చేయాలన్నారు. ముఖ్యంగా ఆర్ అండ్ బి అధికారులు భద్రాచలం కరకట్ట ప్రాంతంలో సర్వీస్ రోడ్డు పూర్తిస్థాయిలో ఏర్పాటు చేసేలా ప్రణాళిక చేపట్టి చర్యలు చేపట్టాలన్నారు. అదేవిధంగా పుష్కరాలకు వచ్చే భక్తులకు సౌకర్యార్థం స్నానాల ఘాట్, మరుగుదొడ్లు తదితర వసతులన్నీ పకడ్బందీగా ఏర్పాటు చేయాలని ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. భద్రాచలం ప్రాంతాన్ని కంటికి రెప్పలా తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం కాపాడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం టెంపుల్ ఈ.వో దామోదర్ రావు, మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, ఇరిగేషన్ సీ.ఈ శ్రీనివాస్ రెడ్డి,ఎస్.ఈ మహేశ్వర రావు, డీ.ఈ సబ్ డివిజన్ -1 భాగ్యరాజ్ రాథోడ్,ఈ.ఈ జానీ, భద్రాచలం సర్పంచ్ పునేం కృష్ణ, పంచాయతీ ఈ.వో శ్రీనివాస్,తహసీల్దార్ రవి,వార్డు సభ్యులు సుబ్బా రావు, స్థానికులు భోగాల శ్రీనివాస్ రెడ్డి, బుడగం శ్రీనివాస్,ఏ.ఈ.ఈ రవితేజ తదితరులు పాల్గొన్నారు.

# భీమేశ్వర స్వామి ఆలయంలో మంత్రి పొన్నం ప్రభాకర్, విప్ ఆది శ్రీనివాస్ ప్రత్యేక పూజలు







-తెలంగాణ రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని స్వామివారిని వేడుకున్న మంత్రి
-ఘనంగా పూర్ణకుంభ స్వాగతం పలికిన ఆలయ అర్చకులు

వేములవాడ, ఆగస్టు,29, తెలంగాణ పత్రిక.
రాజరాజేశ్వర స్వామి వారి అనుబంధ ఆలయమైన శ్రీ భీమేశ్వర స్వామి దేవస్థానంలో రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ తో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆలయ ప్రాంగణానికి చేరుకున్న మంత్రి పొన్నం ప్రభాకర్ కి, విప్ ఆది శ్రీనివాస్ కి అర్చకులు, వేద పండితులు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు.అనంతరం ఆలయంలో స్వామివారికి శాస్త్రోక్తంగా ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. పూజా కార్యక్రమాల అనంతరం వేద పండితులు వారికి వేదాశీర్వచనం చేయగా, ఆలయ డిప్యూటీ ఈవో ప్రతాప నవీన్ కుమార్ స్వామివారి శేషవస్త్రం, లడ్డూ ప్రసాదాలను అందజేశారు.తెలంగాణ సుభిక్షంగా ఉండాలనేదే ఆకాంక్ష: మంత్రి పొన్నం ప్రభాకర్.ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మీడియాతో మాట్లాడుతూ...కొత్తకొండ వీరభద్ర స్వామి వారి నక్షత్రమాల ధరించిన అనంతరం వేములవాడ శ్రీ భీమేశ్వర స్వామి వారిని దర్శించుకోవడం ఎంతో సంతోషంగా ఉంది. తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో సుభిక్షంగా వర్ధిల్లాలని, ఎలాంటి కరువు కాటకాలు లేకుండా ప్రజలంతా పాడిపంటలతో, ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో జీవించాలని స్వామివారిని మనస్ఫూర్తిగా ప్రార్థించాను.అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ పర్యవేక్షకులు శ్రీనివాస్ శర్మ, పిఆర్ఓ పెరిక శ్రీనివాస్, ఆలయ ఉద్యోగులు, అర్చక బృందం, వేద పండితులు మరియు స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# బాల్య వివాహాలు నిర్మూలన మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా విద్యార్థులకు అవగాహన

భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక ఆగష్టు 29

జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో కొత్తగూడెం పట్టణంలోని కూలీ లైన్ జెడ్పీ హైస్కూల్ లో శనివారం విద్యార్థులకు బాల్య వివాహాలు మాదక ద్రవ్యాల దుష్ప్రభావాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థకు చెందిన నల్సా ఆశ న్యాయ సహాయ యూనిట్ ప్యానల్ అడ్వకేట్లు గాజుల రామ మూర్తి, షాజహాన్ పర్వీన్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. గాజుల రామ మూర్తి మాట్లాడుతూ బాల్య వివాహాలు బాలల భవిష్యత్తుపై తీవ్ర ప్రభావం చూపుతాయని, బాల్య వివాహాల వల్ల విద్యకు దూరమవడంతో పాటు శారీరక, మానసిక సమస్యలు



తలెత్తే అవకాశం ఉందని వివరించారు. బాల్య వివాహాల నిరోధక చట్టం గురించి విద్యార్థులకు అవగాహన కల్పిస్తూ, బాల్య వివాహాలు జరుగు తున్నట్లు తెలిసినప్పుడు సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని సూచించారు. షాజహాన్ పర్వీన్ మాట్లాడుతూ మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే అనర్థాలు, విద్యార్థుల ఆరోగ్యం, చదువు, కుటుంబ జీవితం భవిష్యత్తుపై వాటి ప్రభావాన్ని వివరించారు. మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని, చెడు స్నేహాలకు లోనుకాకుండా తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సూచనలు పాటించాలని విద్యార్థులకు సూచించారు. విద్యార్థులు తమ హక్కులు, చట్టపరమైన రక్షణలు న్యాయ సహాయ సేవల గురించి తెలుసుకోవడం ఎంతో అవసరమని న్యాయవాదులు పేర్కొన్నారు. అవసరమైన వారికి ఉచిత న్యాయ సహాయం అందుబాటులో ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు మెండు రాజమల్లు, పెసరమిల్లి నాగేశ్వర రావు, పారా లీగల్ వాలంటరి,షానాజ్ బేగం, స్కూల్ హెడ్మాస్టర్ లాలు, టీచర్ దేవీలాల్ విద్యార్థినిలు పాల్గొన్నారు.

# వేములవాడలో రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలు

-రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలను విజయవంతం చేయాలి

-రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

వేములవాడ, ఆగస్టు,29, తెలంగాణ పత్రిక.

క్రీడలను ప్రోత్సహించడంతో పాటు గ్రామీణ ప్రాంతాల్లోని ప్రతిభను వెలికితీయడమే లక్ష్యంగా వేములవాడలో రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలు నిర్వహించనున్నట్లు రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలిపారు. సెప్టెంబర్ 26 నుంచి 29 వరకు అండర్ 20 బాలుర, అండర్ 16 బాలికల విభాగంలో నాలుగు రోజుల పాటు కబడ్డీ పోటీలు జరగనున్నట్లు వెల్లడించారు.శనివారం వేములవాడ పట్టణంలో నిర్వహించిన మీడియా సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్రంలోని 33 జిల్లాలతో పాటు హైదరాబాద్‌ను రెండు జట్లుగా పరిగణించి మొత్తం 34 బాలుర, 34 బాలికల జట్లు పోటీల్లో పాల్గొంటాయని తెలిపారు. ఒక్కో జట్టులో 14 మంది క్రీడాకారులతో పాటు ఇద్దరు అధికారులను కలుపుకొని సుమారు 1,358 మంది ఈ టోర్నమెంట్‌లో పాల్గొంటారని చెప్పారు...ఇప్పటికే వేములవాడలో రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీలను విజయవంతంగా నిర్వహించామని, అదే స్ఫూర్తితో



కబడ్డీ పోటీలను కూడా పండుగ వాతావరణంలో నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు పేర్కొన్నారు. క్రీడాకారులకు మెరుగైన వసతి, భోజన సౌకర్యాలు కల్పించడంతో పాటు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రత్యేక కమిటీలను ఏర్పాటు చేయాలని సూచించారు. స్టేజ్, గ్రౌండ్, భోజన, వసతి, ప్రోటోకాల్ తదితర కమిటీలను ఏర్పాటు చేసి జిల్లా కబడ్డీ అసోసియేషన్, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని అన్నారు.యువత క్రీడల వైపు మళ్లేలా ప్రోత్సహించడంతో పాటు, గ్రామీణ క్రీడల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసి జాతీయ స్థాయికి తీసుకెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి క్రీడలకు ప్రాధాన్యత ఇస్తూ స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేయడంతో పాటు సీఎం కప్ ద్వారా గ్రామీణ, మండల, జిల్లా స్థాయిలో వివిధ క్రీడా పోటీలు నిర్వహిస్తున్నారని తెలిపారు.కబడ్డీ పోటీలకు రాష్ట్ర క్రీడా శాఖ మంత్రి శ్రీహరితో పాటు మంత్రులు పొన్నం ప్రభాకర్, శ్రీధర్‌బాబు లను ఆహ్వానించినట్లు తెలిపారు. క్రీడల ద్వారా యువత శారీరక దారుఢ్యాన్ని పెంపొందించుకోవడంతో పాటు చెడు వ్యసనాలకు దూరంగా ఉండే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు.గతంలో వేములవాడ ప్రాంతంలో వాలీబాల్, ఖోఖో, కబడ్డీ వంటి గ్రామీణ క్రీడలకు మంచి ఆదరణ ఉండేదని, వాటిని మరింత ప్రోత్సహించేందుకు క్రీడా ప్రేమికులు ముందుకు రావాలని ఆది శ్రీనివాస్ కోరారు. రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలను విజయవంతం చేయడంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, క్రీడా సంఘాలు, క్రీడాభిమానులు, మీడియా ప్రతినిధులు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.వేములవాడలో నాలుగు రోజుల పాటు సుమారు 1,358 మంది క్రీడాకారులు, కోచ్‌లు, పీఈటీలు, పీడీలు పాల్గొనడంతో పట్టణంలో క్రీడా పండుగ వాతావరణం నెలకొంటుందని ఆయన అన్నారు. ఈ పోటీలను విజయవంతం చేసి వేములవాడకు రాష్ట్రస్థాయిలో మంచి గుర్తింపు తీసుకురావాలని పిలుపునిచ్చారు.

# అర్హులైన ప్రతి కుటుంబానికి సంక్షేమ ఫలాలు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

-ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్

-స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీ సురేష్ కుమార్ షట్కర్

కామారెడ్డి ,ఆగస్టు 29, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి నియోజకవర్గం దోమకొండ మండల కేంద్రంలోనిరెడ్డి సంఘం ఫంక్షన్ హాల్లో నూతనంగా మంజూరైన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ , జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ కుమార్ షట్కర్ ముఖ్య అతిథులుగా హాజరై అర్హులైన లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను అందజేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పేదలు, బలహీన వర్గాల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోంది. అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ పథకాల ఫలాలు అందించాలనే లక్ష్యంతో స్మార్ట్ రేషన్ కార్డుల జారీ ప్రక్రియ చేపట్టాం. ఈ రేషన్ కార్డుల ద్వారా ప్రజలకు నిత్యావసర సరుకులు సులభంగా అందడంతో పాటు, ప్రభుత్వం అమలు చేస్తున్న పలు సంక్షేమ పథకాలకు అర్హత పొందే అవకాశం కలుగుతుంది.అని తెలిపారు.



ప్రజల అవసరాలను గుర్తించి కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీలు, ఇందిరమ్మ ఇళ్లు, రైతు సంక్షేమ కార్యక్రమాలు, మహిళా సాధికారత పథకాలు, యువతకు ఉపాధి అవకాశాలు వంటి అనేక అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తోంది. పేదల ముఖంలో చిరునవ్వు చూడడమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం అని పేర్కొన్నారు. కామారెడ్డి నియోజకవర్గ అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. రోడ్లు, విద్య, వైద్యం, సాగునీరు, మౌలిక వసతుల అభివృద్ధికి పెద్ద ఎత్తున నిధులు కేటాయిస్తూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నాం.అని షబ్బీర్ అలీ తెలిపారు. ఈ సందర్భంగా జహీరాబాద్ ఎంపీ సురేష్ కుమార్ షట్కర్ గారు మాట్లాడుతూ. ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యం. అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు చేరేలా ప్రభుత్వం పారదర్శకంగా పనిచేస్తోంది. స్మార్ట్ రేషన్ కార్డుల ద్వారా పేద కుటుంబాలకు మరింత మెరుగైన సేవలు అందనున్నాయి. అని అన్నారు. కేంద్రం మరియు రాష్ట్ర స్థాయిలో ప్రజలకు ఉపయోగపడే పథకాలను సమన్వయంతో అమలు చేయడానికి కృషి చేస్తున్నాం. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి, రైతుల సంక్షేమం, యువత భవిష్యత్తు కోసం కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం పనిచేస్తోంది.అని ఎంపీ తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఐరేని నర్సయ్య, మాజీ డీసీసీ అధ్యక్షులు కైలాస్ శ్రీనివాస్, మార్కెట్ కమిటీ చైర్మన్ రాజు, మండల అధ్యక్షులు ఆశబోయిన శ్రీనివాస్, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు బాలరాజ్, ఎస్టి సెల్ జిల్లా అధ్యక్షులు రెడ్డి నాయక్, మాజీ జడ్పీటీసీ తిరుమల్ గౌడ్, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు వినీత్, గ్రామ అధ్యక్షులు మధు, మాజీ సర్పంచ్ నల్లపు అంజలి శ్రీనివాస్, డీసీసీ ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్, అబ్రబోయిన స్వామి, గోపాల్ రెడ్డి, సిద్దారంలు, ఈశ్వర్ గౌడ్, లింగం, సాయిలు, కవిత, శ్రీహరి, నరేష్ రెడ్డి, శంకర్ రెడ్డి, సంజీవ్, రామస్వామి గౌడ్, సిద్ధారెడ్డి, బాపురెడ్డి, అంజం, జగ్గారెడ్డి, ముత్తాగౌడ్, నర్సింలు, బాలరాజ్, పాత్రికేయ మిత్రులు, మహిళలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## 6 గ్యారంటీలు 420 హామీలు 1000 రోజుల్లో అమలు కావడం లేదు బీఆర్ఎస్ ధ్వజం

జగిత్యాల, ఆగస్టు 29 (తెలంగాణ పత్రిక):

జగిత్యాల జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జగిత్యాల నియోజకవర్గ స్థాయి కార్యకర్తల సమావేశంలో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాటిపర్తి జీవన్ రెడ్డి బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు జగిత్యాల జిల్లా పరిషత్ మాజీ ఛైర్పర్సన్ దావ వసంతసురేష విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావటానికి చేసిన వాగ్దానాలు ఆరు గ్యారంటీలు 420 హామీలు 1000 రోజులు గడుస్తున్న అమలు చేయడం లేదని ధ్వజమేత్తారు. గత ఎన్నికల్లో ప్రజలను ఆశల పల్లకిలో ఊరేగించి అధికారంలోకి వచ్చారని మండిపడ్డారు. కేసీఆర్ అమలు చేసిన పథకాల సైతం అమలు చేయకపోవడం రేవంత్రెడ్డి వైఫల్యానికి నిదర్శనమని తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర అధి నాయకత్వం పిలుపు మేరకు కాంగ్రెస్ పార్టీ వైఫల్యాలను ఎండగట్టాలని పిలుపునిస్తున్నామని తెలిపారు. మున్సిపల్ భూమిని పెట్రోల్ బంక్ పేరిట ఆక్రమించిన భూమిని కాపాడాల్సిన బాధ్యత ఎమ్మెల్యేకు లేదా అని నిలదీశారు. ప్రభుత్వ భూములు కాపాడడం ఎమ్మెల్యే బాధ్యత కాదా అని



ప్రశ్నించారు.

# మేజర్ ధ్యాన్‌చంద్ స్ఫూర్తితో క్రీడలను ప్రోత్సహించాలి

-ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణంలో క్రీడల పాత్ర కీలకం

-కామారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ విక్టర్



కామారెడ్డి, ఆగస్టు 29,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



మేజర్ ధ్యాన్‌చంద్ జయంతిని పురస్కరించుకొని జాతీయ క్రీడా దినోత్సవాన్ని శనివారం కామారెడ్డి జిల్లా దోమకొండ కోటలో జిల్లా యువజన క్రీడల శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. దోమకొండ విలేజ్ డెవలప్‌మెంట్ కమిటీ సహకారంతో నిర్వహించిన ఈ కార్యక్రమానికి జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) విక్టర్, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ఎన్.వై. గిరి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ విక్టర్ మాట్లాడుతూ, మేజర్ ధ్యాన్‌చంద్ దేశానికి అందించిన క్రీడా సేవలు, ఆయన సాధించిన విజయాలు నేటి యువతకు స్ఫూర్తిదాయకమని అన్నారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ చురుకుగా పాల్గొనాలని సూచించారు. క్రీడలు శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసాన్ని, క్రమశిక్షణను, పట్టుదలను పెంపొందిస్తాయని పేర్కొన్నారు. యువతలో క్రీడా ప్రతిభను గుర్తించి ప్రోత్సహించేందుకు ప్రభుత్వం క్రీడా కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లోని విద్యార్థులు, యువత తమలోని క్రీడా ప్రతిభను వెలికితీసుకొని జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించేలా కృషి చేయాలని అదనపు కలెక్టర్ పిలుపునిచ్చారు. ప్రతి ఒక్కరూ ప్రతిరోజూ కొంత సమయం క్రీడలకు కేటాయించి ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవాలని సూచించారు. అనంతరం మేజర్ ధ్యాన్‌చంద్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి, జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా విద్యార్థులు, యువతీ యువకులకు వివిధ క్రీడా పోటీలు నిర్వహించారు. పోటీల్లో ప్రతిభ కనబరిచి విజయం సాధించిన క్రీడాకారులకు బహుమతులు అందజేసి సత్కరించారు. ఈ కార్యక్రమంలో దోమకొండ ట్రస్ట్ ప్రతినిధి కామినేని అనిల్, జిల్లా యువజన మరియు క్రీడల అధికారి రంగ వెంకటేశ్వర్ గౌడ్, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి, దోమకొండ కోట మేనేజర్ బాబ్జీ, ఎస్‌జీఎఫ్ కార్యదర్శి శ్రీధర్, వ్యాయామ ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు, యువతీ యువకులు, క్రీడాభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## త్రివేణి లో జాతీయ క్రీడా దినోత్సవం వేడుకలు

స్థానిక లక్ష్మీదేవి పల్లిలో గల త్రివేణి పాఠశాల ప్రాంగణంలో హాకీ క్రీడాకారుడు మేజర్ ధ్యాన చంద్ వి జన్మదినని పురస్కరించుకొని జాతీయ క్రీడా దినోత్సవం లో భాగంగా వారి చిత్ర పటానికి పూలమాలేశారు. భారతదేశం కి చెందిన గొప్ప హాకీ క్రీడాకారుడు. ఆయనను హాకీ మాంత్రికుడని ప్రపంచవ్యాప్తంగా గౌరవిస్తారు. ఆయన అద్భుతమైన ఆటతీరు. భారతదేశానికి హాకీలో ప్రపంచ ఖ్యాతి తీసుకొచ్చింది. త్రివేణి విద్య సంస్థల డైరెక్టర్ గొల్లపూడి జగదీష్ మాట్లాడుతూ ప్రతిభ ఒకటే విజయాన్ని ఇవ్వదు.నిరంతర సాదన, క్రమశిక్షణ, పట్టుదల, దేశం పట్ల ప్రేమ ఉంటేనే గొప్ప విజయం సాధించగలం. అందుకే మేజర్ ధ్యాన్ చంద్ భారత్ క్రీడ చరిత్రలో ఎప్పటికీ మరువలేని హాకీ మాంత్రికుడిగా నిలిచిపోయారు. ధ్యానచంద్ భారత్ హాకీ జట్టులో ఆటగాడిగా ఎదిగారు.1928,1932,1936, ఒలంపిక్ క్రీడల్లో భారతదేశానికి బంగారు పతకం సాధించడంలో ప్రధాన పాత్ర పోషించారు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో త్రివేణి పాఠశాల సిఆర్ ఓ కాట్రగడ్డ మురళి కృష్ణ, ప్రిన్సిపాల్ వి. సూర్యనారాయణమూర్తి, శ్రీనివాస్ సింగ్, నేతాజీ,వైస్ ప్రిన్సిపాల్ సౌజన్య ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పీఈటీలు పాల్గొన్నారు.

# రక్తదానానికి ముందుకు రావడం అభినందనీయం

-రక్తానికి ప్రత్యామ్నాయ మార్గాలు లేవు
-ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు

కామారెడ్డి, ఆగస్టు 29, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



రక్తానికి ప్రత్యామ్నాయ మార్గాలు లేవని, మానవతా దృక్పథంతో రక్తదానానికి ముందు రావాలని ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్, రెడ్ క్రాస్ కామారెడ్డి జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు పిలుపునిచ్చారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ప్రైవేట్ వైద్యశాలలో ఆపరేషన్ నిమిత్తమై లక్ష్మీబాయి (42) కి బి పాజిటివ్ రక్తం అవసరం కావడంతో వారికి కావలసిన రక్తాన్ని మానవతా దృక్పథంతో ముందుకు వచ్చి దాసరి కార్తీక్ సకాలంలో అందజేయడం జరిగిందని రక్తదానం ప్రాణదానంతో సమానమని రక్తదాత కార్తీక్ అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఐవిఎఫ్ సేవాదళ్ నిజామాబాద్ జిల్లా అధ్యక్షులు సాయి కృష్ణ,టెక్నీషియన్లు పాల్గొన్నారు.

## రెండు మండలాల్లో “ఆదివాసీ మార్చ్ “తుడుం దెబ్బ కర పత్ర ఆవిష్కరణ



వెంకటాపురం ఆగస్టు 29. తెలంగాణ పత్రిక. :

ఏజెన్సీ ప్రాంతంలోని ఆదివాసీల సమస్యల పరిష్కారం కోసం ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 7వ తేదీన ములుగు జిల్లా ఏటూరు నాగారం ఐటీడీఏ కార్యాలయం ముట్టడి కార్యక్రమం నిర్వహించనున్నట్లు తుడుం దెబ్బ మండల అధ్యక్షులు తుర్స చంటి దొర తెలిపారు. ఈ కార్యక్రమానికి సంబంధించి వాజేడు, వెంకటాపురం మండలాల్లో ఆదివాసీ మార్చ్ కరపత్ర ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించనున్నారు. కరపత్ర ఆవిష్కరణ కార్యక్రమానికి ఆదివాసి అస్తిత్వం గురించి నిరంతరం ఆదివాసి సమస్యలపై పోరాటాలు చేస్తున్న యంగ్ డైనమిక్ లీడర్ ఆదివాసి హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మైపతి అరుణ్ కుమార్ ఆగస్టు 31వ తేదీన హాజరుకానున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా తుడుం దెబ్బ మండల అధ్యక్షులు తురస చంటి దొర మాట్లాడుతూ.. లంబాడీలను ఎస్టీ జాబితా నుండి తొలగించాలని, ఏజెన్సీ ప్రాంతంలో 1/70 చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని అన్నారు. పీసా చట్టాన్ని పూర్తిస్థాయిలో అమలు చేయాలని జీవో నంబర్ 3ను పునరుద్ధరించాలని అయన అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పోలీస్ శాఖలో విడుదల చేసే నోటిఫికేషన్లలో ఏజెన్సీ ప్రాంత ఆదివాసీ నిరుద్యోగులకు 75 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని కోరారు. అంగన్వాడీ కేంద్రాల్లో ఆదివాసీ మహిళలకు టీచర్/ఆయా పోస్టుల్లో తగిన రిజర్వేషన్ ప్రకారం నియమించాలని అన్నారు. ఆదివాసీల హక్కులు, ఉద్యోగ అవకాశాలు, చట్టాల అమలు కోసం నిర్వహిస్తున్న ఈ ఆదివాసీ మార్చ్‌ను విజయవంతం చేయడానికి వాజేడు, వెంకటాపురం మండలాల ఆదివాసీ యువత, యువకులు, ప్రజలు ఆగస్టు 31న జరిగే కరపత్ర ఆవిష్కరణ కార్యక్రమానికి అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని తుడుం దెబ్బ మండల అధ్యక్షులు తుర్స చంటి దొర విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమానికి ప్రధాన కార్యదర్శి తాటి సురేష్, ఉపాధ్యక్షులు మట్టి రమేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ సోడి శ్రీను, కోశాధికారి కంతి సురేంద్ర,మండల సభ్యులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ క్రీడ దినోత్సవం

-క్రీడలతో విద్యార్థుల్లో ఉత్సాహం

తానూర్:29ఆగస్టు(తెలంగాణ పత్రిక)



మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో ప్రైవేట్ పాఠశాలలో జాతీయ క్రీడా దినోత్సవం శనివారం నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు విద్యార్థులు హాకీ మాంత్రికుడు ధ్యాన్ చంద్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా భోసిశ్రీ సరస్వతి శిశు మందిర్ పాఠశాలలో ధ్యాన్‌చంద్ జయంతిని పురస్కరించుకుని విద్యార్థులకు వివిధ ఆటల పోటీలు నిర్వహించారు. పాఠశాల ఆచార్యులు జె. చంద్రకాంత్ మాట్లాడుతూ క్రీడల ప్రాధాన్యతను వివరించారు. అనంతరం విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఆచార్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# త్రివేణి లో జాతీయ క్రీడా దినోత్సవం వేడుకలు

భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక ఆగష్టు 29





స్థానిక లక్ష్మీదేవి పల్లిలో గల త్రివేణి పాఠశాల ప్రాంగణంలో హాకీ క్రీడాకారుడు మేజర్ ధ్యాన చంద్ వి జన్మదినని పురస్కరించుకొని జాతీయ క్రీడా దినోత్సవం లో భాగంగా వారి చిత్ర పటానికి పూలమాలేశారు. భారతదేశం కి చెందిన గొప్ప హాకీ క్రీడాకారుడు. ఆయనను హాకీ మాంత్రికుడని ప్రపంచవ్యాప్తంగా గౌరవిస్తారు. ఆయన అద్భుతమైన ఆటతీరు. భారతదేశానికి హాకీలో ప్రపంచ ఖ్యాతి తీసుకొచ్చింది. త్రివేణి విద్య సంస్థల డైరెక్టర్ గొల్లపూడి జగదీష్ మాట్లాడుతూ ప్రతిభ ఒకటే విజయాన్ని ఇవ్వదు.నిరంతర సాదన, క్రమశిక్షణ, పట్టుదల, దేశం పట్ల ప్రేమ ఉంటేనే గొప్ప విజయం సాధించగలం. అందుకే మేజర్ ధ్యాన్ చంద్ భారత్ క్రీడ చరిత్రలో ఎప్పటికీ మరువలేని హాకీ మాంత్రికుడిగా నిలిచిపోయారు. ధ్యానచంద్ భారత్ హాకీ జట్టులో ఆటగాడిగా ఎదిగారు. 1928,1932,1936, ఒలంపిక్ క్రీడల్లో భారత దేశానికి బంగారు పతకం సాధించడంలో ప్రధాన పాత్ర పోషించారు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో త్రివేణి పాఠశాల సిఆర్ ఓ కాట్రగడ్డ మురళి కృష్ణ, ప్రిన్సిపాల్ వి. సూర్యనారాయణమూర్తి, శ్రీనివాస్ సింగ్, నేతాజీ,వైస్ ప్రిన్సిపాల్ సౌజన్య ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పీఈటీలు పాల్గొన్నారు.

# రైతుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

-ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్

కామారెడ్డి, ఆగస్టు 29,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)







కామారెడ్డి నియోజకవర్గంలోని దోమకొండ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమం శనివారం ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్, జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ కుమార్ షట్కర్ ముఖ్య అతిథులుగా హాజరై నూతన పాలకవర్గానికి శు భాకాంక్షలు తెలిపారు. నూతన ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్‌గా చంద్రయ్యగారి అనంతరెడ్డి ప్రమాణ స్వీకారం చేయగా, పాలకవర్గ సభ్యులు కూడా బాధ్యతలు స్వీకరించారు. అనంతరం చైర్మన్‌తో పాటు నూతన పాలకవర్గ సభ్యులను షబ్బీర్ అలీ, ఎంపీ సురేష్ కుమార్ షట్కర్ అభినందించారు. రైతులకు అండగా ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘలు పనిచేయాలి

**ఈ సందర్భంగా మహమ్మద్ అలీ షబ్బీర్ మాట్లాడుతూ..**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. రైతుల ఆర్థిక స్థితిగతులు మెరుగుపడితేనే గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు. రైతులకు పంట రుణాలు, నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, ఇతర వ్యవసాయ సేవలు సకాలంలో అందేలా సింగిల్ విండోలు సమర్థవంతంగా పనిచేయాలని సూచించారు. సహకార సంఘాలు కేవలం రుణాల పంపిణీకి మాత్రమే పరిమితం కాకుండా రైతులకు అవసరమైన అన్ని రకాల సేవలను అందించే కేంద్రాలుగా అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. రైతుల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం రైతు భరోసా, పంట రుణమాఫీ, ఉచిత విద్యుత్, రైతు బీమా, సాగునీటి వనరుల అభివృద్ధి తదితర కార్యక్రమాలను అమలు చేస్తోందని షబ్బీర్ అలీ తెలిపారు. రైతులకు మెరుగైన మార్కెటింగ్ సదుపాయాలు కల్పించడంతో పాటు వ్యవసాయ రంగాన్ని మరింత బలోపేతం చేయడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు.

**కామారెడ్డి అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత**

కామారెడ్డి నియోజకవర్గంలో విద్య, వైద్యం, రహదారులు, తాగునీరు, వ్యవసాయం తదితర రంగాల్లో అభివృద్ధి పనులను వేగవంతం చేస్తున్నామని షబ్బీర్ అలీ తెలిపారు. ప్రతి గ్రామానికి అభివృద్ధి ఫలాలు అందేలా ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తోందన్నారు. దోమకొండ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం నూతన చైర్మన్ అనంతరెడ్డిని అభినందించిన ఆయనరైతులు తమపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకోవాలని సూచించారు. ఎలాంటి రాజకీయ భేదాలు లేకుండా ప్రతి రైతుకు సమానంగా సేవలందిస్తూ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలను మరింత బలోపేతం చేయాలని కోరారు.

**జహీరాబాద్ ఎంపీ సురేష్ కుమార్ షట్కర్ మాట్లాడుతూ..**

రైతుల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందన్నారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని, కొంత ఆలస్యం జరిగినా ఇచ్చిన మాటను తప్పకుండా నిలబెట్టుకుంటామని స్పష్టం చేశారు. రైతులకు అవసరమైన విత్తనాలు, ఎరువులు తదితర వ్యవసాయ సామగ్రి సకాలంలో అందేలా ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల చైర్మన్లు, పాలకవర్గాలు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. రైతులు చిన్నచిన్న అవసరాల కోసం అధికారుల కార్యాలయాల చుట్టూ తిరగకుండా గ్రామస్థాయిలోనే సహకార సంఘాల ద్వారా సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ డీసీసీ అధ్యక్షులు కైలాస్ శ్రీనివాస్, యువజన కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు మహమ్మద్ ఇలియాస్, మాజీ డీసీసీబీ మార్కెట్ కమిటీ చైర్మన్ రాజు, దోమకొండ సర్పంచ్ ఐరేని నరసయ్య , ఆశ పోయిన శ్రీనివాస్ ,కాంగ్రెస్ నాయకులు నరేందర్ రెడ్డి, భీంరెడ్డి, గూడెం శ్రీనివాస్ రెడ్డి, తిరుమల గౌడ్, ఇరేని సందీప్, అంతంపల్లి సుధాకర్ రెడ్డి , అబ్బర బోయిన స్వామి , రామస్వామి గౌడ్ , రెడ్డి నాయక్, భూమనీ బాలరాజ్, బల్యాల సుదర్శన్, లింగారెడ్డి, కవిత, నౌసి లాల్ నాయక్ , అంకం కృష్ణారావు, శ్రీకాంత్, రాకేష్ రెడ్డి, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు వినీత్, గ్రామ అధ్యక్షులు మధు, మాజీ సర్పంచ్ నల్లపు అంజలి శ్రీనివాస్, గోపాల్ రెడ్డి, సిద్దారంలు, ఈశ్వర్ గౌడ్, లింగం, సాయిలు, శ్రీహరి, నరేష్ రెడ్డి, శంకర్ రెడ్డి, సంజీవ్, రామస్వామి గౌడ్, సిద్ధారెడ్డి, బాపురెడ్డి, అంజం, జగ్గారెడ్డి, ముత్తాగౌడ్, నర్సింలు, బాలరాజ్, పాత్రికేయ మిత్రులు, మహిళలు, గ్రామస్థులు పాల్గొన్నారు వివిధ సొసైటీల చైర్మన్లు, సర్పంచులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, రైతులు, మహిళలు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రైతుల అభ్యున్నతే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యం

-యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణానికి రూ.200 కోట్లు మంజూరు
-ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ

కామారెడ్డి ,ఆగస్టు 29 (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



కామారెడ్డి నియోజకవర్గం బిక్కనూర్ మండలం రామేశ్వరం పల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకారోత్సవం శనివారం ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమానికి ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ , జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ కుమార్ షట్కర్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతన సింగిల్ విండో చైర్మన్‌గా బద్దం ఇంద్రకరణ్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేయగా, పాలకవర్గ సభ్యులు కూడా బాధ్యతలు స్వీకరించారు. అనంతరం నూతన చైర్మన్, పాలకవర్గ సభ్యులను నాయకులు అభినందించారు. రైతుల ఆర్థిక అభివృద్ధికి ఋణాలు కీలకం: షబ్బీర్ అలీగారు.. ఈ సందర్భంగా ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందన్నారు. రైతు బలపడితేనే గ్రామీణ ఆర్థిక వ్యవస్థ పటిష్టంగా మారుతుందని పేర్కొన్నారు. వ్యవసాయ రంగానికి వెన్నెముకగా ఉన్న రైతులకు అండగా నిలవడమే ప్రభుత్వ లక్ష్యం. రైతులకు అవసరమైన పంట రుణాలు, నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, వ్యవసాయ సేవలు సకాలంలో అందేలా సహకార సంఘాలు మరింత సమర్థవంతంగా పనిచేయాలి అని సూచించారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘలు కేవలం రుణాలు ఇచ్చే సంస్థలుగా కాకుండా రైతుల సమస్యలకు పరిష్కారం చూపే కేంద్రాలుగా మారాలని అన్నారు. గ్రామీణ ప్రాంత రైతులకు నేరుగా సేవలు అందించడంలో నూతన పాలకవర్గాలు బాధ్యతగా వ్యవహరించాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం రైతు భరోసా, పంట రుణమాఫీ, ఉచిత విద్యుత్, రైతు బీమా, సాగునీటి వనరుల అభివృద్ధి వంటి అనేక కార్యక్రమాలను అమలు చేస్తోందని తెలిపారు. రైతులకు మెరుగైన మార్కెట్ సదుపాయాలు కల్పించడం, గ్రామీణ మౌలిక వసతులను అభివృద్ధి చేయడం, వ్యవసాయ రంగాన్ని మరింత బలోపేతం చేయడం ప్రభుత్వ ప్రాధాన్యత అని చెప్పారు. కామారెడ్డి నియోజకవర్గ అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని షబ్బీర్ అలీ తెలిపారు. నియోజకవర్గానికి యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ అండ్ కాలేజ్ నిర్మాణానికి రూ.200 కోట్లు మంజూరు అయ్యాయని, దీనిని బిక్కనూర్ ప్రాంతంలో ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు.విద్య, వైద్యం, రహదారులు, తాగునీరు, వ్యవసాయం వంటి రంగాల్లో అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేస్తున్నామని, అభివృద్ధి ఫలాలు ప్రతి గ్రామానికి చేరేలా ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. నూతన ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ బద్దం ఇంద్రకరణ్ రెడ్డిని అభినందించిన షబ్బీర్ అలీ, రైతులు ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకోవాలని సూచించారు. రాజకీయాలకు అతీతంగా ప్రతి రైతుకు సమాన సేవలు అందిస్తూ సంఘాన్ని ఆర్థికంగా బలోపేతం చేయాలని ఆకాంక్షించారు. జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ కుమార్ షట్కర్ గారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల సంక్షేమానికి కట్టుబడి పనిచేస్తోందన్నారు. రైతుల జీవితాల్లో మార్పు తీసుకురావడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తోంది. కొంత ఆలస్యం కావచ్చు కానీ ప్రజలకు ఇచ్చిన మాటను తప్పకుండా నిలబెట్టుకుంటుంది అని అన్నారు. గత ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టిందని విమర్శించారు. 16 వేల కోట్ల మిగులు బడ్జెట్‌తో ఉన్న తెలంగాణను దాదాపు రూ.8 లక్షల కోట్ల అప్పుల భారంలోకి తీసుకెళ్లారు. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్థిక పరిస్థితులను చక్కదిద్దుకుంటూ ప్రజా సంక్షేమ పాలన అందిస్తోందిఅని పేర్కొన్నారు. రైతులకు అవసరమైన ఎరువులు, విత్తనాలు సకాలంలో అందించడంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘలచైర్మన్లు కీలక పాత్ర పోషించాలని సూచించారు. రైతులు కార్యాలయాల చుట్టూ తిరగకుండా గ్రామస్థాయిలోనే సేవలు అందించేలా సహకార సంఘాలు పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి బద్దం ఇంద్రకరణ్ రెడ్డి, మాజీ డీసీసీ అధ్యక్షులు కైలాస్ శ్రీనివాస్, మాజీ డీసీసీబీ అధ్యక్షులు ఎడ్ల రాజిరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ రాజు, కాంగ్రెస్ నాయకులు నరేందర్ రెడ్డి, భీంరెడ్డి, గూడెం శ్రీనివాస్ రెడ్డి, ఇరేని సందీప్ సొసైటీ చైర్మన్లు, సర్పంచులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, రైతులు, మహిళలు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# దమ్మపేటలో బీఆర్ఎస్ సమరశంఖం







-కాంగ్రెస్ హామీల అమలుపై ప్రజల్లోకి వెళ్లేందుకు కార్యాచరణ
-సెప్టెంబర్ 1 నుంచి 8 వరకు నిరసన కార్యక్రమాలు
-పార్టీ ఆదేశాలే శిరోధార్యం.. ధిక్కరిస్తే కఠిన చర్యలు
-ఆరు గ్యారంటీల హామీ కార్డులు ఏమయ్యాయి?
-ఎన్నికల హామీలపై కాంగ్రెస్‌ను నిలదీస్తాం: మెచ్చా నాగేశ్వరరావు, ఉప్పల వెంకటరమణ

తెలంగాణ పత్రిక దమ్మపేట ఆగస్టు 29

దమ్మపేట, కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని బీఆర్ఎస్ నాయకులు విమర్శించారు. ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు పార్టీ శ్రేణులను భవిష్యత్ రాజకీయ పోరాటాలకు సిద్ధం చేయాలని పిలుపునిచ్చారు. దమ్మపేట మండల కేంద్రంలోని వినాయక ఫంక్షన్ హాల్‌లో అశ్వారావుపేట నియోజకవర్గ బీఆర్ఎస్ ముఖ్య నాయకుల సమావేశం నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే, పార్టీ ఇన్‌చార్జి మెచ్చా నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగింది. రాష్ట్ర నాయకుడు, నియోజకవర్గ సభ్యత్వ నమోదు ప్రక్రియ ఇన్‌చార్జి ఉప్పల వెంకటరమణ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలు, ఎన్నికల హామీల అమలు, పార్టీ భవిష్యత్ కార్యాచరణపై నాయకులు విస్తృతంగా చర్చించారు. పార్టీ ఆదేశాలను పాటించాలి మెచ్చా నాగేశ్వరరావు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ఇచ్చిన 420 హామీలు, ఆరు గ్యారంటీలను అమలు చేయడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు సెప్టెంబర్ 1 నుంచి 8వ తేదీ వరకు నిర్వహించే నిరసన కార్యక్రమాలను విజయవంతం చేయాలని పార్టీ నాయకులు, కార్యకర్తలను కోరారు. పార్టీలో వర్గపోరుకు తావులేదని, అధిష్ఠానం ఆదేశాలే ప్రతి ఒక్కరికీ శిరోధార్యమని అన్నారు. పార్టీ నిర్ణయాలను ధిక్కరించే వారిపై, వారు ఎంతటి స్థాయిలో ఉన్నా క్రమశిక్షణా చర్యలు తప్పవని హెచ్చరించారు. ముందస్తు ఎన్నికలు వచ్చే అవకాశం ఉందని, అందువల్ల పార్టీ శ్రేణులు ఎప్పుడూ ఎన్నికలకు సిద్ధంగా ఉండాలని సూచించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే అన్ని మండలాల్లో కేంద్ర విద్యుత్ దీపాల పనులు పూర్తి చేశామని తెలిపారు. కేసీఆర్ ఎవరికి బాధ్యతలు అప్పగించినా వారి విజయానికి ప్రతి ఒక్కరూ సమష్టిగా పనిచేయాలని పిలుపునిచ్చారు. హామీ కార్డులు ఎక్కడ పెట్టుకోవాలి ఉప్పల వెంకటరమణ మాట్లాడుతూ ఎన్నికల ముందు ప్రజలకు హామీ కార్డు ఇచ్చి అధికారంలోకి వచ్చిన వెంటనే అమలు చేస్తామని చెప్పిన మంత్రి భట్టి విక్రమార్క ఇప్పుడు ఆ కార్డులను ప్రజలు ఎక్కడ పెట్టుకోవాలో సమాధానం చెప్పాలని ప్రశ్నించారు. రాష్ట్రంలో అచ్చ కాంగ్రెస్, పచ్చ కాంగ్రెస్ అంటూ అంతర్గత విభేదాలు కొనసాగుతున్నాయని విమర్శించారు. విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్‌కు కేంద్రం నుంచి వచ్చే నిధులు సైతం వెనక్కి వెళ్లే పరిస్థితి ఏర్పడుతోందని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వివిధ వర్గాలకు చెల్లించాల్సిన బకాయిలు, హామీల అమలుపై ప్రజలకు వివరించేలా నియోజకవర్గ కేంద్రంలో 420 అడుగుల భారీ ఫ్లెక్సీతో ప్రదర్శన నిర్వహిస్తామని తెలిపారు. కేసీఆర్ నాయకత్వాన్ని బలహీనపరిచేలా ఎవరైనా వ్యవహరిస్తే పార్టీ పరంగా చర్యలు తప్పవని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో మండలాల మాజీ అధ్యక్షులు, మండల నాయకులు, తాజా మాజీ ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉద్యమకారుల గుర్తింపు ప్రక్రియ వేగవంతం చేయడం హర్షణీయం ఐలయ్య యాదవ్




ఓదెల, ఆగస్టు 29: తెలంగాణ పత్రిక

తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాడిన ఉద్యమకారుల సంక్షేమం, గుర్తింపు కోసం ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలకు తెలంగాణ ఉద్యమకారుల ఫోరం జిల్లా అధ్యక్షులు గుండేటి ఐలయ్య యాదవ్ ఉద్యమకారులందరి తరఫున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఉద్యమకారుల గుర్తింపు ప్రక్రియను వేగవంతం చేయాలని ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి ఆదేశించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఉద్యమకారుల సంక్షేమం కోసం మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, ప్రభుత్వ విప్ పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు, రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్, ఎంపీ వంశీకృష్ణ తదితరులు చేస్తున్న కృషికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. 250 గజాల స్థలం, ఆసరా పెన్షన్, ఆరోగ్య కార్డులు, ఆర్టీసీ ఉచిత ప్రయాణం, గౌరవ గుర్తింపు వంటి ప్రధాన డిమాండ్లపై ప్రభుత్వం సానుకూలంగా స్పందించడం ఉద్యమకారులకు భరోసా కలిగిస్తోందన్నారు. ఉద్యమకారుల గుర్తింపు ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేసి, అర్హులైన ప్రతి ఉద్యమకారుడికి న్యాయం చేయాలని ఉద్యమకారుల తరుపున గుండేటి ఐలయ్య యాదవ్ ప్రభుత్వాన్ని కోరారు...

## బీరుపుర్ శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వరద పాశం



- మొక్కులు తీర్చుకున్న భక్తులు

బీరుపూర్, ఆగస్టు 29 (తెలంగాణ పత్రిక): బీర్పూర్ పెద్దగుట్ట శ్రీ లక్ష్మి నరసింహాస్వామి వరద పాశం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ప్రతి సంవత్సరం శ్రావణ మాసంలో వచ్చే ఈ వరద పాశనికి శ్రీ లక్ష్మి నరసింహా స్వామి అనుగ్రహం పొందడానికి భక్తులు ఉపవాసంతో అధిక సంఖ్యలో పాల్గొని కొబ్బరికాయలు పసుపు కుంకుమ లతో నైవేద్యాలు సమర్పించి మొక్కులు తీర్చుకుంటారు. అనంతరం స్వామికి సమర్పించిన నైవేద్యంతో భక్తి శ్రద్ధాలతో భోజనాలు చేస్తారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ చీర్నెని శ్రీనివాస్ సర్పంచ్ ఎలమట్ల హరీష్ ఉప సర్పంచ్ జితేందర్ ఘర్షకుర్తి రమేష్ అర్చకులు పెద్ద సంతోష్ మధు సంతోష్ ధర్మకర్తలు ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులు ప్రశ్నించే తత్వం అలవర్చుకోవాలి

-అక్షర సేద్యం ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి వేల్పుల రాజు

నంగునూరు, ఆగస్టు 29(తెలంగాణ పత్రిక):



విద్యార్థులు పుస్తక జ్ఞానంతో పాటు విషయ అవగాహన పెంచుకుని, ప్రశ్నించే తత్వాన్ని అలవర్చుకోవాలని అక్షర సేద్యం ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి వేల్పుల రాజు అన్నారు. ప్రశ్నించే స్వభావం పెంపొందించుకుంటేనే విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించగలుగుతారని పేర్కొన్నారు. శనివారం అక్షర సేద్యం ఫౌండేషన్ ఆధ్వర్యంలో సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం రాజగోపాలపేట ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు వ్యాస రచన పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు మొత్తం రూ.10,800 విలువైన బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన వేల్పుల రాజు మాటాడుతూ.. విద్యార్థులు ప్రతి అంశంపై అవగాహన పెంచుకుని, సృజనాత్మక ఆలోచనా విధానాన్ని అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. విద్యార్థులలో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీయడానికి ఇలాంటి పోటీలు ఎంతగానో దోహదపడతాయని అన్నారు. బహుమతుల ప్రదాత, ఫౌండేషన్ కోశాధికారి గుజ్జ అశోక్ కుమార్ మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాల అంటే పేద పిల్లలు చదివే బడి మాత్రమే కాదని, ప్రతిభావంతులైన ఉపాధ్యాయులు విద్యాబోధన చేసే విద్యాలయాలని అన్నారు. విద్యార్థులు ఉపాధ్యాయుల సూచనలు పాటిస్తూ చదువుతో పాటు అన్ని రకాల పోటీల్లో చురుకుగా పాల్గొని తమ ప్రతిభను నిరూపించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయుడు టి.కనకయ్య అధ్యక్షత వహించారు. ఫౌండేషన్ అధ్యక్షుడు బైతి దుర్గయ్య, ప్రతినిధులు మహేశ్, ప్రణయ్, జగదీశ్, నవీన్ పాటు పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

# తెలుగు భాషను కాపాడుకోవడం అందరి బాధ్యత

- సింగరేణి ఉన్నత పాఠశాలలో ఘనంగా తెలుగు భాషా దినోత్సవం

మణుగూరు, ఆగస్టు 29 (తెలంగాణ పత్రిక):





మాతృభాష అయిన తెలుగును కాపాడుకోవడం, దాని గొప్పతనాన్ని ముందడుగు వేయించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని సింగరేణి ఉన్నత పాఠశాల కరస్పాండెంట్, ఏజీఎం పర్సనల్ ఎస్. రమేష్ పిలుపునిచ్చారు. శనివారం పీవీ కాలనీలోని సింగరేణి ఉన్నత పాఠశాలలో వ్యవహారిక భాషోద్యమ పితామహుడు గిడుగు వెంకట రామమూర్తి పంతులు జయంతిని పురస్కరించుకుని తెలుగు భాషా దినోత్సవ వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన ఎస్. రమేష్ మాట్లాడుతూ, తెలుగు భాష ఎంతో విశిష్టమైనదని కొనియాడారు. విద్యార్థులు మాతృభాషను ప్రేమించడమే కాకుండా, అక్షర దోషాలు లేకుండా స్పష్టంగా రాయడం అలవర్చుకోవాలని, భాషపై పూర్తి పట్టు సాధించాలని సూచించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఆర్. కళ్యాణి మాట్లాడుతూ, ఆధునిక కాలంలో తెలుగు భాష నిరాదరణకు గురవుతుండటం పట్ల ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి ఒక్కరూ మాతృభాషపై మమకారాన్ని పెంచుకోవాలని కోరారు. సీనియర్ తెలుగు ఉపాధ్యాయులు ఎం. వేణు మాట్లాడుతూ, తెలుగులోని ఛందస్సు, అలంకారాలు, జాతీయాలు, సామెతలు భాష అందాన్ని, వైభవాన్ని చాటిచెబుతున్నాయని అన్నారు. అనంతరం విద్యార్థులు తెలుగు భాషా ప్రాముఖ్యతను ప్రతిబింబించేలా ప్రదర్శించిన నాటికలు, గేయాలు, పద్యాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మస్తానయ్య, లక్ష్మి, దయానంద్, ఇతర బోధనా సిబ్బంది మరియు పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

# బకాయి ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులు విడుదల చేయాలి

-నిర్మల్‌లో బీజేవైఎం ఆధ్వర్యంలో నిరసన దీక్ష
-నిర్మల్ జిల్లా బీజేవైఎం అధ్యక్షులు దొడ్డికింది నిరంజన్ రెడ్డి

నిర్మల్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 29 (తెలంగాణ పత్రిక)



రాష్ట్ర బీజేపీ పిలుపు మేరకు నిర్మల్‌లో బీజేవైఎం ఆధ్వర్యంలో "బకాయి ఫీజు రీయింబర్స్‌మెంట్ కోసం బీజేపీ లడాయి" కార్యక్రమంలో భాగంగా నిరసన దీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్మల్ జిల్లా బీజేవైఎం అధ్యక్షులు దొడ్డికింది నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. సుమారు 40 లక్షల మంది విద్యార్థులకు సంబంధించిన రూ.15 వేల కోట్ల బకాయి నిధులను ప్రభుత్వం తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం నిర్లక్ష్యం వీడి, పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. బకాయి నిధులను త్వరితగతిన విడుదల చేయకపోతే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అనంతరం నిరసన దీక్షను నిమ్మరసం తాగి విరమించారు. ఈ కార్యక్రమంలో నిర్మల్ జిల్లా అధ్యక్షులు రాథోడ్ రమేష్ గారు, బీజేపీ పట్టణ అధ్యక్షులు ఆకుల కార్తీక్, కౌన్సిలర్లు, సీనియర్ నాయకులు రావుల రాంనాథ్, మేడిసెమ్మ రాజు, సత్యం చంద్రకాంత్, జమాల్, దినేష్, బీజేవైఎం నాయకులు వెంకటేష్, హరీష్, జుట్టు దినేష్,విజయ్, ఉదయ్ గౌడ్, సృజన్, బంటి, చరణ్, దీక్షిత్, అనిల్, శ్రీకాంత్, మధు, ప్రణయ్, నాగరాజు, బీజేవైఎం నాయకులు, కార్యకర్తలు, బీజేపీ నాయకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## 13 కోట్ల సహారా బాధితులకు వెంటనే చెల్లింపులు చేయాలి

**-కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిన వి. బాలయ్య**



మల్యాల మండలం (తెలంగాణ పత్రిక) ఆగష్టు 29

సహారా సంస్థలో పొదుపు చేసుకున్న దేశవ్యాప్తంగా ఉన్న 13 కోట్ల మంది బాధితులకు కేంద్ర ప్రభుత్వం వెంటనే డబ్బులు చెల్లించాలని సహారా బాధితుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వి. బాలయ్య డిమాండ్ చేశారు. పేద, మధ్యతరగతి ప్రజలు భవిష్యత్ అవసరాల కోసం దాచుకున్న సొమ్ము సహారా సంస్థ బోర్డు తిప్పేయడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.సహారా సమస్యపై సంవత్సరాలుగా కాలయాపన జరుగుతుండటంతో పలువురు ఖాతాదారులు, ఏజెంట్లు మృతి చెందగా, మరెంతో మంది ఆర్థిక, మానసిక ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. సహారా సంస్థ ఆస్తులను ఖాతాదారుల ప్రయోజనాలకు ఉపయోగించేలా కేంద్ర ప్రభుత్వం, సుప్రీంకోర్టు తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. సంఘం రాష్ట్ర కార్యదర్శి నరేష్ మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను కేంద్ర ప్రభుత్వం అమలు చేయడం లేదని విమర్శించారు. సహారా బాధితులంతా ఐక్యంగా పోరాడి తమ సొమ్మును తిరిగి పొందాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమం లో బాలరాజ్, నారాయణ,రమేష్,నరసన్న, కుమార్,సుధాకర్,రాము రవీందర్,స్వామి తదితరులు పాల్గొన్నారు.

## టిఆర్ఎస్ పార్టీ ప్రవేశ పెట్టిన పంచాజన్య పథకాలే ప్రజలను పార్టీలోకి ఆహ్వానిస్తున్నాయి

**-టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు సాయగౌడ్**

కామారెడ్డి ,ఆగస్టు 29 ,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



టి ఆర్ ఎస్ పార్టీ ప్రవేశపెట్టిన పంచాజన్య పథకాలకు ఆకర్షితులై టిఆర్ఎస్ పార్టీలో చాలామంది చేరుతున్నారని టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు సాయ గౌడ్ అన్నారు. శనివారం అడ్లూర్ ఎల్లారెడి గ్రామానికి చెందిన మంగళి నవీన్, మంగళి వేణు, చాకలి మధు, అస సాయి లతో పాటు మరో 10 మంది అడ్లూర్ ఎల్లారెడ్డి గ్రామస్తులు టి ఆర్ ఎస్ పార్టీ లో చేరారు. ఈ సందర్భంగా వారికి టిఆర్ఎస్ పార్టీ కండువా కప్పి టిఆర్ఎస్ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవిత రానున్న రోజుల్లో చరిత్ర తిరగరాసారన్నారు. ఎల్లారెడ్డి నియోజవర్గ ఇన్చార్జ్ సంపత్ గౌడ్ ఆధ్వర్యంలో టిఆర్ఎస్ జెండా ఎల్లారెడ్డి లో ఎగరడం ఖాయమన్నారు.ఈ కార్యక్రమం లో సోషల్ మీడియా ఇంచార్జి మోసర్ల శ్రీకాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## భద్రాద్రి కొత్తగూడెం జిల్లా: ఎమ్మార్పీఎస్ (MRPS) కొత్తగూడెం టౌన్ నూతన కమిటీ ఎన్నిక

కొత్తగూడెం (ఆగస్టు 29): తెలంగాణ పత్రిక ,




సామాజిక, కుల, మత, లింగ వివక్షతలు మరియు ఆర్థిక అసమానతలు లేని సమసమాజ స్థాపన కోసం ప్రతి ఒక్కరూ పోరాడాలని ఎమ్మార్పీఎస్, ఎమ్ఎస్పీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇన్‌ఛార్జ్ ములకలపల్లి రవి మాదిగ పిలుపునిచ్చారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు, సంస్థాగత నిర్మాణంలో భాగంగా శనివారం కొత్తగూడెం టౌన్ సీనియర్ నాయకులు దాసరి సారధి మాదిగ అధ్యక్షతన ఎమ్మార్పీఎస్ టౌన్ కమిటీ ఎన్నిక నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ములకలపల్లి రవి మాదిగ మాట్లాడుతూ... ఎస్సీ వర్గీకరణ సాధించిన అనంతరం మాదిగలు తమ సామాజిక, ఆర్థిక స్థితిగతులను మెరుగుపరుచుకోవడానికి మరియు జనాభా నిష్పత్తి ప్రకారం రాజ్యాధికారంలో వాటా సాధించడమే లక్ష్యంగా ఈ నూతన కమిటీలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని అన్ని మండలాల్లో త్వరలోనే నూతన కమిటీల నిర్మాణం పూర్తి చేస్తామన్నారు.

ఎమ్మార్పీఎస్ కొత్తగూడెం టౌన్ నూతన కార్యవర్గం:

-అధ్యక్షులు: తొత్తరముడి ఈశ్వర్ మాదిగ
-ప్రధాన కార్యదర్శి: బోరాగాల కార్తీక్ మాదిగ
-ఉపాధ్యక్షులు: గోరే ఫణేందర్ మాదిగ
-అధికార ప్రతినిధి: దాసరి చక్రధర్ మాదిగ
-ప్రచార కార్యదర్శి: దాసరి లోకేష్ మాదిగ

ఈ సమావేశంలో ఎమ్ఎస్పీ జిల్లా సీనియర్ నాయకులు, 50వ డివిజన్ కార్పొరేటర్ దాసరి శ్రీను మాదిగతో పాటు రాకేష్, మనోజ్, శత్రువు, శ్రీను, యశ్వంత్, సాయి, ఇస్మాయిల్ తదితర నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ వేగవంతం చేయాలి

**-రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి**

కామారెడ్డి ,ఆగస్టు 29, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)





ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ వేగవంతం చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అన్నారు. శనివారం హైదరాబాద్ నుండి ఉన్నత అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, జిల్లా ఎన్నికల అధికారులు, ఈ.ఆర్.ఓ లు, ఎ.ఈ.ఆర్.ఓ. లతో ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంలో నోటీసుల జారీ, పరిష్కార చర్యలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి మాట్లాడుతూ నోటీసుల పంపిణీ వేగవంతం చేయాలని, ఫిర్యాదులు, అభ్యంతరాలపై నిర్దిష్ట గడువులో విచారణ చేపట్టాలని, సంబంధిత రికార్డుల పరిశీలన ప్రక్రియను వేగవంతం చేయాలని తెలిపారు. నోటీసుల పంపిణీ ప్రక్రియను మరింత వేగవంతం చేసి, పెండింగ్‌లో ఉన్న అన్ని నోటీసులను సంబంధిత వ్యక్తులకు తప్పనిసరిగా అందజేయాలని, నోటీసులు అందజేసిన రోజు నుండి 7 రోజుల గడువు పూర్తయిన అనంతరం విచారణ నిర్వహించాలని సూచించారు. అనామలీస్/నో మ్యాపింగ్ జాబితాను గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ఏజెంట్లకు అందుబాటులో ఉంచాలని, సంబంధిత వ్యక్తులు క్లెయిమ్స్, అభ్యంతరాల సందర్భంగా సమర్పించాల్సిన పత్రాలు, ఆధారాలపై స్పష్టమైన అవగాహన కల్పించేందుకు విస్తృతంగా ప్రచారం నిర్వహించాలని తెలిపారు. క్లెయిమ్స్, అభ్యంతరాల ప్రస్తుత స్థితిని రోజువారీ ప్రాతిపదికన నోటీస్ బోర్డుపై నవీకరించాలని, ప్రక్రియలో పారదర్శకత, జవాబుదారీతనం పాటిస్తూ, నిర్దేశిత గడువులో పనులను పూర్తి చేయాలని తెలిపారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పరిష్కార ప్రక్రియను సజావుగా నిర్వహించాలని తెలిపారు. ప్రక్రియ కొరకు నియమించిన ఎ.ఈ.ఆర్.ఓ. లకు అవసరమైన శిక్షణ అందించాలని, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాలు నిర్వహించి ప్రక్రియ వేగవంతానికి చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లా కలెక్టర్ ప్రతిమ సింగ్, మాట్లాడుతూ జిల్లాలో అనామోలీస్, మ్యాపింగ్ కానీ ఓటర్లకు సంబంధించి 1 లక్ష 84 వేల 742 నోటీసుల జనరేట్ చేయబడి 36 వేల 664 నోటీసులు జారీ చేయడం జరిగిందని తెలిపారు. 2102 నోటీసుల హియరింగ్ ప్రక్రియ పూర్తి చేసి పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. భారత ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం ప్రక్రియ నిర్వహించి నిర్ణీత గడువులోగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ విక్టర్, శిక్షణ డిప్యూటీ కలెక్టర్ రవితేజ, కామారెడ్డి తహసిల్దార్ హిమబిందు, సూపరిడెంట్ రాజేశ్వర్. ఎన్నికల సిబ్బంది, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అదనపు కలెక్టర్ సమక్షంలో మున్సిపల్ అత్యవసర సమావేశం

కామారెడ్డి ,ఆగస్టు 29, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)





కామారెడ్డి పురపాలక సంఘ అత్యవసర సమావేశం శనివారం మున్సిపల్ సమావేశ మందిరంలో మున్సిపల్ చైర్ పర్సన్ ఇప్ప ఉమారాణి అధ్యక్షతన జిల్లా అదన కలెక్టర్ వివి గిరి ఆధ్వర్యంలో జరిగింది. సమావేశంలో ప్రతి వార్డుకు రూ.6 లక్షల చొప్పున అభివృద్ధి నిధులు ఇవ్వాలని తీర్మానం చేశారు. కామారెడ్డి, పట్టణ అభివృద్ధి, ప్రజా సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తూ పురపాలక సంఘ పరిధిలో అభివృద్ధి ఎటకార్యక్రమాలను వేగవంతం చేయాలని అదనపు స్థానిక సంస్థల కలెక్టర్ ఎన్. వై. గిరి సూచించారు. శనివారం కామారెడ్డి పురపాలక సంఘ సమావేశ మందిరంలో ఆగస్టు నెలకు సంబంధించిన అత్యవసర కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. పురపాలక సంఘం చైర్‌పర్సన్ ఇప్ప ఉమారాణి, వైస్ చైర్మన్ కాసర్ల గోదావరి, అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో మొత్తం 9 ఎజెండా అంశాలను కౌన్సిల్ సభ్యుల ముందుంచి చర్చించారు. ఈ సందర్భంగా పట్టణ అభివృద్ధి, ప్రజా సంక్షేమం, పురపాలక సంఘానికి సంబంధించిన వివిధ అంశాలపై సభ్యులు చర్చించారు. ఎజెండాలో ప్రతిపాదించిన 9 అంశాలకు కౌన్సిల్ సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదం తెలిపారు. అత్యవసర సమావేశంలో భాగంగా కామారెడ్డి పురపాలక సంఘంలోని ప్రతి వార్డుకు రూ.6 లక్షల చొప్పున అభివృద్ధి నిధులు కేటాయించి, ఆయా వార్డుల్లో అవసరమైన అభివృద్ధి పనులు చేపట్టేందుకు ప్రతిపాదనను ప్రవేశపెట్టగా, కౌన్సిల్ సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదం తెలిపారు. అదనపు స్థానిక సంస్థల కలెక్టర్ ఎన్. వై. గిరి మాట్లాడుతూ, పట్టణ ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించేందుకు ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి పనులు చేపట్టాలని అన్నారు. వార్డుల వారీగా ప్రజల అవసరాలను గుర్తించి, ప్రాధాన్యత క్రమంలో పనులను పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. అభివృద్ధి పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ, నిర్ణీత గడువులో పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో పురపాలక సంఘ కమిషనర్, కౌన్సిల్ సభ్యులు, కో-ఆప్షన్ సభ్యులు, డిప్యూటీ ఇంజనీర్, టౌన్ ప్లానింగ్ అధికారి, మున్సిపల్ అసిస్టెంట్ ఇంజనీర్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా దోమకొండలో ఘనంగా క్రీడా పోటీలు

కామారెడ్డి, ఆగస్టు 29, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



జాతీయ క్రీడా దినోత్సవాన్ని పురస్కరించుకొని కామారెడ్డి జిల్లా దోమకొండ ఫోర్ట్ & విలేజ్ డెవలప్మెంట్ ట్రస్ట్ ఆధ్వర్యంలో "ఆడుదాం దోమకొండ" కార్యక్రమంలో భాగంగా వివిధ క్రీడా పోటీలను ఉత్సాహభరిత వాతావరణంలో నిర్వహించారు. ఈ క్రీడా పోటీలలో భిక్కనూరు, దోమకొండ, బీబీపేట్ మూడు మండలాలకు చెందిన పాఠశాల విద్యార్థులు, కళాశాల విద్యార్థిని విద్యార్థులు, అలాగే దోమకొండకు చెందిన యువతీ యువకులు, మహిళలు, పురుషులు పెద్ద సంఖ్యలో ఉత్సాహంగా పాల్గొన్నారు. కబడ్డీ, టగ్ ఆఫ్ వార్, వాలీబాల్, క్రికెట్, రన్నింగ్, చెస్, క్యారం తదితర క్రీడా పోటీలను నిర్వహించారు. ఈ పోటీలలో సుమారు 1,244 మంది క్రీడాకారులు పాల్గొనగా, వివిధ విభాగాల్లో 444 మంది క్రీడాకారులు విజేతలుగా నిలిచారు. విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన అడిషనల్ కలెక్టర్ విక్టర్ , అడిషనల్ కలెక్టర్ గిరి , దోమకొండ కోట వారసులు కామినేని అనిల్ , జిల్లా యువజన క్రీడల అధికారి వెంకటేశ్వర్ గౌడ్ , గ్రామ సర్పంచ్ ఐరేని నర్సయ్య గారు,ట్రస్ట్ వైస్ చైర్మన్ బాబ్జి ప్రతినిధులు గణేష్ యాదవ్ తదితరులు పాల్గొని క్రీడాకారులను అభినందించారు. ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ, విద్యార్థులు, యువత క్రీడల్లో పాల్గొనడం ద్వారా శారీరక దృఢత్వంతో పాటు క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు, జట్టు స్ఫూర్తి పెంపొందుతాయని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో క్రీడా ప్రతిభను వెలికితీసేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరమని పేర్కొన్నారు. "ఆడుదాం దోమకొండ" కార్యక్రమం ద్వారా అన్ని వర్గాల ప్రజలను క్రీడల వైపు ప్రోత్సహించడం, యువతలో క్రీడా స్ఫూర్తిని పెంపొందించడం, గ్రామీణ ప్రాంతాల్లోని ప్రతిభావంతులైన క్రీడాకారులను గుర్తించి ప్రోత్సహించడమే ట్రస్ట్ ప్రధాన లక్ష్యమని నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసిన క్రీడాకారులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, క్రీడా నిర్వాహకులు, స్వచ్ఛంద కార్యకర్తలు , సహకరించిన ప్రతి ఒక్కరికీ దోమకొండ ఫోర్ట్ & విలేజ్ డెవలప్మెంట్ ట్రస్ట్ తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# ఓర్రె స్థలంపై కబ్జా యత్నం రైతుల ఆందోళన

**-పోలీసు రెవెన్యూ అధికారులు న్యాయం చేయాలని బాధితుల వేడుకోలు**

జగిత్యాల, ఆగస్టు 29 (తెలంగాణ పత్రిక):



జగిత్యాల రూరల్ మండల్ వెల్దుర్తి గ్రామంలోని సర్వే నంబర్ 93లో ఓర్రెకు దారికి వినియోగంలో ఉన్న స్థలాన్ని సాదా బైనామా ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకుని కబ్జా చేసేందుకు ప్రయత్నిస్తున్నారని పలువురు రైతులు ఆరోపించారు. ఈ వ్యవహారంపై అధికారులు సమగ్ర విచారణ జరిపి తమకు న్యాయం చేయాలని కోరుతున్నారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని ప్రెస్ క్లబ్ లో రైతులు శనివారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో ఓ వ్యక్తిది సర్వే నంబర్ 93లో 6 ఎకరాల 08 గుంటల భూమి ఉండేదని సుమారు 25 ఏళ్ల క్రితం చల్ల హనుమండ్లు పశుల గంగన్న పశుల దేవయ్య బిరుదుల లింగయ్య తదితరులకు విక్రయించినట్లు తెలిపారు. అయితే కొనుగోలుదారుల రాకపోకల కోసం వదిలిన దారి పూర్వకాలం నుంచి వినియోగంలో ఉన్న ఓర్రె స్థలం కలిపి సుమారు 30 గుంటల వరకు ఉంటుందని పేర్కొన్నారు. ఆ స్థలాన్ని గతంలో ఎవరి పేరునా పట్టా చేయకుండా గ్రామ ప్రజలందరికీ ఉపయోగపడే విధంగా ఉంచారని తెలిపారు. ప్రస్తుతం వారి వారసురాలు సదరు దారి ఓర్రె స్థలాన్ని సాదా బైనామా ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకుని తమ స్థలంగా చూపిస్తూ కబ్జాకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. ఓర్రెకు సంబంధించిన స్థలం సర్వే నంబర్లు 211, 91, 92 పరిధిలో ఉందని అయినప్పటికీ తమ భూమిలోనే ఓర్రె ఉందంటూ రెవెన్యూ అధికారులను తీసుకువచ్చి కొత్తగా దారి చూపించే ప్రయత్నం చేశారని పేర్కొన్నారు. దీనిని అడ్డుకోవడంతో తమపై పోలీసులు కేసులు నమోదు చేయడంతో పాటు కుటుంబ సభ్యులను తహసీల్దార్ ఎదుట బైండోవర్ చేశారని వాపోయారు. ఈ వ్యవహారం వల్ల తమకు సుమారు 8 గుంటల భూమి నష్టపోయే పరిస్థితి ఏర్పడిందని పరువులు రైతులకు ఓర్రే నీరు పోయే పరిస్థితి లేదని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు సంబంధిత రికార్డులు పాత రికార్డులను సర్వే వివరాలను సమగ్రంగా పరిశీలించి ఓర్రె దారి స్థలాలపై వాస్తవాలను నిర్ధారించాలని కోరారు. తమ భూమికి న్యాయపరమైన రక్షణ కల్పించి తమకు న్యాయం జరిగేల అధికారులు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. ఈ సమావేశంలో గ్రామస్తులు మలాసపు లింగయ్య ములాసపు రాజాం ములాసపు మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

# నకిలీ కరెన్సీ చలామణి చేస్తున్న అంతర్రాష్ట్ర ముఠా గుట్టురట్టు

కామారెడ్డి , ఆగస్టు 29, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లాలో నకిలీ కరెన్సీని చలామణి చేస్తున్న అంతర్రాష్ట్ర ముఠా గుట్టును పోలీసులు రట్టు చేశారు. మహారాష్ట్రకు చెందిన ముగ్గురు నిందితులను అరెస్ట్ చేసి, వారి వద్ద నుంచి రూ.91 వేల నకిలీ కరెన్సీ, కారు, 3 సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. ఈ నెల 26న పిట్లం పోలీస్ స్టేషన్ పరిధిలోని హెచ్‌పీ పెట్రోల్ బంక్‌కు ఎం హెచ్-38-వి-2837 నంబర్ గల స్విఫ్ట్ డిజైర్ కారులో నలుగురు వ్యక్తులు వచ్చి రూ.2,000 విలువైన పెట్రోల్ కొట్టించుకుని, రూ.500 విలువైన నాలుగు నోట్లను అందజేశారు. అవి నకిలీ నోట్లు అని గుర్తించిన పెట్రోల్ బంక్



క్యాషియర్ శ్రీకాంత్ రెడ్డి వారిని ఆపేందుకు ప్రయత్నించగా, వారు ఆగకుండా కారులో పరారయ్యారు. ఈ ఘటనపై క్యాషియర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పిట్లం పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. కామారెడ్డి జిల్లా ఎస్పీ ఎం. రాజేష్ చంద్ర ఆదేశాల మేరకు బాన్సువాడ డీఎస్పీ విఠల్ రెడ్డి పర్యవేక్షణలో బాన్సువాడ రూరల్ సీఐ తిరుపయ్య, పిట్లం ఎస్ఐ ఆంజనేయులు ఆధ్వర్యంలో మూడు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు. దర్యాప్తులో భాగంగా సాంకేతిక ఆధారాలను సేకరించి నిందితుల కదలికలపై నిఘా పెట్టారు. నకిలీ కరెన్సీని మరింతగా చలామణి చేసేందుకు హైదరాబాద్‌కు వెళ్తున్న నిందితులను ధర్మారం టోల్ ప్లాజా సమీపంలో అదుపులోకి తీసుకున్నారు. దర్యాప్తులో నిందితులు హైదరాబాద్‌లో నకిలీ కరెన్సీని సేకరించి మహారాష్ట్రకు తరలిస్తున్నట్లు వెల్లడైంది.

# సమరభేరి కార్యక్రమాలను విజయవంతం చేయండి

-కాంగ్రెస్ ప్రభుత్వ వెయ్యిరోజుల విఫల పాలనపై ప్రజల్లోకి వెళ్లాలి

-ఇల్లందు మాజీ ఎమ్మెల్యే హరిప్రియ నాయక్

తెలంగాణ పత్రిక, ఇల్లందు ఆర్సీ(ఆగస్టు29):

బిఆర్ఎస్ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షులు, మాజీమంత్రి కల్వకుంట్ల తారక రామారావు పిలుపు మేరకు కాంగ్రెస్ ప్రభుత్వ వెయ్యిరోజుల విఫల పాలనకు నిరసనగా సెప్టెంబర్ 2వ తేదీనుంచి నిర్వహించనున్న సమరభేరి కార్యక్రమాలపై నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో శనివారం పార్టీ శ్రేణులతో కలిసి ఇల్లందు మాజీ శాసనసభ్యురాలు బానోత్ హరిప్రియ నాయక్ సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ...కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి వెయ్యిరోజులు పూర్తవుతున్నా ప్రజలకు ఇచ్చిన హామీలను



పూర్తిస్థాయిలో అమలు చేయడంలో విఫలమైందని ఆరోపించారు. ప్రజాసమస్యలను పట్టించుకోకుండా ప్రభుత్వం కాలయాపన చేస్తోందని విమర్శించారు. బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అమలు చేసిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలతో పోలిస్తే ప్రస్తుత కాంగ్రెస్ పాలనలో ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరించడంతో పాటు ప్రజాసమస్యలపై ప్రభుత్వాన్ని నిలదీసేందుకు బిఆర్ఎస్ శ్రేణులు ఐక్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. సెప్టెంబర్ 2వ తేదీనుంచి నిర్వహించనున్న సమరభేరి కార్యక్రమాలను విజయవంతం చేసేందుకు పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్దసంఖ్యలో పాల్గొనాలని కోరారు. పట్టణ మండలాలలో కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించి కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని మాజీ ఎమ్మెల్యే హరిప్రియ నాయుడు సూచించారు. ఈ సన్నాహక సమావేశంలో తెలంగాణ ఉద్యమ సీనియర్ నాయకులు సిలివేరి సత్యనారాయణ, జిల్లా నాయకులు ప్యాక్స్ చైర్మన్ లక్కినేని సురేందర్రావు, జిల్లా నాయకులు భూక్య దళ్సింగ్, లకావత్ దేవిలాల్ నాయక్, 13వ వార్డు కౌన్సిలర్, జననేత దండు సారయ్య, మాజీ ప్రధాన కార్యదర్శి పరుచూరి వెంకటేశ్వరరావు, మాజి కోఆప్షన్ సభ్యులు మసూద్ రబ్బు, పట్టణ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ధర్మపురి గోదావరి పుష్కరాలకు 40 కోట్ల రూపాయలు

-సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

జగిత్యాల, ఆగస్టు 29 (తెలంగాణ పత్రిక):

జగిత్యాల జిల్లా ధర్మపురి క్షేత్రంలోని ఉగ్ర నరసింహస్వామి ఆలయ అభివృద్ధికి అన్ని వర్గాల ప్రజలు సహకరించాలని ఆలయ అభివృద్ధిలో భాగంగా అన్ని వర్గాల ప్రజల అభిప్రాయాలు తీసుకొని అమలు చేస్తామని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. ధర్మపురి శ్రీ లక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో ఉన్న ఉగ్ర నరసింహ స్వామి దేవాలయం పునర్ నిర్మాణంపై మంత్రి రాష్ట్ర దేవాదాయ శాఖ కమిషనర్ హనుమంత రావుతో కలిస శ్రీ లక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో ప్రజాభిప్రాయ సేకరణ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్టంలోని దేవాలయాల అభివృద్ధికి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని అన్నారు. పెరుగుతున్న జనాభాకు అనుకూలంగా





ఆలయాల వద్ద మౌలిక సదుపాయాలు కల్పిస్తామని మంత్రి తెలిపారు. గోదావరి పుష్కరాలకు ధర్మపురి నియోజకవర్గానికి ఇప్పటికీ ప్రభుత్వం రూ. 117 కోట్లు కేటాయించింది మంత్రి తెలిపారు. 40 కోట్లు బైపాస్ రోడ్లు పుష్కర ఘాట్ల నిర్మాణానికి ప్రభుత్వం నుండి నిధులు విడుదల కానున్నయని మంత్రి తెలిపారు. ఈ సందర్భంగా దేవాదాయ శాఖ కమిషనర్ హనుమంతరావు మాట్లాడుతూ ధర్మపురి లోని ఉగ్ర నరసింహ స్వామి ఆలయ పునర్ నిర్మాణం 10 కోట్లతో చేపడుతున్నట్లు వివరించారు. ఈ సమావేశంలో జగిత్యాల జిల్లా గంధ్రాలయ సంస్థ చైర్మన్ సంగనభట్ల దినేష్ జగిత్యాల అడిషనల్ కలెక్టర్ (లోకల్ బాడీస్) రాజ గౌడ్ జగిత్యాల ఆర్డీవో మధుసూదన్ ధర్మపురి ఆలయ ఈవో శ్రీనివాస్ ధర్మపురి మున్సిపల్ కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి శ్రీధర్ బాబుతో మారిషస్ మంత్రి భేటీ





మంథని, ఆగస్టు 29 (తెలంగాణ పత్రిక):

మారిషస్ పబ్లిక్ సర్వీస్, అడ్మినిస్ట్రేటివ్ రిఫార్మ్స్ శాఖ మంత్రి లుచ్‌మనన్ పెంతియా శనివారం డా. బీఆర్ అంబేద్కర్ తెలంగాణ సచివాలయంలో రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబును మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ భేటీలో పరిపాలన, టూరిజం, ఐటీ/ఐటీఈఎస్, ఎమర్జింగ్ టెక్నాలజీస్, నైపుణ్యాభివృద్ధి, విద్యా తదితర రంగాల్లో 'తెలంగాణ -- మారిపథంలో దూసుకు పోతున్న 'తెలంగాణ'ను తమ దేశం అత్యంత నమ్మకమైన భాగస్వామిగా పరిగణిస్తోందని ఈ సందర్భంగా మారిషస్ మంత్రి లుచ్‌మనన్ పెంతియా పేర్కొన్నారు. మారిషస్ ప్రభుత్వ ఉద్యోగుల సామర్థ్యాన్ని పెంచేందుకు, ఆధునిక పరిపాలనా విధానాలపై వారికి శిక్షణ ఇచ్చేందుకు సహకరించాలని మంత్రి శ్రీధర్ బాబును కోరారు. అలాగే... రాష్ట్రంలోని ఎంసీహెచ్ఆర్డీ, యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ, ఇతర ప్రముఖ విద్యా సంస్థలతోనూ పనిచేసేందుకు తమ ప్రభుత్వం ఆసక్తిగా ఉందన్నారు. అన్ని రంగాల్లోనూ మారిషస్ కు సహాయ సహకారాలను అందించేందుకు సిద్ధంగా ఉన్నామని మంత్రి శ్రీధర్‌బాబు వెల్లడించారు. అంతర్జాతీయ భాగస్వామ్యాలకు తమ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తోందన్నారు. డిసెంబర్ 7' 8 తేదీల్లో రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించనున్న "తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ 2026"లో పాల్గొనాలని మంత్రి లుచ్‌మనన్ పెంతియాను ఆహ్వానించారు. సమావేశంలో సెక్రటరీ ఫర్ పబ్లిక్ సర్వీస్ దేవేంద్ర గోపాల్, అటల్ బిహారీ వాజ్‌పేయి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పబ్లిక్ సర్వీస్ అండ్ ఇన్నోవేషన్ (ఏఐపీఎస్ఐ) బోర్డ్ ఛైర్‌పర్సన్ డాక్టర్ నికోలస్ రాగోడూ, ఏఐపీఎస్ఐ రిజిస్ట్రార్ డా. రమేష్ దుర్బరీ, ఎంఈఏ బ్రాంచ్ సెక్రటేరియట్ హెడ్ మాధవ్ ఆర్. సుల్ఫులే, పరిశ్రమల శాఖ ప్రత్యేక కార్యదర్శి కృష్ణ ఆదిత్య, ఐటీఈఅండ్ సీ సంయుక్త కార్యదర్శి అనుదీప్ దురిశెట్టి తదితరులు పాల్గొన్నారు.

## డీసీసీ అధ్యక్షుడి ఎంపికపై అభిప్రాయాల సేకరణ



తెలంగాణ పత్రిక (కల్వకుర్తి ప్రతినిధి) ఆగస్టు 29

రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ కమిటీ నూతన అధ్యక్షుడి ఎంపిక ప్రక్రియలో భాగంగా కడ్తాల్ సమీపంలో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అబ్జర్వర్‌గా కర్ణాటక ఎమ్మెల్సీ, ఏఐసీసీ కార్యదర్శి శ్రీ పి.వి. మోహన్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.సమావేశంలో కల్వకుర్తి ఎమ్మెల్యే శ్రీ కసిరెడ్డి నారాయణరెడ్డి పాల్గొన్నారు. అలాగే అబ్జర్వర్లుగా టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, తెలంగాణ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ శ్రీ పటేల్ రమేష్ రెడ్డి, సత్తుపల్లి ఎమ్మెల్యే డా. శ్రీమతి మట్టా రాగమయి, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి శ్రీ ఈ.వి. శ్రీనివాస్ రావు పాల్గొన్నారు.రంగారెడ్డి జిల్లా డీసీసీ నూతన అధ్యక్షుడి ఎంపికకు సంబంధించి కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులతో అబ్జర్వర్లు సమావేశమై వారి అభిప్రాయాలు, సూచనలను స్వీకరించారు.ఈ సందర్భంగా రంగారెడ్డి జిల్లా డీసీసీ అధ్యక్షుడు చల్ల నర్సింహారెడ్డి, కర్ణాటక ఎమ్మెల్సీ, ఏఐసీసీ కార్యదర్శి పి.వి. మోహన్, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిలకు తలకొండపల్లి మండలానికి చెందిన జుట్టు తిరుపతి ముదిరాజ్ విజయ కంకణం కట్టారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పురాతన హనుమాన్ ఆలయాలకు పూర్వ వైభవం

-శ్రావణమాసం పురస్కరించుకొని సింధూర చందన కార్యక్రమం

-సర్పంచ్ పావని నరేందర్ గౌడ్

పాపన్నపేట, ఆగస్టు 29:(తెలంగాణ పత్రిక)



శ్రావణ మాసాన్ని పురస్కరించుకొని పాపన్నపేట గ్రామంలో వెలిసిన ప్రతి ఒక్క పురాతన, నిరుపయోగంగా ఉన్న హనుమాన్ దేవాలయాలన్నింటికి సింధూర చందన కార్యక్రమాన్ని నిర్వహించాలని గ్రామం పూజారులు గ్రామ సర్పంచ్ పావని నరేందర్ గౌడ్ గారు నిర్ణయించారు. గ్రామ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో ఉండాలని, గ్రామంలో పాడిపంటలు, పశువులు అభివృద్ధి చెందాలని, గత కొన్ని నీళ్లుగా నిరుపయోగంగా పాడుబడిన స్థితిలో ఉన్న ప్రసన్నాంజనేయ స్వామి ఆలయాలన్నింటికీ ఈ సింధూర కార్యక్రమం ఏర్పాటు చేశారు. ప్రతి శ్రావణ మాసంలో ఏ యొక్క పురాతన ఆలయాన్ని మర్చిపోకుండా ప్రతి ఆలయానికి సింధూర అలంకరణ చేసేలా పూజారులతో మాట్లాడి సర్పంచ్ గారు ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా సర్పంచ్ పావని నరేందర్ గౌడ్ మాట్లాడుతూ.. గ్రామ దేవుళ్లను మర్చిపోతే గ్రామానికి అరిష్టం పాడుబడిన ప్రతి హనుమాన్ ఆలయానికి సింధూరం పూసి, దీపం వెలిగిస్తే ఆంజనేయస్వామి ఆశీస్సులతో మన గ్రామం సుభిక్షంగా ఉండాలని ఇది కేవలం పూజ మాత్రమే కాదు, మన సంస్కృతిని, మన పురాతన ఆలయాలను కాపాడుకునే బాధ్యత అని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్, వార్డు మెంబర్లు, రాజకీయ నాయకులు, యువకులు, ఆంజనేయ స్వామి భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ

(తెలంగాణ పత్రిక), ఆగస్టు 29 మందమర్రి:



విద్యార్థులకు ప్రజాసేవా వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల కేకే-1 ప్రధానోపాధ్యాయురాలు రజిత,శ్రీలత సమక్షంలో నోట్ బుక్స్ పంపిని కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజాసేవ వెల్ఫేర్ సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షులు షేక్ అజీమోద్దీన్ మాట్లాడుతూ... విద్యార్థులు పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించేందుకు విద్యార్థులను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో,మావంతు సహాయంగా ప్రజాసేవ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో శనివారం మందమర్రి కేకే-1 మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు బుక్స్ పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. విద్యార్థులు కష్టపడి చదివి మంచి ఫలితాలు సాధించి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షిస్తు, ఇలాంటి సేవా కార్యక్రమాలకు సహాయం చేయాలని ఆసక్తి ఉన్న దాతలు, సేవాభిమానులు ప్రజాసేవ వెల్ఫేర్ సొసైటీని సంప్రదించాలని కోరారు.వారి సహకారాన్ని అవసరమైన వారికి చేరేలా సద్వినియోగం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల జిల్లా అధ్యక్షులు నందిపాటి రాజ్ కుమార్,కార్యదర్శి గాండ్ల సంజీవ్ పటేల్, ఎండి.జావిద్ పాషా, అన్వేష్,సూర్య,ఇమామ్ స్కూల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మంగ్లీని కాపాడుతున్న ఆ కేంద్ర మంత్రి ఎవరు?: అడ్వకేట్ సుబ్బు

మైక్రో ఫైనాన్స్ కేసు వివాదంలో ప్రముఖ గాయని మంగ్లీ చుట్టూ ముసురుకున్న ఆరోపణల వ్యవహారం మరింత తీవ్రరూపం దాలుస్తోంది. మంగ్లీతో తాను రాజీ పడినట్లు సోషల్ మీడియాలో వస్తున్న వార్తలను న్యాయవాది సుబ్బు ఖండించారు. ఈ మేరకు ఆయన ఒక వీడియో విడుదల చేస్తూ... కేసు ఉపసంహరణ కోసం మంగ్లీ మనుషుల నుంచి రూ. కోట్లలో ఆఫర్ వచ్చిందని, కానీ తాను దానిని తిరస్కరించిన విషయం ప్రజలందరికీ తెలుసని అన్నారు.కోర్టుల్లో మంగ్లీపై తాను వేసిన పిటిషన్లతో పాటు, తనపై మంగ్లీ చేసిన నిరాధారమైన ఫిర్యాదుల కేసులు ఇప్పటికీ విచారణలోనే ఉన్నాయని సుబ్బు స్పష్టం చేశారు. తీవ్రమైన అక్రమ ఆరోపణలు ఎదుర్కొంటున్న వ్యక్తికి అమెరికాలోని ఎన్నారై తెలుగు నిర్వాహకులు అంతర్జాతీయ వేదికలపై ఎలా అవకాశాలు ఇస్తారని ప్రశ్నించారు. కేసులో నిజానిజాలు తేలేవరకు ఆమెకు విదేశీ షోలలో అవకాశాలు ఇవ్వకూడదని, ఈ విషయమై ఇప్పటికే ఫిల్మ్ ఛాంబర్‌లోనూ ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.బాధితుల పక్షాన నిలబడ్డ తమను ఊరు దాటవద్దని పోలీసులు ఆంక్షలు విధిస్తుంటే, నిందితురాలిగా ఉన్న మంగ్లీ స్వేచ్ఛగా విదేశాలకు ఎలా వెళ్తోందని నిలదీశారు. ఆమె అరెస్ట్ కాకుండా వెనుకుండి కాపాడుతున్న ఆ కేంద్ర మంత్రి ఎవరో ప్రజలే సోషల్ మీడియా వేదికగా ప్రశ్నించాలని పిలుపునిచ్చారు. అంతేకాకుండా, ఈ కేసులో కీలక సాక్షి అయిన డ్రైవర్ ఏమయ్యాడు? అతడిని మంగ్లీతో లాలూచీ చేయించింది ఎవరు? అని సంచలన ప్రశ్నలు గుప్పించారు. బాధితులకు న్యాయం జరిగే వరకు తమ పోరాటం ఆగేదే లేదని స్పష్టం చేశారు.



# ప్రోటోకాల్ తెలియకుండా ఆఫీసర్ ఎట్లయినవ్'..

ఈ ఘటన బంజారాహిల్స్‌లోని కొమరం భీమ్ ఆదివాసీ భవన్‌లో చోటుచేసుకుంది. హైదరాబాద్: ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ అధికారుల తీరుపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. తనకు సరైన ప్రోటోకాల్ ఇవ్వలేదని ఫైర్ అయ్యారు. తాను కార్యక్రమానికి చేరుకోకముందే గృహలక్ష్మి పథకం లబ్ధిదారుల ఎంపిక కోసం లక్కీ డ్రా ప్రారంభించడంపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ఘటన బంజారాహిల్స్‌లోని కొమరం భీమ్ ఆదివాసీ భవన్‌లో చోటుచేసుకుంది. ఖైరతాబాద్ నియోజకవర్గానికి చెందిన గృహలక్ష్మి లబ్ధిదారుల ఎంపిక కోసం అధికారులు లక్కీ డ్రా నిర్వహించారు. అయితే కార్యక్రమానికి ఎమ్మెల్యే దానం నాగేందర్ హాజరు కావాల్సి ఉండగా, ఆయన వచ్చేలోపే డ్రా ప్రక్రియను ప్రారంభించారు. విషయం తెలుసుకున్న దానం నాగేందర్ అక్కడికి చేరుకుని అధికారుల తీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే వచ్చే వరకు ఆగరా తాను వచ్చే వరకు కార్యక్రమాన్ని ప్రారంభించకుండా వేచి ఉండాల్సిందని దానం నాగేందర్ అధికారులను ప్రశ్నించారు. ప్రజా ప్రతినిధికి ఇవ్వాల్సిన ప్రోటోకాల్‌ను అధికారులు పాటించలేదని మండిపడ్డారు. ఎమ్మెల్యే హాజరయ్యే కార్యక్రమంలో ఆయన కోసం వేచి చూడకుండా లక్కీ డ్రా ప్రారంభించడం ఏమిటని అధికారులపై అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రోటోకాల్ ఉల్లంఘనపై సంబంధిత అధికారులపై చర్యలు తీసుకుంటామని దానం నాగేందర్ హెచ్చరించినట్లు సమాచారం. అధికారుల వ్యవహారశైలిపై తీవ్ర అసహనం వ్యక్తం చేసిన ఆయన.. కార్యక్రమం మధ్యలోనే అక్కడి నుంచి వెళ్లిపోయారు.

**పేదలకు ఇళ్లు ఇప్పిస్తానని హామీ**

గృహలక్ష్మి పథకం ద్వారా అర్హులైన పేద కుటుంబాలకు ఇళ్లు అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని దానం నాగేందర్ తెలిపారు. నియోజకవర్గంలోని ప్రతి అర్హుడైన పేదవారికి ఇల్లు అందేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఇళ్ల కోసం ఎదురుచూస్తున్న పేద కుటుంబాలకు ప్రభుత్వం అందిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకునేలా అధికారులు పారదర్శకంగా లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను నిర్వహించాలని సూచించారు.

**లక్కీ డ్రా కార్యక్రమంలో రచ్చ**

గృహలక్ష్మి లబ్ధిదారుల ఎంపిక కోసం నిర్వహిస్తున్న లక్కీ డ్రా సందర్భంగా ఎమ్మెల్యే దానం నాగేందర్ అసంతృప్తి వ్యక్తం చేయడంతో కార్యక్రమంలో కొంతసేపు ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ప్రజా ప్రతినిధులకు ప్రోటోకాల్ పాటించాల్సిన బాధ్యత అధికారులపై ఉందని ఆయన స్పష్టం చేశారు. అయితే, లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ మాత్రం నిబంధనల ప్రకారం కొనసాగుతుందని అధికారులు తెలిపారు. ఎమ్మెల్యే వచ్చేలోపే లక్కీ డ్రా ఎందుకు ప్రారంభించారు? ప్రోటోకాల్ విషయంలో అధికారులు ఎలాంటి చర్యలు తీసుకుంటారు? అనే అంశాలు ఇప్పుడు చర్చనీయాంశంగా మారాయి

# అవి మామూలు చాక్లెట్లు కావు.. గంజాయి మత్తు గోళీలు!




గంజాయి వ్యాపారంపై పోలీసులు ఎంత ఉక్కుపాదం మోపుతున్నా, కేటుగాళ్లు వినూత్న దారుల్లో విక్రయాలు సాగిస్తూనే ఉన్నారు. భాగ్యనగరంలో రంగురంగుల ప్యాకేజింగ్‌తో ఆకర్షిస్తూ గంజాయి చాక్లెట్లు విక్రయిస్తున్న వ్యవహారాన్ని చూసి అధికారులు సైతం విస్తుపోయారు. మేడ్చల్ జిల్లా, షామీర్‌పేట్ పోలీస్ స్టేషన్ పరిధిలోని తూంకుంట చంద్రారెడ్డి కాలనీలో సాగుతున్న ఈ అక్రమ దందాను పోలీసులు గుట్టురట్టు చేశారు. పక్కా సమాచారంతో ఓ ఇంటిపై దాడి చేసిన పోలీసులు, బీహార్ రాష్ట్రానికి చెందిన బైద్‌నాథ్ కుమార్ (29) అనే నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. అతని స్థావరం నుంచి 12 కవర్లలో భద్రపరిచిన 5,298 గంజాయి చాక్లెట్లను స్వాధీనం చేసుకున్నారు. సీజ్ చేసిన ఈ సరుకు బరువు మొత్తం 24.59 కిలోలు ఉన్నట్లు పోలీసులు ప్రాథమికంగా నిర్ధారించారు. ఈ దాడిలో నిందితుడి నుంచి వివో మొబైల్ ఫోన్, రూ. 1,760 నగదుతో పాటు ఒక సూట్‌కేస్‌ను జప్తు చేశారు. బయటికి పాన్ షాప్ నడుపుతున్నట్లు నమ్మిస్తూ, లోపల మాత్రం మత్తుకు అలవాటుపడిన కస్టమర్లను రహస్యంగా గుర్తించి ఇంటి నుంచే ఈ గంజాయి చాక్లెట్లను విక్రయిస్తున్నట్లు విచారణలో వెల్లడైంది. బీహార్ నుంచి తక్కువ ధరకు ఈ మత్తు పదార్థాలను నగరానికి తీసుకువచ్చి, తూంకుంట ప్రాంతంలో భారీ ధరకు విక్రయిస్తూ అక్రమంగా ఆర్జిస్తున్నారని పోలీసులు తెలిపారు. కాగా, ఈ కేసులో నిందితుడి భార్య పూజా కుమారి ప్రస్తుతం పరారీలో ఉంది. ఆమె కోసం ప్రత్యేక బృందాలతో గాలింపు చర్యలు చేపట్టినట్లు షామీర్‌పేట్ పోలీసులు తెలిపారు. సంఘటనపై కేసు నమోదు చేసి లోతైన దర్యాప్తు జరుపుతున్నారు.

# హైదరాబాద్ అర్ధరాత్రి నుంచి తెల్లవారుజాము వరకు కూడా ఆర్టీసీ బస్సులు..

హైదరాబాద్‌లోని ఆర్టీసీ ప్రయాణికులకు శుభవార్త. ఇక నుంచి రాత్రిపూట కూడా బస్సు సర్వీసులు అందుబాటులో ఉండనున్నాయి. రూట్, టైమింగ్స్ వివరాలను టీజీఎస్‌ఆర్టీసీ ప్రకటించింది. నైట్ షిఫ్టులకు వెళ్లేవారికి ఊరట కలిగింది. సెప్టెంబర్ 1వ తేదీ నుంచి ఈ బస్సులను ప్రారంభించనున్నట్లు ఆర్టీసీ ప్రకటించింది. హైదరాబాద్ ప్రజలకు టీజీఎస్‌ఆర్టీసీ శుభవార్త అందించింది. సెప్టెంబర్ 1వ తేదీ నుంచి అర్ధరాత్రి కూడా బస్సులను తిప్పనుంద. అర్ధరాత్రి నుంచి తెల్లవారుజాము వరకు కూడా ఆర్టీసీ బస్సులను తిప్పాలని నిర్ణయం తీసుకుంది. వివిధ రద్దీ రూట్లలో వీటిని అందుబాటులోకి తీసుకురానుంది. నైట్ షిఫ్టుల్లో పనిచేసేవారికి ఈ బస్సులు ఎంతో ఉపయోగపడనున్నాయని చెప్పవచ్చు. ఇప్పటివరకు ఉదయం 5 గంటలకు మొదలవుతున్న ఆర్టీసీ సర్వీసులు రాత్రి 12 గంటల వరకు తిరుగుతున్నాయి. ఆ తర్వాత బస్సులు లేకపోవడంతో నైట్ షిఫ్టులకు వెళ్లేవారు ఇబ్బంది పడుతున్నారు. అలాగే ఇతర జిల్లాలు, రాష్ట్రాల నుంచి ప్రజలు రాత్రికి నగరానికి చేరుకుంటున్నారు. వీళ్లు నగరంలో ట్రావెల్ చేసేందుకు బస్సులు ఉండకపోవడంతో ప్రైవేట్ నిరంతరం ఆర్టీసీ సేవలు ప్రస్తుతం పగలు, రాత్రి అనే తేడా లేకుండా నగరంలో నిరంతరం ప్రజల రాకపోకలు కొనసాగుతున్నాయి. దీనిని దృష్టిలో పెట్టుకుని రాత్రి షిఫ్ట్ స్పెషల్ బస్సులను ప్రవేశపెట్టాలని ఆర్టీసీ నిర్ణయించింది. సెప్టెంబర్ 1 నుంచి వీటిని అందుబాటులోకి తీసుకొస్తున్నామని, ఏమైనా సందేహాలు ఉంటే 99592256160 నెంబర్‌ను ఆశ్రయించాలని అధికారులు కోరారు. కోఠి నుంచి పటాన్ చెర్వు(222ఏ) రూట్లో మొత్తం నాలుగు బస్సు సర్వీసులు రాత్రిపూట అందుబాటులో ఉండనుండగా.. కోఠి నుంచి తొలి బస్సు రాత్రి 11.40 గంటలకు బయల్దేరుతుంది. ఇక చివరి బస్సు తెల్లవారుజామున 4.30 గంటలకు ఉంటుంది. ఇక సికింద్రాబాద్-పటాన్ చెర్వు(219) రూట్లో రాత్రి 11.20 గంటలకు తొలి బస్సు, చివరి బస్సు తెల్లవారుజామున 3 గంటలకు సికింద్రాబాద్ నుంచి ఉంటుంది.ఈ రూట్లో వెళ్లేవారికి ఊరట ఇక అపఝల్ గంజ్-పటాన్ చెర్వు(218) రూట్లో మొత్తం రెండు బస్సులు అందుబాటలో ఉంటాయి. తొలి బస్సు అఫ్జల్‌గంజ్ నుంచి రాత్రి 11.25 గంటలకు, చివరి బస్సు తెల్లవారుజామున 3.05 గంటలకు ఉంటుంది. ఈ బస్సులు సీబీఎస్, కోఠి, లక్డీకాపుల్, ఎస్.ఆర్.నగర్, వై.జంక్షన్, కేపీహెచ్‌బీ, మియాపూర్, లింగంపల్లి, రామచంద్రాపురం మీదుగా సర్వీసులు అందిస్తాయి. ఇక హయత్ నగర్-సికింద్రాబాద్(290ఖ) బస్సు హయత్ నగర్ నుంచి రాత్రి 11.20 గంటలకు, చివరి బస్సు తెల్లవారుజామున 3 గంటలకు ఉంటుంది. అలాగే బాచుపల్లి-వేవ్ రాక్(195ఔ) తొలి బస్సు రాత్రి 9.15 గంటలకు, చివరి బస్సు తెల్లవారుజామున 3.10 గంటలకు ఉంటుంది. అలాగే కొండాపూర్-సికింద్రాబాద్(10ఎ) రూట్లో కొండాపూర్ నుంచి తొలి బస్సు రాత్రి 10.55 గంటలకు, చివరి బస్సు తెల్లవారుజామున 3.40 గంటలకు ఉంటుంది. ఈ బస్సు ప్లాజా, పోలీస్ లైన్స్, ఆర్.జె.కాలేజ్, స్టేట్ హోమ్, ఉషాకిరణ్, సైబర్ టవర్స్ మీదుగా సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌కు వెళతాయి. తొలుత ఈ రూట్లలో ప్రవేశపెట్టగా.. రానున్న రోజుల్లో మరిన్ని రూట్లలోనే రాత్రిపూట బస్సులను తిప్పనున్నారు

# ఏరులై పారిన మద్యం..!

తెలంగాణలో మద్యం అమ్మకాలు కొత్త రికార్డులు సృష్టిస్తున్నాయి. కేవలం నాలుగు నెలల్లో (ఏప్రిల్-జులై) 28.4 కోట్ల లీటర్ల మద్యం, 91.5 కోట్ల బాటిళ్లు విక్రయమయ్యాయి. దీని ద్వారా రాష్ట్ర ఖజానాకు 14,668 కోట్ల ఆదాయం సమకూరింది. నిమిషానికి సుమారు 1,600 లీటర్ల మద్యం తాగినట్లు గణాంకాలు తెలుపుతున్నాయి. బీర్ల వాటా గణనీయంగా ఉండగా, సామాజిక ప్రభావంపై చర్చ నడుస్తోంది. హైదరాబాద్: తెలంగాణలో మద్యం అమ్మకాలు కొత్త రికార్డులు సృష్టిస్తున్నాయి. పండుగలు, ప్రత్యేక సందర్భాలతో పాటు సాధారణ రోజుల్లోనూ మద్యం విక్రయాలు భారీగా నమోదవుతున్నాయి. ఈ ఏడాది ఏప్రిల్ నుంచి జులై వరకు కేవలం నాలుగు నెలల వ్యవధిలోనే రాష్ట్రంలో 28.4 కోట్ల లీటర్ల మద్యం విక్రయమైనట్లు తెలంగాణ ఎక్సైజ్ శాఖ గణాంకాలు వెల్లడిస్తున్నాయి. ఈ అమ్మకాల ద్వారా రాష్ట్ర ఖజానాకు, మద్యం వ్యాపారానికి కలిపి వేల కోట్ల రూపాయల ఆదాయం సమకూరిందితెలంగాణ ఎక్సైజ్ శాఖ లెక్కల ప్రకారం.. ఏప్రిల్-జులై మధ్య నాలుగు నెలల్లో తెలంగాణలో మొత్తం 3.5 కోట్ల కేసుల మద్యం విక్రయమైంది. ఇందులో 2.21 కోట్ల కేసులు బీర్, 1.29 కోట్ల కేసులు ఇండియన్ మేడ్ ఫారిన్ లిక్కర్ (IMFL) ఉన్నాయి. ప్యాకింగ్ సైజులను పరిగణనలోకి తీసుకుంటే ఈ నాలుగు నెలల్లో సుమారు 91.5 కోట్ల బాటిళ్లు విక్రయమైనట్లు గణాంకాలు సూచిస్తున్నాయి. అంటే సగటున ప్రతి నిమిషానికి వేల సంఖ్యలో మద్యం బాటిళ్లు అమ్ముడైనట్లు లెక్కలు చెబుతున్నాయి. నిమిషానికి 1,600 లీటర్ల మద్యం! మొత్తం విక్రయాలను లీటర్లలో పరిశీలిస్తే.. నాలుగు నెలల్లో దాదాపు 28.4 కోట్ల లీటర్ల మద్యం అమ్ముడైంది. ఈ లెక్క ప్రకారం సగటున నిమిషానికి సుమారు 1,600 లీటర్ల మద్యం విక్రయమైనట్లు తెలుస్తోంది. బాటిళ్ల పరంగా చూస్తే.. ప్రతి నిమిషానికి సుమారు 3,600 IMFL బాటిళ్లు, 1,600 బీర్ బాటిళ్లు విక్రయమైనట్లు ఎక్సైజ్ శాఖ గణాంకాల ఆధారంగా అంచనా.

**రూ.14 వేల కోట్లకు పైగా ఆదాయం..!**

భారీ స్థాయిలో జరిగిన మద్యం విక్రయాలతో నాలుగు నెలల్లోనే రాష్ట్రానికి, మద్యం వ్యాపారానికి కలిపి సుమారు రూ.14,668 కోట్ల ఆదాయం సమకూరినట్లు అబ్కారీ శాఖ వెల్లడించింది. దీంతో తెలంగాణలో మద్యం వ్యాపారం ఎంత భారీ స్థాయిలో సాగుతుందో ఈ గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. అమ్మకాల్లో బీర్‌దే కీలక వాటావిక్రయించిన కేసులను పరిశీలిస్తే బీర్ వాటా గణనీయంగా ఉంది. మొత్తం 3.5 కోట్ల కేసుల్లో 2.21 కోట్ల కేసులు బీర్, 1.29 కోట్ల కేసులు IMFL కావడం గమనార్హం. వేసవి కాలంతో పాటు వివిధ పండుగలు, సెలవులు, ప్రత్యేక సందర్భాలు మద్యం అమ్మకాలపై ప్రభావం చూపినట్లు వ్యాపార వర్గాలు చెబుతున్నాయి. అయితే భారీగా పెరుగుతున్న మద్యం వినియోగం ప్రజల ఆరోగ్యం, కుటుంబ ఆర్థిక పరిస్థితులపై ఎలాంటి ప్రభావం చూపుతోందనే అంశంపై కూడా చర్చ జరుగుతోంది. ప్రభుత్వానికి మద్యం విక్రయాల ద్వారా భారీ ఆదాయం సమకూరుతున్నప్పటికీ.. పెరుగుతున్న వినియోగాన్ని నియంత్రించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై సామాజికవేత్తలు, ప్రజారోగ్య నిపుణులు దృష్టి సారించాలని కోరుతున్నారు. మొత్తంగా.. కేవలం నాలుగు నెలల్లో 28.4 కోట్ల లీటర్ల మద్యం, 91.5 కోట్ల బాటిళ్ల విక్రయాలు, రూ.14 వేల కోట్లకు పైగా ఆదాయం.. తెలంగాణలో మద్యం వ్యాపారం ఏ స్థాయిలో ఉందో ఈ గణాంకాలు చెప్పకనే చెబుతున్నాయి.

# బంగాళాఖాతంలో మరో అల్పపీడనం.. తెలుగు రాష్ట్రాలకు వర్ష సూచన

బంగాళాఖాతంలో మరో అల్పపీడనం ఏర్పడే అవకాశముందని, దీని ప్రభావంతో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో రాబోయే కొద్దిరోజుల్లో వర్షాలు మళ్లీ పుంజుకునే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం వెల్లడించింది. బంగాళాఖాతంలో వేగంగా మారుతున్న ఈ వాతావరణ మార్పుల నేపథ్యంలో ప్రజలు, ముఖ్యంగా లోతట్టు ప్రాంతాల వాసులు, రైతులు అప్రమత్తంగా ఉండాలని అధికారులు హెచ్చరికలు జారీ చేశారు. ఆంధ్రప్రదేశ్‌లోని ఉత్తరాంధ్ర జిల్లాలైన శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం మన్యం ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వానలు పడే అవకాశం ఉందని తెలిపారు. ఈ వర్షాల తీవ్రత సెప్టెంబర్ 2 వరకు కొనసాగే అవకాశం ఉందని, ఉత్తరాంధ్రతో పాటు రాయలసీమలోని పలు ప్రాంతాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తాయని అంచనా వేశారు. ఇక తెలంగాణలోని పలు జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు పడతాయని, రాజధాని హైదరాబాద్‌లో రానున్న 24 గంటల్లో ఆకాశం దట్టంగా మేఘావృతమై అప్పుడప్పుడు వాన చినుకులు పడే అవకాశం ఉందన్నారు. వర్షాలు, ఈదురుగాలుల సమయంలో ప్రజలు అత్యంత జాగ్రత్తగా ఉండాలని అధికారులు సూచించారు. పిడుగులు పడే ప్రమాదం ఉన్నందున బహిరంగ ప్రదేశాల్లో ఉండకూడదని... చెట్లు, భారీ విద్యుత్ స్తంభాలు, పాత భవనాల కింద నిలబడ వద్దని హెచ్చరించారు. వర్షం కురుస్తున్న సమయాల్లో వాహనదారులు ప్రయాణాల్లో వేగాన్ని తగ్గించి జాగరూకతతో వాహనాలు నడపాలని విపత్తు నిర్వహణ శాఖ కోరింది.



Editor, Printer, publisher and owned by B. VENKATESHAM, printed at RAMANI WEB OFFSET PRINTERS, H. NO. 8-82/11/1,Auto Nagar, village Bommakal, Mdl and District :Karimnagar -500001. Telangana state, published at H. NO. 9-10/7A Krishna nagar, Bommakal village Mdl and district Karimnagar 505001,Telangana state, Editor :B. VENKATESHAM Cell :8341110143